విషయసూచిక.

పరిషత్ప్రయోజనములు.

తెనుఁగుభాషను, వాఙ్మయమును, అభివృద్ధి నొందించుటయు, ఆవిషయమునఁ బరిశ్రమ చేయువారలకుఁ బ్రోత్సాహ మొసంగుటయు నీపరిషత్తుయొక్క ప్రయోజనములు. ఈపనిని నెఱవేర్చుటకై యవలంబింపఁదగు మార్గములలోఁ గొన్ని యీక్రిందఁ బొందుపఱుపఁబడు చున్నవి :—

i తెలుఁగుభాషలోని పదములకు వ్యుత్పత్తి మొదలగువానిని నిరూపించుచు లక్ష్యసహితముగ నర్థమును వివరించు సర్వంకష మగునిఘంటు వొకటి రచించి ప్రచురించుట;

ii తెలుఁగుభాషకు సజాతీయేతరభాషలతోఁ గలసాదృశ్యములను సాకల్యముగ నిరూపించుచు నొకవ్యాకరణము రచించి ప్రచురించుట;

iii ఆధునికశాస్త్రగ్రంథరచనయందుఁ బ్రయోగించుటకునై పారిభాషికపదములను నిర్ణయించి వివరించు నొకశబ్దకోశమును సిద్ధముచేయుట;

iv ఆంధ్రదేశప్రాచీనచరిత్రాంశపరిశీలనకుఁ బ్రోత్సాహ మొసంగుటయు, లభ్యములైన వానిలో మిక్కిలి విశ్వసనీయములైన యాధారముల సాహాయ్యమున సవిస్తరముగాఁ దెలుఁగు దేశముయొక్కయుఁ బ్రజలయొక్కయుఁ జరిత్ర మొకటి రచించి ప్రచురించుటయు;

v సర్వవిషయములనుగుఱించి చేయఁదగు గ్రంథరచనకుఁ బ్రోత్సాహ మొసంగుట;

vi ఆంధ్రభాషలోని మంచిగ్రంథములఁ బండితపరిష్కారము చేయించి నిర్దుష్టముగఁ బ్రచురించుట;

vii తెలుఁగుభాషకును వాఙ్మయమునకును సంబంధించిన విషయములను జర్చించు నొక పత్రికను బ్రకటించుట;

viii తెలుఁగువాఙ్మయమునకు సంబంధించిన విషయములను గుఱించి చర్చించుటకుఁగాను సాంవత్సరికసభల నేర్పాటుచేయుట;

ix తెలుఁగు సాహిత్యవిషయమునఁ బరీక్షలఁ గావించి పారితోషికములను, సాహిత్య పట్టములను, యోగ్యతాపత్రికలను నొసంగుట;

x ఒక పుస్తకభాండాగారమును స్థాపించి సాగించుట- ఇందు ప్రధానముగాఁ దెలుఁగు గ్రంథము లుండవలయును; వ్రాఁతప్రతులుగూడ నుండవలయును;

xi తెలుఁగుభాషయొక్కయు వాఙ్మయముయొక్కయు నభివృద్ధికి నుపకరించు నన్ని కార్యములను జేయుట.

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

సంపుటము ౧౮. { శుక్ల నామసంవత్సరము
మార్గశీర్ష-ఫాల్గునమాసములు. } సంచిక ౫-౬.

త్రిలింగము-తెలుఁగు-తెనుఁగు.

ప్రతివాదవిమర్శనమును గూర్చి కొన్నిపంక్తులు.

—(శ్రీవిక్రమదేవవర్మగారు-విశాఖపట్టనము)—

అనావశ్యకవాదప్రతివాదములను బెంచుట నాస్వభావము గాకపోయినను, నా ప్రతివాదమును ఆం॥ సాహిత్యపరిషత్పత్రిక ౧౮ వ సంపుటము ౪ వ సంచికయందు సాహిత్యవిద్యాప్రవీణ-శ్రీబులుసు వేంకటరమణయ్యగా రనుచితముగా విమర్శించి యుండుటవలన నా ప్రతివాదమండనముగాఁ గొన్నిపంక్తులను మాత్రమె వ్రాయవలసి వచ్చినందులకుఁ జింతించువాఁడను.

"గంజాముమండలమునఁ గొంతభాగము తెలుఁగుదేశ మనుటచే శ్రీవిక్రమదేవవర్మగారికిఁ గోపము కలిగియుండవచ్చును." అని సాహిత్యవిద్యాప్రవీణుఁడుగారికిఁ దోఁచెను. కొంతభాగమును మాత్రమే కాక, సమగ్రమగుగంజాముమండలమును దెలుఁగుదేశ మనినను, నా కించుకంతయుఁ గోపము లే దనియు నాకోపము నాయుపన్యాసమునకును బ్రతివాదమునకును గారణము గా దనియు నిశ్చయముగా నుడువువాఁడను. గంజాముమండలమును దెలుఁగుదేశముగా నిరూపించుటకె సాహిత్యవిద్యాప్రవీణుఁడుగారు నిజవ్యాసమును వ్రాసి యుండరు కాఁబోలు!

త్రిలింగమధ్యదేశము "తెలుఁ" గనియుఁ ద్రినగమధ్యదేశము "తెనుఁ" గనియు సాహిత్యవిద్యాప్రవీణుఁడుగారినిబోలుపండితులు సెలవిచ్చుచుండుటవలనను, త్రిలింగదేశముయొక్క యుత్తరపుమేర భీమేశ్వరలింగముగాను ద్రినగదేశ

ముయొక్క యుత్తరపుమేర మహేంద్రగిరిగా నేర్పడుటవలనను, మంథని కాళేశ్వరమునందలిలింగము భీమేశ్వరాఖ్యతోఁ గాక కాళేశ్వరాఖ్యతోడనే యొప్పుచుండుటవలనను, "తెలుఁగు" "తెనుఁగు" అనురెండును బర్యాయపదము లగుటవలనను నా ప్రతివాదమునందు "విద్యాప్రవీణులుగారు గోదావరీమండలస్థిత భీమేశలింగమునకును గంజాముమండలమందలి మహేంద్రగిరికిని ముడిపెట్టి యెల్ల నేర్పఱుచుట......" అని యుండుటకును, "శ్రీశైలభీమకాళేశమహేంద్రగిరుల కూరుపే దానిని (బ్రహ్మాండపురాణస్థ మని చూపఁబడినశ్లోకమును) బ్రక్షిప్త మని చెప్పక చెప్పుచున్నది." అని యుండుటకును గారణము రెండుదేశములును భేదరహితము లగునపుడు వాని పొలిమేరలును భేదరహితము లయి యుండవలదా? "త్రిలింగకలితదేశము త్రిలింగదేశ" మని యెవరయిన నిట్టుకు చెప్పవచ్చును. కాని యుపర్యుక్తపండితులు "త్రిలింగమధ్యదేశము తెలుఁగ" నని నిరూపించుచుండుటవలనను బ్రహ్మాండపురాణమందలి దని యుదాహరింపఁబడిన శ్లోకము ముఖలింగేశగోకర్ణేశాదిముఖ్యము లగుపెక్కులింగములను జేర్కొనక లింగత్రితయమునే పేర్కొనుటవలనను "త్రిలింగమధ్యదేశము తెలుఁగ" నను నర్థమే సమంజస మని సహృదయు లనక మానరు. అమరాదులింగములను సృష్ట్యాదిసంభవము లని కాని, యేకకాలప్రతిష్ఠితము లని కాని నవుఁబోలు నజ్ఞులు నమ్మరు; సాహిత్యవిద్యాప్రవీణులుగారిని బోలుపండితులు నమ్మిన న్నమ్ముదురుగాక. తెలుఁగుదేశపుజనులను బట్టియె భాషకుఁ దెలుఁగను పేరు గలిగె ననుట నిర్వివాదవిషయము.

తారానాథుఁ డనుబౌద్ధగ్రంథకర్త కళింగము త్రిలింగాంతర్గత మనెనో త్రిలింగము కళింగాంతర్గత మనెనో యావిషయము మారయుటకుఁ బాళీభాష రాని నే నసమర్థుఁడను. కాని, కళింగదేశమునుగూర్చి నే నిచ్చియున్న ప్రమాణవచనములను దారానాథునికంటెఁ బ్రాచీనులు నుడివియుండుటవలన వానిని గౌరవించి స్తోత్ర మగు "త్రిలింగము" సువిశాల మగుకళింగములోని యొక భాగ మని నమ్ముదును.

సుబలపాలకులనుబట్టి దేశము వృద్ధి గాంచుచుండుటయు దుర్బలపాలకులనుబట్టి దేశము క్షీణించుచుండుటయు సువిదితవిషయ మగుటవలనఁ గళింగదేశముయొక్క యెల్ల లెప్పుడు నొకరీతి నుండక మాఱుచుండె నని భావించినచో నాయుదాహృతవచనములకు విరోధ ముండదు. త్రికళింగశబ్దవ్యవహార

మువలనను, క్రీ॥ శ॥ ద్వితీయశతాబ్దమునందు రోమకయాత్రికుఁ డయిన ప్లీని "ముడోకలింగ" లేక "మరాడోకలింగ" యని వాడియుండుటవలనను, క్రీ॥ శ॥ పంచమశతాబ్దమునం దుండినభవదేవగుప్తునకు "త్రికళింగాధిపతి" యను బిరుద ముండుటవలనను మదుదాహృతప్రమాణచయకథిత మయినట్లు గంగానదిమొదలు కృష్ణానదివఱకును వ్యాపించిన కళింగదేశము కాలవశమున మూఁడుభాగము లయ్యెను. కాళిదాసమహాకవికాలమునకు ముందె మహానదికుత్తరమున నున్నయుత్కళింగభాగము "ఉత్కలము" గాను, గోదావరీకృష్ణానదులకు నడుమనున్న తలకళింగభాగము "తెలుఁగు" గాను మారియుండుటవలన నడిమిభాగము "మధ్యకళింగ" మని వాడఁబడు నక్కఱ లేక "కళింగ" మనియె వాడఁబడుచుండినట్లు మదుదాహృతరఘువంశశ్లోకమువలనఁ దెల్లమయ్యెడిని. మధ్యకళింగము కళింగాఖ్య నొందినపిమ్మటఁ గ్రమక్రమముగా క్షీణించి యిప్పటి గంజాము విశాఖపట్టణము జిల్లాల పరిమితి మాత్రము గలదయ్యెను అందలిజనులు జ్ఞానశూన్యులయిరి. అట్లు కొంతకాలము గడచినతరువాత నుత్తరమునుండి యుత్కలులును దక్షిణమునుండి తెలుఁగువారును దన్నడలద్వయమున కేగి తన్నివాసు లయిరి. కళింగాంధ్రపదప్రయోగము కేవలాధునికము. మధ్యకళింగమునకు దక్షిణమునఁ దెలుఁగుదేశమును బశ్చిమమున నాంధ్రదేశము నుండెను. "జగన్నాథాదూర్ధ్వభాగం......తావదాంధ్రాభిధో దేశః" అని సాహిత్యవిద్యాప్రవీణులుగా రుదాహరించిన శ్లోకచరణద్వయ మాంధ్రదేశము మధ్యకళింగమునకుఁ బశ్చిమమునయుండినట్లే స్థిరపఱుచుచున్నది. బంగాళాఖాతముయొక్క యొడ్డున నున్నజగన్నాథమునకు మీఁదిభాగము పశ్చిమదిశ గాక మఱొకదిశ గాదు కదా. ఆంధ్రులరాజధాని నాసికకడ నుండె నని యూహింపఁబడుచున్నది. వారిశాసనము లన్నియుఁ బ్రాకృతభాషలోనె యుండుటవలన వారిభాష ప్రాకృతమే యని తెలియందగును. ఆంధ్రులు కొంతకాలము పశ్చిమోత్తరరాష్ట్రాధిపత్యము నెఱపిరి. వారిలోని కొందఱు తెలుఁగుదేశమందలి యాదిమవాసులను నిర్జించి తద్దేశవాసు లయిరి. ఆంధ్రసాంగత్యమువలననే తెలుఁగుబాస తత్సమతద్భవశబ్దభూయిష్ఠ మగుచు వృద్ధి నొందుటయే కాక, దానికిఁ బర్యాయవాచకము సైత మయ్యెను. నేఁడు నింగ్లాండునందలి యాంగ్లేయు లమెరికాఖండమందును నాస్ట్రేలియాఖండమందును గ్రీకుజిసి "ఫిజీ" మొదలగు ద్వీపములందు వ్యాపించియుండఁగా నాంధ్రులు లేక తెలుఁగువారు

వర్తమండలములందు వ్యాపించి యుండు టొకవింత గాదు.

సాహిత్యవిద్యాప్రవీణుఁడుగారు పేర్కొనిన నరసింహదేవుఁడు కళింగోత్కలదేశములను జయించి "ఉత్కలకళింగసామ్రా" ట్టను బిరుదమును గ్రహించి యుండెనేని యాబిరుదము సార్థకమే యగును. సమగ్రముగా జయింపక దానిని గ్రహించియుండెనేని యది నేతిబీఱకాయ వంటిదియె. అతని బిరుదముతోడను కృష్ణదేవరాయలు "తెలుఁగురాయలా? కర్ణాటకపురాయలా?" అను చర్చతోడను మన కిక్కడఁ బ్రసక్తి లేదు.

నిష్పక్షపాతబుద్ధితో నీపంక్తులను జదువునపుడు సాహిత్యవిద్యాప్రవీణుఁడుగారి "ప్రతివాదవిమర్శనము"ను గూడఁ జదువఁ బాఠకమహాశయులను బ్రార్థించుచు నీమీమాంస నింతటితోఁ గట్టిపెట్టువాఁడను.

(ఈవ్యాసముపై వాదప్రతివాదము లింకమీఁదఁ బరిషత్పత్త్రికలోఁ బ్రకటింపఁజాలము - స॥ అ॥)

నైషధరచనాతత్త్వము.

ఇవటూరి సుందరయ్యగారు—అమలాపురము.

(గతసంచికాశేషము.)

ఔజ్జ్వల్యయుతుఁ డనియు "అముష్యవిద్యారసనాగ్రనర్తకీ...ఇత్యాది" మహా భాగ్యవంతుఁ డనియు, "తదోజస స్తద్యశస స్థితావిమౌ" ఇత్యాది తేజస్వి యనియు, "అధీతిబోధాచరణప్రచారణైః...ఇత్యాది, వైదగ్ధ్యము కలవాఁ డనియు, మొదలగునంశములచే ధీరోదాత్తుఁడగు లోకోత్తరనాయకుఁ డనియు, సూచించియున్నాఁడు.

ఇట్టిలోకోత్తరగుణోత్తరుని నాయకునిగాఁ జేసి తొలుత, "అయోగ శృంగారమును నెలకొల్పినాఁడు. ఇట్టినాయకగుణములు వందిజనులవలన విని దమయంతి నలునియందు బద్ధానురాగయై-

శ్లో. అహో అహోభిర్మహిమా హిమాగమే ।
వ్యభిప్రపేదే ప్రతితాం స్మరార్దితా.........

ఇట్లు చింతాజాగరావస్థను బొందినది. నలునివంటి లోకోత్తర గుణోత్తరనాయకుఁడు మెచ్చుకొఁదగిన గుణసంపదయు దమయంతియం దున్నది. కనుకనే యాతఁడు- "స్వకాంతికీర్తివ్రజమౌక్తికస్రజః..." దమయంతిగుణముల విని యిట్లు ప్రేమమూనినవాఁడు.

శ్లో. అపహ్నువానస్య జనాయ యన్నిజామధీరతామస్య కృతం మనోభువా—

ఇట్లు ప్రేమమూనినయతనికి ఘటిల్లినవిరహవ్యథచేఁ గలిగిన యధీరతను జాగరదుఃఖపాత్రు లగునిశయు శయ్యయుఁ దప్ప నితరు లెఱుఁగకుండ నపహ్నవించుకొనినాఁ డట—ఇట్లుభయుల నుత్తముల నేరి యయోగశృంగారమును బ్రారంభమునఁ బ్రదర్శించుచుఁ "నగరార్ణవశైలర్తుచంద్రార్కోదయ వర్ణనమ్" ఇత్యాదిగా మహాకావ్యలక్షణములుగా నిర్ణయించిన యాలంకారిక శాసనమతిక్రమింపకుండఁ గొన్నివర్ణనములతోఁ గావ్యరచన మొనర్చినాఁడు. ఇంకను గలగుణములఁ దెల్పఁబూనినచో గ్రంథవిస్తర మగు నని విరమించినాఁడను.

కాని యితనికి వాల్మీకికాళిదాసాదుల నిర్మలకవితాధర్మము పట్టలే దని యు వారు వియోగశృంగారము నవనవముగ వర్ణించినా రనియు సీతఁ దట్లు

చేయక సంభోగశృంగారమును మాత్రమే వర్ణించి యూరకున్నాఁ డని యు విశేషించి శాస్త్రప్రశంసలు నుత్ప్రేక్షలు పెక్కు కావ్యమునందుఁ జొప్పించినాఁ డనియు దేశము యవనాక్రాంత మైనది మొదలు జనులకు రాజులకు భోగాపేక్ష హెచ్చుచుండుటచే వారిని సంతోషపెట్టుటకై యిట్లు సంభోగశృంగారమును మాత్రము వర్ణించి యూరకుండె ననియు నానాభోగవర్ణనము కూడఁ బచ్చిపచ్చిగఁ జేసి పూజ్యనాయకులగు నలదమయంతుల నధఃపతితులఁ జేసినాఁడనియుఁ బతివ్రత యగు దమయంతి శయనాగారమున జారత్వద్యోతకము లగు తారాశశాంకుల చిత్రపటములు మొదలగునవి యున్నట్లు వర్ణించినాఁ డనియు, బువ్వపుబంతి యను పేరుపెట్టి యం దసభ్యము లగు సల్లాపములు జరిగినట్లు వర్ణించినాఁ డనియు దీని కంతకునుఁ గారణము దేశ మన్యాక్రాంత మై యుండుటచే దారిద్ర్య మనుభవించు నీకవి యప్పటిరాజులు సంతసించునట్లు కావ్యరచన చేసి వారిదయకుఁ బాత్రుఁ డగుట కిట్లొనర్చినాఁ డనియు సువర్ణము కఱవగుటచే దానిమీఁది భ్రాంతిచేతనే హంసమును "సువర్ణమయీ తనుః" "సువర్ణశైలా దవతీర్ణ" యని వర్ణించినాఁ డని యు, నదియు నుగాక ధనాశ కలవాఁ డగుటచేతనే "తాంబూలద్వయ మాసనం చ దధతే యః కాన్యకుబ్జేశ్వరాత్" అని రాజు రెండుతమలపాకు లిచ్చినందులకును, గూర్చుండు మనుటకును సెలవిచ్చి గొప్ప చెప్పుకొన్నాఁ డని యు వారాజు సువర్ణహస్తములనుండి జాతినతృణము మహామేరువుగా భావించినాఁ డని యుఁ గాళిదాసు తనరఘువంశకావ్యమం దగ్నివర్ణకథాసందర్భమున శృంగారము పచ్చిపచ్చిగా వర్ణించినాఁడు కాని తుద కగ్నివర్ణుని నధఃపతితుని జేసి యా వర్ణనాదోషము సర్దుకొన్నాఁ డనియుఁ గుమారసంభవాష్టమసర్గమందు సంభోగశృంగారము వర్ణింపఁబడి యున్నది, గాని, యది కాళిదాసు రచించినది గా దనియు మొదలగునాక్షేపములు సేయుచుఁ గొందఱు విద్యాశేఖరు లీనైషధకావ్య మధమకావ్య మని నిరూపించుచు దీనిని దెనిఁగించిన శ్రీనాథకవీంద్రుఁడుకూడ మూలముకంటె మఱింత గ్రామ్యము స్ఫుట మొనరించి తన బులుపు తీర్చుకొన్నాఁ డనియు వ్రాసియున్నారు.

వారు వ్రాసిన ట్లీకావ్యమునందు శాస్త్రప్రశంసలు మెండుగా నున్న మాట వాస్తవమే కాని యతఁ డీగ్రంథ మసలు శాస్త్రవిషయములు బోధించునుద్దేశములోనే రచించియున్నాఁ డని యిదివఱకే నిరూపించియున్నాను.

కావున వేదశాస్త్రధర్మముల బోధించుటకు రచించిన యీగ్రంథముపై వారు చేసినయీయాక్షేపణమునకు సమాధాన మనవసరము. శాస్త్రప్రశంస కావ్యములందుఁ బ్రవేశింపఁజేయుట మొదలిడినతర్వాత నే నిర్మలకవితారూపము నశించినది. షట్ఛాస్త్రములందును బ్రవీణు లైనవారు కవిత్వమునకుఁ గడఁగిరి. కాళిదాసభవభూతుల నిర్మలకవితారూపము వీరికి బొడకట్టలే దని యాక్షేపణము. కాళిదాసుఁడును భవభూతియుఁ గూడ షట్ఛాస్త్రపండితులే. వారికావ్యములందును శాస్త్రప్రశంసలు లేకపోలేదు. ఉత్ప్రేక్షలు మొదలగువిషయములును లేకపోలేదు స్వభావవర్ణనములు సలుపఁదగినచోట్ల శ్రీహర్షుఁడును స్వభావసిద్ధముగా నుండునట్లు రచించినాఁడు. వాల్మీకి, కాళిదాసు మొదలగువారు చొప్పించినశాస్త్రవిషయములు నుత్ప్రేక్షలు చూపనివా రుండరు గనుక గ్రంథవిస్తర మగు నని నే నుదాహరింపలేదు.

ఇఁక నీకవి సంభోగశృంగారమును మాత్రమే వర్ణించి యూరకున్నాఁడనుకొనుటకు వీలులేదు. తొలుత సంయోగశృంగారము వర్ణిత మని యిదివఱకే చెప్పియున్నాను. వియోగశృంగారమును గూడ శ్రీహర్షుఁడు చెప్పియే యుండును. అతఁడు తనగ్రంథమునకు "నైషధ" మని కదా పేరు పెట్టినాఁడు. అట్టిపేరిడినవాఁడు నలునిచరిత్ర మంతయుఁ జెప్పకవివాహమువఱకే చెప్పి యూరకుండఁడు వివాహమువఱకే చెప్పఁదలంచినచో "నలపరిణయ" మని కాని "దమయంతీస్వయంవర"మని కాని పేరుపెట్టి యుండును. మఱియు నీ దమయంతీవివాహముతో సంబంధించని కలిని దెచ్చిపెట్టఁడు. కలిని దే నవసరమును లేదు. వివాహ మైనతరువాతఁ గలి వచ్చి చింతించి యీదంపతుల నెట్లయిన నెడఁబాపక మాన నని ప్రతిజ్ఞ చేసి నలుని యుద్యానమున నొక విభీతకవృక్షము నాశ్రయించి యీనలదమయంతుల నెడఁబాపుటకు రంధ్రాన్వేషణము చేయుచున్నట్లు చెప్పియున్నాఁడు. తరువాత నందు దొరకినప్పుడు వారి నెడఁబాపినాఁ డని వారివియోగమును జెప్పియే యుండును. అట్లు చెప్పఁదలఁచుకొనిచోఁ గలిని దీసికొనియే రాఁడు. కాని మన కావియోగమును వర్ణించినభాగము లభించియుండకపోవచ్చును. కావున నప్పటిరాజులను సంతోషపఱుచుటకు సంభోగశృంగారమును జెప్పి వదిలివేసినాఁ డన్నయాక్షేపము నీరసము.

ధనాశచే నీకవి పీడింపఁబడుచు నప్పటి తనయాశకుఁ దగినట్లే హంసమును "సువర్ణమయీ తనుః" "సువర్ణశైలా దవతీర్య" అని వర్ణించినాఁ డని యాక్షేపము. అట్లు వర్ణించుట యర్థలుబ్ధుఁడై కాదు. సువర్ణమయ మైనదనఁగా మనోహర మైన దని యర్థము. లోకములో నుత్కృష్టతకు బంగారును వాడుట యాచారము. "నాబంగారు తండ్రి, వానిగుణములు మేల్మిబంగారు వంటివి" ఇత్యాది ప్రయోగములఁ దిలకింపుఁడు. వ్యాసుఁడు ఱెక్కలుమాత్రము సువర్ణమయములు లని చెప్పినాఁడు. అప్పటికే దారిద్ర్యము వచ్చియుండుటచే, ఱెక్కలుమాత్రము సువర్ణమయము లని చెప్పినాఁ డందురు. అందుచే నతఁడర్థార్థలుబ్ధుఁడు. శ్రీహర్షుఁడు పూర్ణార్థలుబ్ధుఁడు. "ప్రాసాదై రత్నవికృతై" "చిత్రామష్టాపదాకారాంవిమానగృహశోభితాం" "కాంచనప్రతిమైకాగ్రం మణివిద్రుమతోరణం మేరుశృంగసమం సూతో రామవేశ్మ దదర్శహ" అని రాజప్రాసాదములను సువర్ణమయములుగాఁ జెప్పుటయు సీతకుఁ గనిపించిన లేడి రత్నశృంగములు, రత్నఖురములు సువర్ణమయశరీరమును గలిగియున్నట్లు వర్ణించుటయు జరిగించినవాల్మీకి యెట్టిలుబ్ధుఁ డగునో? "తాంబూలద్వయ మాసనంచ దదతే యః కాన్యకుబ్జేశ్వరాత్" అని చెప్పుకొని ప్రభువులసువర్ణహస్తముల నుండి జాతినత్తృణము మహామేరువుగాఁ దలపోసిన యీతఁ డర్థలుబ్ధుఁ డేలకాఁడు? రాజు కూర్చుండు మన్నందులకును రెండుతములపాకు లిచ్చినందులకు గొప్ప చెప్పుకొన్నాఁ డందురేమో! అట్లు రాజు తన్నుఁ గూర్చుండు మన్నందులకును రెండుతములపాకు లిచ్చినందులకు నుబ్బి కాదు. కాలమహిమచే ధర్మ మడుగంటి స్రక్చందనతాంబూలాదిప్రదానమునకు లీలావతులు మాత్రమే యర్హ లనుకొను నీకాలముననే గూడ విద్వాంసులఁ బూజించు రాజసత్తము లున్నారని సూచించుటకుఁ గాఁ జెప్పినాఁడు. ఇతఁడు కేవలము నిరంకుశుఁడు. నిర్లక్ష్యమును గలవాఁ డందురు. అది యును గాక పైశ్లోకములోనే "యః స్సాక్షాత్కురుతే సమాధిషు పరం బ్రహ్మప్రమోదార్ణవం" అని చెప్పికొని యున్నాఁడు. అనఁగా సమాధిస్థితుఁడై పరబ్రహ్మానందసముద్రమును సాక్షాత్కరింపఁజేసికొన్నాఁడు; అనఁగా "బ్రహ్మానందసముద్రమున నోలలాడువాఁడు" అని కదా భావము. ఇట్లు బ్రహ్మానంద మనుభవించుసమాధినిష్ఠుఁడగునీయనయం దాశారోపణము సమంజసమా! బ్రహ్మానందసాగరమున నోలలాడుసమాధినిష్ఠ గల తాను రాజసన్మానమున నుబ్బుచున్నట్లు చెప్పికొన్న

చో లోకము నవ్వ దనియైనను దోఁపదా ? కావున నట్లతఁడు తమలపాకు లిచ్చుట చెప్పికొనుట యుచ్చి కా దని తేలుచున్నది. మఱియు నిరంకుశుఁడు, నిర్లజ్జుఁడు నన్నందుల కితఁడు తండ్రిని జయించినప్రతిపక్షిని జయించె నని చెప్పుకథలే తార్కాణము.

బువ్వపుబంతియం దనభోక్తల నింపినాఁ డని యాక్షేపము. ఆబువ్వపుబంతిలో నలుఁడు గాని, దమయంతి గాని, అట్టియుత్తములు గాని యున్నట్లు కానరాదు. పెండ్లికై వచ్చినకొందఱు యువకులభోజనపుబంతి, చేటికలు వడ్డించుచున్నారు, బంధుగు లగు (కందారాజులు) యువకులు, మరాఠులు, సేనాపతులు మొదలగువారు భుజించుచున్నారు. అచ్చట వారికి జరుగుసంభాషణములు హాస్యరసయుక్తములు; వారిహాస్యరససంభాషణములఁ దెలుపుట కాతఁ డట్లు చెప్పియుండును. విటపీఠమర్దాదినాయకు లీతెగలోనివారు. అందుచేతనే చేటికాదులతో వారి కాసల్లాపములు వర్ణింపఁబడియుండును.

దమయంతీకేళికాగారమునందుఁ దారాశశాంకుల ప్రేమబంధమును దెలుపునట్టియు నహల్యాసంక్రందనవిలాసమును దెలుపునట్టియు, ఋషు లప్సరస్త్రీలఁ బ్రేమించినప్పటిస్థితిని దెలుపునట్టియుఁ జిత్తరువులు, శుకశారికలు కామశాస్త్రపారాయణము చేయుచుండుట మొదలగు కామోద్దీపకవర్ణనములు వర్ణితము లన్నమాట వాస్తవమే. అది కేళికాగారము గాని దేవతార్చనాగృహము కాదు గదా! అచ్చట శుకశారికలు కామశాస్త్రపారాయణము చేయక వేదాంతశాస్త్రపారాయణము చేయుట సరసమా! పుణ్యాశ్రమములందలి శుకాదులు వేదాంతాదిశాస్త్రపారాయణము చేయునట్లే సంభోగాగారమందలి యవి కామశాస్త్రపారాయణము చేయుచుండుట సరసము. ఇఁక నాచిత్తరువులు జారులవి గదా యట్టి వుండవచ్చునా యందు రేమో! అవి గాఢ మగుప్రేమను సూచించుటకును సుందరమిథునసందర్శనమునకును నేర్పడినవి గాని వారిజారత్వ మచ్చటఁ బ్రధానము కాదు. అట్లయిన సీతారామాదిమిథునచిత్రముల నునుపరాదా యందు రేమో! వారిప్రేమము బహిర్గతము గాదు. ఇచ్చటఁ బ్రేమ బహిర్గత మగుచుఁ జిత్తరువునఁ దోఁచుచుండవలెను.

సంభోగశృంగారము పచ్చిపచ్చిగా వర్ణించుచుఁ గేవలము దంపతుల కాయికసురతము గూడ వర్ణించి యుత్తము లగునలదమయంతుల నధఃపతితులఁ జేసినాఁ డనియు నిట్టివర్ణనము లుండఁగూడ దని కొందఱాలంకారికులు

శాసించినవారనియు నీతఁడు దానిని మీఱినాఁ డనియు నాక్షేపము. కాళిదాసు "జగతః పితరౌ" అని చెప్పి యట్టిజగత్పితల సంభోగశృంగారమును వర్ణించియే యున్నాఁడు. రఘువంశమం దగ్నివర్ణునికథపట్టునను వర్ణించియే యున్నాఁడు. కాని అగ్నివర్ణునికథపట్టున నట్లువర్ణించియున్నను దుద కాతని నష్టపతితుని జేసినాఁడు కావున నచ్చట నది యుచితమే యనియుఁ గుమారసంభవాష్టమసర్గమున వర్ణించిన వర్ణన మాతనిది కాక ప్రక్షిప్త మనియుఁ జెప్పెదరు. కాళిదాసు "కుమారసంభవ" మని కదా తనకావ్యమునకుఁ బేరు పెట్టెనాఁడు. కుమారసంభవ మగుటకు సంభోగము లేనిదే యెట్లు వీలుండును? అయిన నాతఁడు కాయికసురతమును వర్ణింపక మృదువుగా వర్ణించియున్నాఁడు. కాయికసురతవర్ణన మొనర్చుశ్లోకము లాతనివి కా వందు రేమో! ఆ సర్గ చూచినచో నట్లు ప్రక్షిప్తముల క్రిందఁ గొన్నిశ్లోకములఁ దీసివేయుటకు వలనుపడ లేదు. అందుచేత నన్నిశ్లోకములును నాతనివే. అతఁడును గామశాస్త్రప్రశంస తెలియుటకై యట్లు వర్ణించియుండును శ్రీహర్షుఁడు-

శ్లో. "జాతిస్వభావగుణదేశజ ధర్మచేష్టా
భావేంగితేషు వికలో రతితంత్రమూఢః
రతిశాస్త్రపరిజ్ఞానవిహీనా యే నరాధమాః
తేషాం రతిః శ్వానవత్స్యా న్నరతే సుఖ మస్నుతే
రతే స్సుఖస్యజ్ఞానార్థం కామశాస్త్రం సమభ్యసేత్
జ్ఞాత్వా కర్మణి కుర్వీత తత్రానందో భవేద్ధ్రువం
అన్యథా పశువత్తేషాం రతికర్మ సు.ష్ఫలం
నచానన్దో నచసుఖం దుఃఖస్యైవతు కారణం
సంసారే సురతం సారం సర్వలోకసుఖప్రదం
తన్నకుర్వంతి యేమూఢా స్తేనరాః పశవస్స్మృతాః"

అను నట్లు పురుషుఁడు, జాతిస్వభావగుణచేష్టాదు లెఱింగి కామశాస్త్రోక్తరీతిని క్షతాదులతో బాహ్యమునను బంధనాదులతో నాంతరమునను గృతార్థుఁడైనచో స్త్రీపురుషులకుఁ బ్రేమము వీడరాని దగు ననియు సత్సంతానప్రద మగు ననియు నీవిషయానందము సంసారమున సారమే యనియుఁ గామశాస్త్రపరిజ్ఞానహీనుఁడై భోగించువాఁడే పశుతుల్యుఁ డని తచ్ఛాస్త్రమునఁ జెప్పఁబడి యుండుటచేతను, సర్వేంద్రియసమష్టిగాఁ గలుగు నీవిషయానం

దము నే బ్రహ్మానందమునకు దృష్టాంతికముగ వేదాంతశాస్త్రవేత్తలు వచించుచుండుటచేతను, తద్భోక్తలై యీతఁ డావిషయముల నంతవివరముగా వర్ణించియుండును. అయినను వేఁడాపట్టుల గంభీరపదజాలము నుపయోగించి గూఢముగ నుండునట్లు వర్ణించినాఁడు. కాని యాక్షేపకు లావిషయమును గ్రామ్యభాషలో వాడి బొత్తిగా నీచముగాఁ దోఁచునట్లు చెప్పియున్నారు. సురతవర్ణనముపట్టున-

శ్లో. అస్తి వామ్యభర మస్తి కౌతుకం । సాస్తి ముగ్ధజల మస్తి వేపథు
అస్తి భీతిరత మస్తి వాంఛితం । ప్రాపదస్తి సుఖమస్తి పీడనమ్.

అని యెంతగంభీరముగఁ జెప్పినాఁడో చూడుఁడు.

మఱియు వాల్మీకియుఁ గొన్నిపట్టుల నాయకుల ఘనతకుఁ దగనిపదముల వాడియున్నాఁడు. "కదాను చారుబింబోష్ఠం తస్యాః పద్మమివాననం ఈష దున్నమ్య పాస్యామి రసాయనమి వాతురః। తస్యాస్తు సహితౌ పీనౌ స్తనౌ తాళఫలోపమౌ। కదానుఖలు సోత్కంపౌ శ్లిష్యంత్యా మాం భజిష్యతః।"-ఈమాటలే గ్రామ్యభాషలోఁ జెప్పిన నెంతయసహ్యముగా నుండునో యాలోచింపుఁడు. ఇట్లే మన శ్రీహర్షుఁడును కుచాదివర్ణనములఁ జేసియున్నాఁడు. వెయ్యేల యెచ్చట నీలాటివిషయము చెప్పవలసి వచ్చినను గంభీరపదజాలముతోనే చెప్పియున్నాఁడు. సీతావిషయమున రాముఁ డన్నట్లే దమయంతియవయవవిషయమున నలుఁడే పలికినాఁడు. మఱియు వాల్మీకి "దర్శయంతి శరన్నద్యః పులినాని శనైశ్శనైః నవసంగమసవ్రీడా జఘనానీవ యోషితః" ఇత్యాదిగా వర్ణించినాఁడు కాఁడా! "న్యస్య మంత్రిషు స రాజ్య మాదరా। దారరాధ మదనం ప్రియాసఖః" అనియు "దివానిశమ్" అనియుఁ బలికినాఁడు. నలునివంటి యుత్తమనాయకుఁడు పగలు రాత్రి లేకుండఁ దృతీయపురుషార్థమున మునిఁగి క్రీడాలంపటుఁడై రాజ్య మిందుకొఱకు మంత్రుల కొప్పగించినాఁ డని వర్ణించినాఁ డని యాక్షేపము. అందు లంపటత్వ మేమున్నది. ఆయుత్సవదినములలో రాజకార్యములకు వ్యవహారపరిష్కరణభంగము వాటిల్లకుండ మంత్రుల కప్పగించి తాను గామోత్సవ వసంతోత్సవాదు లొనర్చుచు దమయంతితో నుచిత కాలముల నానందమునం దేలుచుండె నని భావము కాని మఱియొకటి యెట్లగును? అట్లయినచోఁ గాల్యకృత్యములు తీర్చి మధ్యాహ్నము శివపూజయు, విష్ణ్వారాధనము స్తోత్రమును జరిగించినాఁ డన్నవిషయములకు గతియేమి?

"యజ్వా భార్యా శ్వమేధాశ్వలింగాలింగి వరాంగతాం । దృష్ట్వాచష్ట పకర్తారం శ్రుతే ర్భండ మఖండితః।" అనువిషయము కావ్యమునందు వర్ణించినాఁడు. ఇట్టివర్ణనము సంకవిగ్రజ్జుఁడు కాకపోయినఁ జేయునా యని యాక్షేపము. ఈవిషయము శ్రౌతవిషయము. దీనిని జూచి నీదు లఘుకల్యాను లాక్షేపించినారు, కాని, యిది యాక్షేపణవిషయము కాదని చెప్పుటకై చెప్పినాఁడు. ఇట్టిది వాల్మీకియుఁ గానల్లమొదల గంభీరముగాఁ జెప్పియే యున్నాఁడు. కావున నది యొకదోష మని యెంచుట భావ్యము కాదని నాయభిప్రాయము. ఇంకను గొన్నివిషయములు సాముద్రికశాస్త్రవిషయములు వర్ణించియున్నాఁడు ఆవిషయము- సీతాంగము తాళఫలసదృశ మని రాముఁడు పలికినట్టే నలుఁడే పలికినాఁడు కాని కవి చెప్పినట్లు చెప్పలేదు. కాఁబట్టి వేదశాస్త్రార్థములఁ దెలుపుట కొఱకే డీనినముగఁ గావ్య మొనర్చినాఁడు.

సంభోగశృంగారము వర్ణించి యున్నను, కరుణరసాదు లంగాంగికములుగా నందందుఁ బొందుపర్చియే యున్నాఁడు.

శ్లో. మదేకపుత్త్రా జననీ జరాతురా। నవప్రసూతి ర్వరటా తపస్వినీ
గతి స్తయో రేష జన స్తమర్దయ। న్నహో విధే త్వాం కరుణా రుణద్ధినో
ముహూర్తమాత్రం భవనిందయా దయా। సఖాస్సఖాయ స్స్రవదశ్రవో మమ
నివృత్తి మేష్యంతి పరం దురుత్తర। స్త్వయైవ మాత స్సుతశోకసాగరః
మదర్థసందేశమృణాలమంథరః। ప్రియః కియద్దూర ఇతి త్వయోదితే
విలోకయంత్యా రుదతో థ పక్షిణః। ప్రియే స కీదృగ్భవితా తవక్షణః
కథం విధాత ర్మయి పాణిపంకజా। త్తవ ప్రియా శైత్యమృదుత్వశిల్పినః
వియోక్ష్యసే వల్లభయేతి నిర్గతా। లిపి ర్లలాటంతపనిష్ఠురాక్షరా
అపిస్వయూథ్యై రశనిక్షతోపమం। మమాద్యవృత్తాంత మిమం బతోదితా
ముఖాని లోలాక్షి దిశా మసంశయం। దశాపి శూన్యాని విలోకయిష్యసి
మమైవ శోకేన విదీర్ణవక్షసా। త్వయా విచిత్రాంగి విపద్యతే యది
తదస్మి దైవేన హతోపి హాహతః। స్ఫుటం యతస్తే శిశవః పరాసవః
తవాపి హాహా విరహాత్క్షుధాకులాః। కులాయకూలేషు విలుఠ్య తేషు తే
చిరేణ లబ్ధా బహుభి ర్మనోరథై। ర్గతాః క్షణే నాస్ఫుటితేక్షణా మమ
సుతాః కమాహూయ చిరాయ చుంకృతై। ర్విధాయ కం ప్రాణి ముఖాని కం ప్రతి
కథాసు శిష్యధ్వ మితి ప్రమీల్యస। స్రుతస్య సేకాద్బుబుధే నృపాస్రుణః.

దీనికిఁ దెలుఁగు నాచప్పిడిమాటలతో వ్రాయుటకంటెఁ గవిసార్వభౌముని యాంధ్రీకరణపద్యములఁ బొందుపఱిచినఁ బాఠకుల కాహ్లాదముగా నుండునని వాని నీక్రింద వ్రాయుచున్నాను.

సీ. తల్లి మదేకపుత్త్రిక పెద్ద కన్నులు గాన నిక్కడు మూఁడుకాళ్ళముసలి
ఇల్లాలు కడుసాధ్వి, యేమియు నెఱుఁగదు పరమపాతివ్రత్యభవ్యచరిత
వెతకముందర లేరు నెనరైనచుట్టాలు లేవడి యొంతేని జీవనంబు
గానక కన్నసంతానంబు శిశువులు జీవనస్థితి కేవ తావలంబు
కృపఁ దలంపఁగదయ్య! యోనృపవరేణ్య!
యభయ మీవయ్య! యోతుహినాంశువంశ!
కావఁగదవయ్య! యర్థార్థికల్పశాఖ!
నిగ్రహింపకువయ్య! యోనిషధరాజ!

వ. అక్కటా! దైవంబ! నీకంటికిం జేఁగిఁజయుం బెద్దయయ్యెనే! జననీ! ముదిసి ముసలిగాలంబున సుతశోకసాగరం బెట్లుఁగ నీఁదఁగలదానవు? ప్రాణేశ్వరీ! యేచందంబున మద్విరహవేదనాదవానలంబునం దరికొనియెదవు? సఖులార! యేప్రకారంబునం బుటపాకప్రతీకాశంబైన కరుణాకరంబునఁ బురపురం బొక్కెదరు? బిడ్డలార! యేలాగున నతితుచ్ఛపానాకులంబులై కులాయకూలంబులం గులగులం గూసెదరు? అని విలాపంబు సేయుచు దృగ్గోళకంబుల వేఁడికన్నీరు వెడల గోలుగోలున నేడ్చినం గృపాళుండై యాభూపాలుండు హస్తపల్లవంబులు వదలి రాజహంసంబ! పొమ్ము సుఖంబుండు మని విడిచి పుచ్చె ననంతరంబ"—

ఈవిధమున మానవహృదయమును ద్రవింపఁజేయుచు విన్నంతమాత్రమునఁ గన్నుల నీరు వచ్చునట్లు కరుణారసముం నెలకొల్పిన ప్రతిభాశాలి. ఉత్తరరామచరిత్రమున భవభూతి నెలకొల్పిన దానిని గూడ మించియున్నది.

స్వభావవర్ణనము.

శ్లో. అధునీత ఖగః స్ననైకథా తను ముత్ఫుల్లతనూరుహీకృతామ్
కరయంత్రణదంతురాంతరే వ్యలిఖచ్చంచుపుటేన పక్షతీ.
అయ మేకత మేవ .....స్థలనతుణయేవ......నగరుద్వపదూర్ధదుర్గ్రహః...
మనుజేరనుకంపన దీరః...... అయమేత్యగటాకనీక డై......దడీ యుక్తై
కృతాగ్రఃకరగ్రహాదన్యదికస్వైరస్వరైః.

సీ. చిక్కించికొని యున్న తక్కెముత్తముకోడి యొకబుజాకించి నవ్యశిరిసుష్పుఁ
జేనోయి యొక్కనఁ జేసి నెత్తుఱు లైనయువయవంబుల నోర నవరఁ జేయుఁ
గుటిలచంచూపుటకోటికుట్టనములఁ దనుకీటనములనిరోధంబు మాన్పుఁ
దోడను జుంజుఱుమేనిదుర్విశారంబునఁ బులుఁగుఁజుట్టాలఁ బిట్టలియఁ జేయు
నూర్మికంస్తుల నుకూల్లల లూగి కూడఁ
దివుటఁ దియ్యని తమ్మిపూఁ దేనెఁ గ్రోలఁ
బ్రమదమున నాచుఁదీఁగెజొంపములఁ దూఱు
పరుగుఁ గేళికులాయశుద్ధాంతములకు.

శ్లో. అథావలంబ్య క్షణ మేకపాదికాం। తదా నిదద్రౌ పుషకల్వలం ఖగః
స తిర్యగావర్జితకంధరః శిరః। పిధాయ పక్షేణ రతిక్లమాలసః
సనాళ మాత్తాననవిర్జితప్రభం। హ్రియా నతం కాంచనమంబుజన్మ కిమ్
అబుద్ధ తం విద్రుమదండమండితం। పపీత పాండుః ప్రభుచామరంచ కిమ్.

సీ. విలులితజంబాలపులినభాగమున నుద్దండపద్మాతపత్త్రంబునీడఁ
గమలకాండకఠోరకంటకాంకురపంక్తి నొయ్యనఁ గంధరం బొరసికొనుచు
నొంటికాలను నిల్చి యూర్మిమారుతములఁ జిఱుతఱక్కలు తేఱుటెగయుచుండ
విరళమై కతుతిర్పిరయంబు వెడజాఱఁ జంచు లోకించు కాఱుంబిలముగ
వరుణరాజున కిడినచామరము వోలె, బొడవు మిగిలిన పొందమ్మి పువ్వువోలె
నిబిడముద్రాభిముద్రితనేత్త్రమైన, రాజహంసంబుఁ గాంచె నారాజసుతుఁడు.

ఇంకను గలిపురుషఘటాదిరూపవర్ణనాదులు స్వాభావికవర్ణనములు. రస విశేషములు మున్నగుగుణము లెన్నియేనిఁ గలవు.

చతుష్షష్టికళాభిజ్ఞుఁడైనంగాని సర్వజ్ఞుఁడు గాఁడు. అందుకనియే శంకరుని వంటి సన్న్యాసికూడఁ గామశాస్త్రమును నేర్చికొనెనని ప్రతీతి యున్నది. ఈకనియే కళాభిజ్ఞుఁ డనిపించుకొనుటకు మామిడితాండ్రతోనో పోఁకపొత్తులతోనో చక్కాలు చుట్టినాఁ డందురు. అందుకనియే కామశాస్త్రవిషయములు కూడ వివరముగాఁ జెప్పియుండును.

శ్రీనాథమహాకవీంద్రుఁడు దీని నాంధ్రీకరించుటలో "జాడిత్యం బాదరించియు ననౌచిత్యంబు పరిహరించియు మాతృకానుసారంబునఁ జెప్పఁబడినది" అని వచించి యున్నాఁడు. అందుచే నచ్చటచ్చట ననివార్యముగ నొండుకొం డనౌచిత్యము లున్న వనియే తోఁచవలసియున్నది. కవిసార్వభౌముఁ డిట్టి

ప్రతిజ్ఞ చేసినను "యజ్వాభార్యా" అనుచోటఁ దెలిఁగించుటలో విశస్వరత్వాదులు చేర్చి తనబులుపు తీర్చికొన్నాఁ డని యాక్షేపించినారు. అది శ్రోత్రవిషయము. వాల్మీకి రామాయణమునందును శ్రీహర్షుఁ డిచ్చటను జేర్చియున్నారు. అందుచే దానిని సార్వభౌముఁడును నాంధ్రీకరించినాఁడు. ఆయాంధ్రీకరించుటలోఁ దేటమాటలతోఁ గాక. గంభీరముగఁ జెప్పినాఁడు అనౌచిత్యములైన వానిని బరిహరించియే యున్నాఁడు చూడుఁడు.

"ప్రియాసు బాలాసు రతిక్షమాసు చ । ద్విపత్రితం పల్లవితంచ బిభ్రతం
స్మరార్జితం రాగమహీరుహాంకురం । మిషేణ చంచ్వో శ్చరణద్వయస్య.

(అనన్నయౌవనలు ను, యువతులు ను నైనప్రియురాండ్ర విషయమున మన్మథుఁడు సంపాదించిన రాగమహీరుహాంకురము, ద్విపత్రితమును బల్లవితము నైనవిధమును జంచువును జరణద్వయమును నను మిషచే ధరించిన రాజహంసమును నాతఁడు చూచెను.) దీనిని శ్రీనాథుఁడు తెనిఁగింక లేదు.

దీనియందు ధ్వనితమైన విషయమును నింతకంటె విపులముగాఁ దనవిక్రమోర్వశీయ మందుఁ గాళిదాసు వర్ణించియున్నాఁడు.

శ్లో. అగ్రే స్త్రీనఖపాటలం కురవకం శ్యామం ద్వయోర్భాగయోః
రక్తాశోక మబోధ రాగసుభగం భేదోన్ముఖం తిష్ఠతి
ఈషద్బద్ధరజఃకణాగ్రకపిశా చూతే నవామంజరీ
ముగ్ధత్వస్య చ యౌవనస్య చ సఖే! మధ్యేమధుశ్రీ స్థితా.

ఉ. క్రేవలఁ జామనై నడుమ స్త్రీనఖపాటలమయ్యె గోరటల్
తావిమెలర్ప నున్ముఖవికాసము లయ్యె నశోకముల్ రజో
ల్లావరణంబునం గపిశమయ్యె సమంజసచూతమంజరుల్
గావున బాలయుం బసుచుగా కలరుణ్ మధులక్ష్మి నెచ్చెలీ. వ. సు.

శ్లో. శృణ్వన్ సదార స్తదుదారభావం హృష్య న్ముహుర్లోమపులోమజాయాః
పుణ్యేన నాలోకత నాకపాలః ప్రమోదన త్రావృతనేత్రమాలః
సా పిక్వరే శృణ్వతి తద్గుణౌఘాన్ ప్రసహ్యచేతో హరతోర్ధశంభుః
అభూ దపర్ణాంగుళిరుద్ధకర్ణా । కదా నకండూయనకైతవేన
అలంసజన్ ధర్మవిధౌ విధాతా । రుణద్ధి మౌనస్య మిషేణ వాణీం
తత్కంఠ మాలింగ్య రసస్య తృప్తాం । నవేద తాం వేదజడస్సవక్త్రాం
శ్రియ స్తదాలింగనభూ ర్నభూతా । వ్రతక్షతిః కాపి పతివ్రతాయాః

సమస్తభూతాత్మతయా నభూతం । తద్భర్తురీర్ష్యా కలుషాణునాపి
నిఃక్షాప్య యస్య ధ్వజభృత్యవర్గః । దైత్యారి రత్యబ్జకలాన్యనుత్యై
తత్స్నాకీచ న్నాభిసరోజపీఠా । ద్ధాతుర్వ్యలజ్జం రమతే రమాయాం"

(ఇంద్రుఁడు శచీదేవితోఁ గూడియున్నప్పుడు నలుని యుదారభావమును విని యానందబాష్పావృతనేత్రసమూహము కలవాఁడై నకతమున నలగుణశ్రవణముచేతనే రోమాంచము నొందినతనిని నామెభాగ్యవశమునఁ జూడలేదఁట. మనోహరమైన నలగుణపరంపరను శివుఁడు వినుచుండఁగా, నర్ధాంగియైన యా కర్ణకండూత్యపనోదనమిషమునఁ గర్ణములు మూసికొన్నదఁట. బ్రహ్మదేవుఁడు ధర్మాసక్తుఁడై స్వభార్యయు వర్ణాత్మికయు నగువాణిని మానప్రతిమచే నిరోధించినాఁడు కాని వేదజడుఁడై నయతఁడు నలునికతము నాలింగనము చేసికొని రసతృప్తి యగుటను దెలిసికోలేదఁట—విష్ణువు తనధ్వజమైనగరుఁడునకు భృత్యులమైన (హంసలు) మమ్ము నలునిముఖకద్వినుతికై వినియోగించి (మేమాతనిముఖసరోజమును నుతించుటచే లోకములోని కమలము లన్నియు మోము ముడుచుకొన్నవి.) తననాభికమలము ముడుచుకొని పోఁగా బ్రహ్మ దానియందుఁ దిరోహితుఁడైనాఁడని (సందుచూచుకొని) అతనిసమక్షమందే సిగ్గును వీడి లక్ష్మితోఁ గ్రీడించినాఁడఁట) పైశ్లోకములభావ మిది.

ఈశ్లోకములు కవిసార్వభౌముఁ డాంధ్రీకరింపలేదు. మూలములోని సొబగును దెచ్చిపెట్టినాఁ డన్నసంగతి నే నిదివఱ కుదాహరించిన హంసవిలాసాదిపద్యములఁ జూడనగును. తాను శపథము చేసినట్లే యౌచిత్యమును గ్రహించి యనౌచిత్యమును బరిహరించియే యున్నాఁడు. కాని తనబులుపు తీర్చుకొనుటకుఁ గ్రొత్తయసభ్యవర్ణనములఁ జేర్పియుండలేదు. శ్రీనాథుఁ డన్నఁ బ్రతిమానవునకును లోకువ. లోకములో నెవ్వరేయసభ్యపదములతోఁ బద్యమల్లినను శ్రీనాథుని కంటఁగట్టుటకును, శ్రీనాథుఁడు జారుఁ డనిపలుకుటకును వెనుదీయరు. మఱియు నెవ్వరెట్టియసభ్యవర్ణనములు తమగ్రంథములలోఁ జొన్పినను వారిని జారు లనరు కాని యెక్కడనో యెవ్వరో చెప్పిన చాటువు లాతనికంటఁగట్టి యాతని శీలమును నిందింతురు. చూడుఁడు:- శ్రీహర్షుఁ డసభ్యవర్ణనములఁ జొన్ప వ్రాసినాఁడనువారు వానిచే నాతనిశీలమునకు లోపము చెప్పరు కాని యాతనిమూలమునే తెనిఁగించిన శ్రీనాథుఁడు మాత్ర మీవిషయమున బులుపు గలవాఁడఁట. దీని కేమి, దాని

కాలనిభక్తిరసప్రధానము లగు గ్రంథములే తార్కాణము. మఱియు నెవ్వరేమనుకొన్నను నాతం డిప్పుడు వినండు. విని జవాబు చెప్పువాండు లేనప్పు డెవ్వ రేమనకొన్నను జెల్లును.

ఇంతకును గొన్నిలోపము లుండు ననుతలంపుతోనే దోషశాంతికై కాంబోలు, ప్రాయశ్చిత్తముగా శ్రీహర్షుం డీవిధముగం జెప్పియున్నాండు.

శ్లో. పవిత్ర మత్రాతనుతే జగద్యుగే । స్మృతా రసక్షాళనయేవ యత్కథా
కథం న సా మద్గిర మావిలా మపి । స్వసేవినీ మేవ పవిత్రయిష్యతి.

ఇం "దావిలా మపి" అనుపదముచేత నదేదోషము కలుగు ననియే యతండు శంకించియుండును. అటుల శంకించుటచేతనే యిట్లు చెప్పికొని యుండును.

"నైషధం విద్వదౌషధమ్" అను నార్యోక్తి యూరక బయలుదేఱదు. ఇది యనేకశాస్త్రవిషయములను బోధించి విద్వాంసులకుం గూడ నప్పటప్పటికిం గలుగుచుండు వ్యాధి (అజ్ఞానరూపమును) నిర్మూలించుటకుం గేవలము మందువంటిదే. మహానుభావు లగు విద్వత్తముల భావముల రహస్యము సాధారణముగా నాబోటియల్పబుద్ధులకు గోచరము కాకపోవచ్చును. తెలియనప్పుడు గుణము దోషముగాను దోషము గుణముగాను గనంబడును. లవణంబును కర్పూరంబును నొక్కయాకారముం దున్నప్పుడు తెలిసినవారు తెలుపనప్పుడు తాను రుచిచూడలేనప్పు డేది లవణమో యేది కర్పూరమో తెలియక తాఱుమాఱుగ భావింప నగును. ఒకవేళ విశేషగుణరాశిలో నొకదోష మున్నను దెలిసిన విజ్ఞులైన వారు దాని నభిధాపూర్వకముగాం జెప్పరు. అట్లుగాక మనవా రసహానిని గలిగించు గ్రామ్యపదములతో నాయాసందర్భముల నాక్షేపించియున్నారు.

ఇంక నెన్నిరోగగణరత్నము లీప్రబంధమునం దున్నవి. వాని నెల్లం బరీక్షించి ప్రకాశింపంజేయుటకు నాకు వ్యవధియు శక్తియుం జాలవు. నే నొకప్పు డొకమాసము సెలవుమీంద నున్నప్పుడు స్థాలీపులాకన్యాయముగా దీని జదివియున్నాను. అప్పు డీప్రబంధమే నాకుం గాలక్షేపము చేసినది. అప్పుడు—

మ. కలివిధ్వంసనకారణంబు విలసత్కల్యాణసంధాయి సా
ఖ్యలతాదోహద మైననైషధమహాకావ్యంబు వాదోడుగాం

దలిమంబందు శయించి రేపగలు నిద్రాహైన్యముం బొంది యుం
దలఁకం దుర్గదనీచపాలకకృతాత్యంతావమానక్రియల్.

అను పద్యమును గూడ రచించియున్నాఁడు. అట్టి దీనైపథమహాకావ్యరచనాశక్తి యెందిగదా యని యూహించినాఁడను. నాయూహ సరి కాకపోవచ్చును. నాకుఁ దోఁచిన యభిప్రాయము చప్పిడిమాటలతోఁ జెప్పినాఁడను. రుచిలేని మాటలతో సరియైనవి గాని యూహలతో నిండిన యీవ్యర్థోపన్యాసముచే మమ్ములను విసిగింపనేల యని శ్రోతాగ్రణులను పెళవఱుచుకొన్నట్లు మూఁడుభాషలను గరతలామలకము గావించుకొనియున్న త్రిమూర్త్యాత్మకు లగు విద్వత్ప్రకాండులు నాయందుఁ గినుకవహింపకుందురుగాక యని ప్రార్థించుచున్నాఁడను. వాఙ్మయవృత్తమునకుఁ బట్టిన గ్రామ్యపుఁజీడను దొలిపి సంకోచము నొందిన శబ్దశాస్త్రముల నల్లసిల్లునట్లొనర్చుటకు విశ్వప్రయత్న మొనర్చిన శ్రీ జయంతి రామయ్యపంతులుగారిమూలముననే గదా యీవిద్వద్ద్విజబృందమావృత్తచ్ఛాయకుఁ జేరఁగలిగె నని సంతసించుచు నాయనకు సర్వేశ్వరుఁడు నిరామయాయుర్దాయ మొసఁగి రక్షించునుగాతయని ప్రార్థించుచు నింతటితో విరమించుచున్నాఁడను.

గ్రంథస్వీకారము.

(1) కొండపల్లిముట్టడి:—శ్రీ శేషాద్రిరమణకవులు రచియించిన చరిత్రాత్మకమగు నవల. ఏలూరు, వేంకటరామ్ అండుకో వారు ప్రకటించిరి వెల 0-8-0. మ॥ రా॥ మద్దిరాల రామారావు బి. ఏ., యల్. టి., గారు దీనికి పీఠిక వ్రాసిరి. ఆ పీఠికాకారులు "చరిత్రాధారములను జరిత్రదృష్టితో సమన్వయించి కథాకాలమునాఁటి పరిస్థితుల ననుసరించి జాతీయతాసూచకముగ వ్రాయఁబడిన యాఖ్యాయికలలో నీకొండపల్లిముట్టడి యొకటి. విజయనగరసామ్రాజ్య నిర్మాణమున త్యాగధనులగు రాయలు తిమ్మరుసు మాధవవర్మ లోనగు చారిత్రకపురుషులే కాక రామభద్రుఁడు లోనగు కవిరాజు లేవిధముగ సేవఁ జేసిరనియు గృహకార్యపరతంత్రలగు సుందరి మున్నగు విద్యాసుందరు లెట్లు పాటుపడిరియు నీపాత్రమున సమంజసముగా పరివర్ణింపఁబడియున్నది." అనియును,

"పదునాఱవశతాబ్దమున స్వతంత్రము యేతెఱఁగున రక్షింపఁబడినది యుఁ ద్యాగమూర్తులు రాజ్యశుభార్థులై యుండుటకు యేవిధముగ సంతప్తమైనది యీపాత్రమున మనోహరముగ వర్ణింపఁబడినది.........గ్రంథకర్తలు స్వయముగఁ బరిశోధకులగుటయుఁ గథాస్థానములు స్వయముగా దర్శించినవా రగుటచే నీపాత్రమునందలి కథాస్థానములు దృశ్యగ్రంథములందలి రంగస్థలములవలె హృదయరంజకము గానున్నవి" యనియు వ్రాసిరి. ఈమాటల చేతనే గ్రంథవిషయము స్పష్టమగుచున్నది.

---

(2) కలగూరగంప:—శతావధానులు తిరుపతి వేంకటేశ్వరకవు లపుడపుడు సందర్భానుసారముగా రచియించిన పద్యములు "నానారాజసందర్శనము" వలెనే యొక్కచోఁ జేర్చి పుస్తకరూపమున, కాత్యాయనీగ్రంథమాల చతుర్థపుష్పముగా కాకినాడలో శ్రీయుత దివాకర్ల వేంకటావధానిగారును, తంగిరాల జగన్నాథశాస్త్రిగారును సంపాదించిరి. వెల చందాదారులకు రు 0-12 ఇతరులకు రు 0-14 ఇందు ఆదిశంకరులు, వివేకానందస్వామి, రవీంద్రనాథఠాకూరు, జర్మనీయుద్ధము, దాదాభాయినౌరోజీ, హంటరుదొర ప్రిన్సిపాలు, మల్లాదిసత్యలింగము, జెస్సీబుదొర-నూనాము, మొగలకువారి

మీఁదఁ జెప్పఁబడిన పద్యములు, రసాభాసప్రహసనము, ఆంధ్రకవులు, అశ్వత్థస్తోత్రము మున్నగునవి గలవు.

ఈ క్రింది రెండు పుస్తకములు శ్రీకాకుళనివాసులు, హైస్కూలు తెలుఁగుపండితులు, శ్రీ వైద్యశాస్త్రి ఈశ్వర సత్యనారాయణశర్మగారిచే రచియింపఁబడి వారిచేతనే పంపఁబడినవి.

1. శ్రీకూర్మక్షేత్రమాహాత్మ్యము, కూర్మనాయకాష్టకమును. వెల రు 0-1-6. శ్రీకూర్మక్షేత్రమాహాత్మ్యము పద్యగద్యాత్మకమగు చిన్నపుస్తకము. అష్టకములోనిదొక్క పద్యము:—

ఉ. పాపమురూపుమాపి, యఘవర్గము చేకొనువారిఁ జూపి, సం
తాపము లెల్లఁ ద్రోపి కుజనంబుల సంగతి దూలనాపి, నీ
రూపముఁ జిత్తవాసక సరోరుహమందున దాఁపి, ప్రేమనీ
పాపిని నన్నుఁ గావుము కృపారసవారిధి! కూర్మనాయకా.

ఇది శ్రీకాకుళము సి. యం. బి. స్కూలు హెడ్మాస్టరు మ. రా. ఎ. లవిశయ్యనాయుఁడుగారివలన పారమార్థికోద్దేశముతోఁ బ్రకటింపఁబడినది.

2 శ్రీ అరసవిల్లిక్షేత్రమాహాత్మ్యము:— 50 పుటల పద్యకావ్యము. ఈ క్షేత్రమాహాత్మ్యము శ్రీబలరామక్షేత్రమాహాత్మ్యములోఁ గలదు. గంజాము మండలములోని శ్రీకాకుళసమీపమునం గల అర్కపురి, హర్షవల్లి, అరసవెల్లి, అరసవల్లి యను నామాంతరముల నొప్పుగ్రామములో వెలసిన సూర్యభగవానుని, ఆక్షేత్రమును గూర్చిన చరిత్రమిందుఁ గలదు. చాలఁ బురాతనక్షేత్రము. ఇందుఁ బంచప్రతిమలు గలవు భాస్కరనక్షత్రమాల గలదు. ఒక్కపద్యము శైలికై—

మ. అనుడుం గోపపరీతుఁడై మఘవుఁ డుద్యద్వజ్రసంధానముం
బొనరింపం గని మించి వచ్చునని సంభూతక్రుధ న్నందియుం
గనుమీ వజ్రము గిజ్జ నెవ్వరికి లక్ష్యంబల్ల దాల్సెక్కనో
యనుచున్ హుంకృతి సల్పుచుం బొడిచె వృత్రారి న్వడిన్ జెబ్బపై.

3. శిశువ్యాధులు:—(బిడ్డల అనారోగములు) వెల రు 1-0-0. ఇందు శిశువులకుఁ గలుగు సమస్తరోగములకుఁ జికిత్సలు చెప్పఁబడినవి. త్రివిధబాలురు, స్తన్యాభావమందు మేకపాలు, ఆవుపాలు, దుష్టస్తన్యలక్షణములు, శిశు

వేదన నెటులుగు నుపాయములు, దంతోత్పత్తికాలజములగు రోగములు, గొయ్యగండలు, నాభివ్రణము, దానికిఁ జికిత్స, గ్రహచికిత్సలు, శాంతులు మున్నగునవి విపులముగ వ్రాయఁబడినవి.

4 పుత్రవతీహితోపదేశము:—100 గీతములు. పిల్లలతల్లులకు హితోపదేశము. పిల్లల నెట్లుపోషింపవలయునో చక్కఁగఁ జెప్పఁబడినది. ఈ చిన్న పుస్తకమును గోరు వారి కుచితముగఁ బంపెదరు. మచ్చునకుఁగొన్ని—

ఉష్ణదేశస్థులము గాన నురక భ్రాంతి। పొంది దేశాంతరాచారములకులోఁగి
చెడకు నీబిడ్డఁ జెఱుపకు శ్లేష్మమరసి। చెప్పవారెల్లువత్తురు చిన్నతల్లి!
నీకుబిడ్డకుఁ గాఫి తేనీళ్ళు మప్పి। బుద్ధిపూర్వకముగ రోగములను దెచ్చి
పెట్టకుము! యింతయేలయే వేఁడివస్తు। వైనవిచ్చుట యారోగ్యహానితల్లి
రొట్టెలును బిస్కత్తులారోగ్య మొసఁగు। ననుటభ్రమసుమ్మ యవ్వి జీర్ణాశయమ్ము
లేఁగఁగాఁ జేసి జఠరరోగములను। గలుగఁజేయును జంటబిడ్డలకు దల్లి.
పెద్దలకు జీర్ణకోశమ్ము రద్దుచేయు ఇత్యాది-

5. పండుగకట్నము- సుభద్ర- వెల 0—4—0 ఇది సోంపేట డిస్ట్రిక్టు మునసబుగానుండిన కీ. శే. వేపా కృష్ణమూర్తిపంతులుగారి "పొంగల్ గిఫ్టు" అను నింగ్లీషుకథకుఁ దెనుఁగు- గీతపద్యములు. మచ్చునకు-

ధనముగల్గుటే సౌఖ్యమా ధనముగాదుఁ, మనకుఁగల విత్తమే చాలుమః సుభద్ర
కెల్లసుగములఁ గూర్పఁగా నింతెకాక, శ్రీధరుఁడు మనయల్లుఁడైదెఁ గెనేని
లేదమొట్లగు? ననినంతఁ బెల్లుకినుక, లన్నరేఁకుఁగ నిది తమతప్పుగాదు
కుదువఁగూరుచు నుండఁగాఁ గొంకలేని, మేనయల్లుండు తక్కుంబు నూఁకలుక
నెత్తుదిక్కవగాదొకో నీటికంచు, ననుచుఁ గడవ్రేటు నతివేయఁగ నెయతండు
నెంతమాటాడినదియని చింతనొందె, యేమనుచునుండె

6. ఆంధ్రీకృతశార్ఙ్గధరత్రిశతి:—౨౩౦ పద్యములు- రు 0—10—0

దేవరాజసూనుఁ డగుశార్ఙ్గధరుఁ డనువైద్యకంసితుఁడు సంస్కృతమున రచించినాఁడు. దానికిది యాంధ్రీకరణము. తెనిఁగింపఁబడిన యీత్రిశతిని దమతండ్రిగారగు సీతారామశాస్త్రిగారికి కంకితము చేసిరి. ఈపనిచేయుటకై వీరిని కొండట భీమగ్రాజ పండిత మండలీక వేంకటేశ్వరరావుగారు ప్రోత్సహించిరఁట. పద్యములు నిరర్గళధారతో నొప్పుచున్నవి. వ్యర్థపదములు లేవు. సంస్కృతపరిచయము లేని తెనుఁగువైద్యులిట్టిగ్రంథముల యాధారముంగొన్నచోఁ

జాల లోకోపకారము చేయఁగలదు. మచ్చునకై కొన్ని భాగములు చూపఁబడెను.

సీ. అభ్యసించితిని వైద్యాగమంబున(గల్గుకొండుకల్ మాతండ్రిగారికడను
త్రిదశభాషను నేర్చితిని పద్దెమి భళ్ళమూడి శ్రీలక్ష్మీనామూర్తి చెంతఁ
గవితారహస్యము ల్గఱచితిని జయంతి భావనారాయణపండితుకడ
(స్వవిషయము.)

క. కన్నబిడ్డఁ దగతి బ్రోచి, గన్నాథుని గాంచి విద్యగఱపితి వోరి
ద్వాత్సల్యత ! మాకుం బోలిని, స్నన్నికదా పిదప దేవునిచ్చుట...
(తండ్రిగారి వాత్సల్యము)

గీ. కొలికిఁజంట్రయు లోపల వేఁడి తెవ్వు, గనఁ శ్వాసము, దేహంబు గాల్చినట్లు
లాటయను వానవాళ్ళిపోకమేయుండు, నదిగడించునంతర్దాహమనెడు సంజ్ఞ
(అంతర్దాహసన్నిపాతలక్షణము.)

చ. అకశమ వెల్లయుల్లిగొని యాపులుసేతనొ నూనెతోడనో
యుతఁ దదయుంచువేళ భుజియించినచో విషమజ్వరంబుఁ బ్ర
ఘనతరవాతదగ్గులఁ గ్రక్కున బాపి పరఁగ బలిష్ఠుఁగా
మనసిజరూపుగాఁ జేయు మాన్యరసాయనమాత్ర దానికే.
లశునప్రయోగము.

ఇందనేకములు జ్వరాదులకు ప్రార్థనలు, దానములు, ప్రదక్షిణములు, అభిషేకములుం జెప్పఁబడినవి.

---

(౪) మాతృపూజ.- (ప్రథమభాగము) రాజోలు బోర్డు హైస్కూలులోని యుపాధ్యాయులు శ్రీయుత గార్లంక వీరవేంకటసత్యనారాయణ బి. ఏ. ఎల్. టి గారిచే రచియింపఁబడినది. ఇది "న మాతుః పరదైవతమ్" అను వార్యోక్తి ననుసరించి పదాఱు ప్రమాణములతో మాతృపూజ గావింపఁబడినది. మృకుమాధుర గీతపద్యముల నీపూజ యిమిడినది. మచ్చునకై రెండుమూఁడు పద్యములు.

పూజనీయులలో నెల్ల పూజనీయు, లెవరనియనంగ భగవంతు నెన్నితోలుతఁ
బిదపఁ దలిదండ్రులనుగాదె చేర్తొసంగ, వలయును గృతజ్ఞతగలట్టి వారికెలను
తల్లిదండ్రుల జంటలోఁ దల్లి హెచ్చొ, తండ్రి హెచ్చోయటన్నను దలి మొదల
"జనకునకున్మాతదశగుణ"మని వచించు, స్మృతులవాక్యము సాక్ష్యకద్ధతిదలంప
ప్రకటముగఁ దనయుత్తరరామచరిత, నాటకమున జాతూకర్ణి నాతిమిన్నఁ
దల్లినోక్షామె నెన్నరించి తనరినట్టి, కవివరుని భావమిది గాకకలదె యొంచు.

(4) ధర్మపాలుఁడు—రెండుభాగములు. పిఠాపురము, ఆంధ్రప్రచారిణీ గ్రంథమాల ౬౦-౬౧ పుష్పములు. రాఖాల్దాస బంధోపాధ్యాయవిరచిత వంగభాషానవల నుండి సాహితీసమితిసభ్యులు శతావధానులు వేమూల సత్యనారాయణకవిగారిచే నాంధ్రీకరింపఁబడినవి. వెల భాగము 1 కి రు 1—8—0

(5) సంగీతపార్వతీపరిణయము;— సకలానందగ్రంథమాలిక 10 వ పుష్పము. బాణకవిసంస్కృతనాటకమునకు, శ్రీయుత సత్యవోలు రాధామాధవరావుగారు కావించిన తెనుఁగు. ఇందక్కడక్కడఁ గొన్నివృత్తములు రాగతాళయుక్తముగఁ బాడుట కుపయోగించునట్లు సంగీతస్వరములను గల్పించి చేర్చియుండుటచేతనే దీనికి సంగీత పార్వతీపరిణయ మనుపేరు పెట్టఁబడినది. భాషాంతరీకరణము ధారాళముగానున్నది.

ఉ. ఆదిని ప్రేమచేత నెఱపై హరునింగన లోలమై మదో
న్మాదభరాతిఘూర్ణితమునై పొగయున్మిష మీలితంబునై
సాదృశతన్ జటిక్షణలసద్గతి సంభ్రమమై శుభాప్తిమే
లీదగు పార్వతీపరిణయేక్షణ మెయ్యెడ మమ్ముబ్రోవుతన్.

ఉ. ముందుగ దక్షభూపతికి పుత్రికయై జనియించి యువ్వశిం
పొందఁగ శైలరాజునకుఁ బుట్టెను గౌరియనంగ నామె నా
నందముగా మహాతప మొనర్చుచునుండు మహేశుఁగూర్చఁగా
నందుల కేగుచుంటి దివిజావళికోర్కె ఫలింపఁజేయఁగన్.

(ఇది తెనుఁగుకూర్పు.)

శ్లో. జననితావక నామ పదామ్యహం, సతతసేవకరక్షణతత్పరే
భవతితే చరణం సతతం భజే,నిరుపమాన సుఖంకురు పార్వతి.

(సంస్కృతముకూర్పు.)

ఉత్సాహవృత్తము—హంసధ్వని.

భూరిలోకరక్షకులుగఁ బొల్చుమీకు నెప్పుడీ,
తీరుగా పరస్పరంబు దివ్యరక్తి వెలయుతన్
గాగపాపనీనిసనస గారిసాగనీసపా,
సానిపాగ పాపనీనిపాపగారి గాఁసా
తారకాసురున్ హరింపదగిన శక్తియుక్తుఁడై,
మీరఁగలకుమారపాళి మీకుఁ గల్గఁగావుతన్.

(ఇది సంగీతముకూర్పు.)

దీనివెల రు 0-8-0 కావలసినవారికి, కవిగారియొద్ద, కొత్తపల్లిలో, (పిఠాపురం డివిజన్) దొరకును.

(౮) ఆంధ్రవీరశైవులు — ఇది యొక చిన్న కన్నడవ్యాసము. హైద్రాబాదు నివాసులు ప్రస్తుతము శ్రీకాశిలోనున్న పండిత చిదిరెమఠము వీరభద్రశర్మగారు వ్రాసినది. ఇం దాంధ్రులలోఁగల వీరశైవులనుగూర్చి విశేషముగ వ్రాయఁబడినది. పంచాంగస్వరూపము, జంగములు, బలిజలు, శీలవంతులు, ఆరాధ్యులు, గానుగలవారు, స్థలపతిజంగములు, దేవాంగులు, కర్ణిభక్తులు, వీరముష్టులు, మాలజంగాలు, పండితులు, కవులు, మహాత్ములు, సంఘసంస్కారులు, మఠములు, కొలనుపాక, విశేషములు, ఉపసంహారము నను శీర్షికలక్రింద వారివారి విషయము చాలవ్రాయఁబడినది. వారివారి నివాసస్థలములు, వృత్తి, ఆచారవ్యవహారములు నిరూపింపఁబడినవి. "ఉన్నతిం బొందుచున్న కన్నడ వీరశైవుల పైన మనము యోగ్యకర్తవ్యమును నిర్ణయించికొని గాఢనిద్రయందున్న సోదరాంధ్ర వీరశైవులను హెచ్చరించు కార్యమును నిశ్చయముగఁ గైకొందుమని నమ్ముచున్నాను... పాఠకమహాశయులారా! నేను అనుభవముగలమట్టుకు సామాన్యముగ ఆంధ్రవీరశైవులను దిగ్దర్శనముగఁ జూపియున్నాఁడను. పరిసరములలోని తక్కినవారినిగూర్చి వ్రాయలేదు." ఇత్యాదిగా నాంధ్రవీరశైవులంగూర్చి వ్రాసినారు. ఆంధ్రవీరశైవులంగూర్చి చాలవిమర్శనతో వ్రాసినారని చెప్పఁగలము. పూర్వాచారములు నవీనాచారములుం దెల్పిరి. దేవాంగులనుగూర్చి వ్రాయుచు, శైవ వైష్ణవ స్మార్తభేదములుగలవా రున్నా రని తెల్పుచు వారిలో విద్వాంసు లున్నారు, దేవాంగజ్యోతియను పత్త్రికయొక్కటి కొన్నినాళ్ళు ప్రకటింపఁబడినది, గంజాం, గోదావరి, కృష్ణా గుంటూరుమండలములలో వీరుముఖ్యనివాసముగా నున్నారనియు వీరివృత్తి నేఁతయనియు జెప్పిరి. కాని, "సంగీతసరస్వతి యనఁదగిన శ్రీత్యాగరాజు దేవాంగజాతికిఁ జేరినవారని ప్రతీతి. వీరి తెనుఁగుకృతులు, పదములు, దక్షిణభారతదేశమునందలి సంగీతవిద్వాంసులందఱు నవశ్యము నభ్యసించుచున్నారు." అని వ్రాసిరి. ఇది పొరపాటు. త్యాగరాజుగారు తంజావూరు సమీపమునఁగల పంచనదములో నుండెడు ములికినాఁటి స్మార్తబ్రాహ్మణుఁడు. ఈయన యన్నగారి మనుమ లిపుడున్నారు. అప్రతీతి వీరెక్కడ వినిరో తెలియదు.

శ్రీరస్తు.

శ్రీనాథుఁడు—శివరాత్రిమాహాత్మ్యము.

విద్వాన్- కట్టి సాంబమూర్తిశాస్త్రిగారు, నరసన్నపేట.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యాలయమున నేనుద్యోగిఁగా నున్నపుడు శ్రీనాథకవిసార్వభౌమవిరచిత మగుశివరాత్రిమాహాత్మ్యమును బరిషత్పత్రికలోఁ దొలుతఁ బ్రకటించితిని. శిథిలాతిశిథిల మగునొకతాళపత్రప్రతియు, దానిని జూచియే బ్ర. శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు వ్రాసిన వ్రాఁతకాగితపుఁ బ్రతియు నాధారముగాఁ గొని నేను బ్రతివ్రాసితిని. లెక్కకెక్కువగా నున్న గ్రంథపాతముల నెల్ల బాణకాద బరీసాన్యాయమునఁ బూరించితిని. తరువాతఁ జాలకాలమునకు దానిఁ బుస్తకరూపమునఁ బ్రకటించినపుడు చిన్నపీఠిక నొకదానిని గూడఁ బ్రకటించితిని. నాపీఠిక వెలువడకముందు గ్రంథావతరణిక ననుసరించి యాగ్రంథము శ్రీనాథుని బాల్యకృతియని బ్ర. శ్రీ నాగపూడి కుప్పుస్వామయ్యగారును దూడికవిత్వమని శ్రీ. రా. బ. కందుకూరి వీరేశలింగము పంతులుగారును భిన్నాభిప్రాయములఁ బ్రకటించిరి. అవతారికాభాగమందు దోషము లధికముగా నుండుటయుఁ గవిసార్వభౌముఁ డనునామ ముండుటయు నే వారియభిప్రాయభేదముల కాధారము. మహోద్దండపండితులు భిన్నాభిప్రాయములు ప్రకటించుటచే నించుక సంశయ ముంద యుంచి బాగుగ నాలోచించి నాపీఠికయందు నే నొకభిన్నమార్గముం ద్రొక్కితిని. శ్రీనాథుఁ డాగ్రంథము నవసానకాలమున రచించి యేరికిని గృతియొసంగక యే పరమపదము నందె ననియుఁ దర్వాత శాంతయ యవతారికాభాగమును రచింపించె ననియు నాయవతారికాకర్త యప్రౌఢకవి యనియు నామతము. దానిని దొలుత వివరించినపండితు లిరువురును బరిషత్సభ్యు లగునసేకపండిత మూర్ధన్యులును గూడఁ దిలకించియే యుండిరి. కాని యెవ్వరు నామతమును శంకింపలేదు. వారాక్షేపింపమికి హేతువు పరమేశ్వరునకే యెఱుక. ఇట్లుండ నాపీఠిక ప్రకటింపఁబడిన బహుకాలమునకు శ్రీయుతులు బండారు తమ్మయ్యగారు నాయభిప్రాయముల ఖండించుచు నాంధ్రపత్రికాయుగాదిసంచికలో నొకవ్యాసముం బ్రకటించిరి. మఱుచటియుగాదిసంచికలో నేను మఱల దానికి

బదులు వ్రాసితిని. శ్రీతమ్మయ్యగారింకను దృష్టిచ్చినక విభవ సం॥ మార్గశీర్షపు ష్యమాసముల పరిషత్పత్రికలో నొకవిపుల మైనఖండనమును బ్రకటించిరి. తొలు దొల్త మతిగోచరము లయినవిషయములతోఁ బీఠికవ్రాసి ఖండనవ్యాసము ప్రకటింపఁబడినయనంతరము దానిని దగినప్రమాణములతో సమాధానకములు విశేషాంశములను జేర్చితిని నేను. తొలుతనే తమకుఁదోఁచినయాక్షేపముల నెల్లఁ బ్రకటించి నాసమాధానము చూడకపిదపఁ బూర్వోక్తులతోడనే మరల నవతరించినవారు శ్రీతమ్మయ్యగారు, కాఁబట్టి వారియావ్రాఁతలకు సమాధానము వ్రాయ నక్కఱయే లేదు. కాని నాసేకరించిన కొన్నివాస్తవాంశములను బ్రకటించుటకును నింతతో నీవాదోపవాదముల ముగించుటకునే నా యీప్రస్తుతప్రయత్నమని సహృదయులు గ్రహింతురుగాక.

విమర్శకున కాధారములు స్వల్పముగానే లభించును. వాని నూఁతగాఁ గొని తనమనీషాబలమున నాతఁ డొకయపూర్వసిద్ధాంతమును బ్రకటించును. ఆధారములు బహుళముగా లభించునపుడు విమర్శనాపేక్ష లేక వాస్తవమే యెల్లరకు గోచరించునుగదా? విమర్శన మొకప్పుడు తప్పుత్రోవఁబడుటయు వేఱొకపుడు మంచిత్రోవను సాఁగుటయు విదితమే కదా? సుప్రసిద్ధ విమర్శకు లగు కీ. శే. గురుజాడ శ్రీరామమూర్తిపంతులుగారి కవిజీవితములనెల్ల రా. బ. కీ. శే. కం. వీరేశలింగముపంతులుగారు ఖండించిరికదా? శ్రీ వీరేశలింగముపంతులుగారిసిద్ధాంతముల నిప్పుడెందఱెన్నివిధముల ఖండించుచుండలేదు? నాచనసోమునివిషయమై శ్రీనడకుదుటి వీరరాజుపంతులుగారును శ్రీరాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు నెట్లు భిన్నభిన్నమార్గములఁ ద్రొక్కుచున్నారో చూచితిరికదా? ఎప్పుడైనను దమతమమనీషావిశేషమునం జేసి విశేషాంశముల సాధించుట మాత్రమే విమర్శకుని పని గాని నిరాధారమైనను దనవాదమే నెగ్గవలె నని పెనఁగులాడుట యాతనికి సరికాదు. అభిమానగ్రస్తుల మాత్ర మట్లు పెనఁగులాడకమానరు. శ్రీ తమ్మయ్యగారభిమానగ్రస్తులనుట వారివ్రాఁతలే సూచించుచున్నవి. అవతారికాభాగమునందలి యప్రౌఢపదబంధము నత్యధికదోషములను జూచి బ్ర. శ్రీ. కుప్పుస్వామయ్యగారు బాల్యకవిత యనిరి. అందుఁ గవిసార్వభౌమబిరుదము చేర్పఁబడుటచే నవసానకవితయే యని శ్రీవీరేశలింగముపంతులుగా రనిరి. మొదటివారు కవిసార్వభౌమబిరుదమును రెండవవారు దోషాధిక్యమును గణింపలే దనితో

లేక గ్రహింపలేదనియో చెప్పక తప్పదుగదా? సుప్రసిద్ధులగు వీరి యిరువుర ప్రమాదములను సవరింపఁదగినది నేను సూచించిన మూఁడవమార్గము దక్క వేఱు గానరాదు. కావుననే నేను మూఁడవమార్గమును బ్రకటించితిని. పైని జెప్పఁబడినయిరువురు గాక శ్రీ. వెం. లక్ష్మణరావుగారు, జయంతి రామయ్య పంతులుగారు మొదలగు పండితు లనేకులు నాపత్రికను జూచియుండిరి. ఎవ్వరును నావాదము నాక్షేపింపలేదు. నావాద మప్రమాణమే యైనచో నిందఱు మహాపండితు లుపేక్షింతురా? యని నేను తలంచుచున్నాఁడను. వాస్తవము పరమేశ్వరున కెఱుక.

ఇంతవఱ కీయవతారికాభాగము నాధారముగాఁ గొన్నవా రైదుగురు మాత్రమే. మొదటి శ్రీ కుప్పుస్వామయ్య వీరేశలింగము పంతులుగార్ల వాదము సుందోపసుందన్యాయమున నిరుపయోగమై నామార్గమునకు బలము చేకూర్చినది. మూఁడవవా రగు నడకుదుటి వీరరాజు పంతులుగా రేదో యొక ప్రయోగమునకై దీనిని బ్రమాణముగా గ్రహించిరి. వారి కాప్రయోగప్రామాణ్యమే కావలసినది కాని యది శ్రీనాథరచిత మైనను గాకున్నను వారికిఁ బనిలేదు. కావున వా రది శ్రీనాథరచితమే యని నమ్ముట కాధారము లేదు. నాల్గవవా రగు బ్ర. శ్రీ. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ప్రస్తావము శ్రీనాథప్రణీతమే యని వ్రాసిరి. కాని వా రీవాదోపవాదములవిషయమై యేమియు నభిప్రాయ మీయలేదు. వారు నొకకార్యమునకే దీనిని గ్రహించిరి. ఇది శ్రీనాథరచితము గాకున్నను వారివ్రాఁతలకు హానిలేదు. కావున వారు దీనిని బరమప్రమాణముగా నంగీకరించి రన వీలులేదు. ఐదవవారు పరిశేషన్యాయమున శ్రీబండారు తమ్మయ్యగారు మాత్రమే. వారే యిది సర్వథా శ్రీనాథకృతి యని వాదించువారు. వా రొక్కరే నావాదము నాక్షేపించుచున్నట్లు విదితము. శ్రీ తమ్మయ్యగారికి నాకు నేకాభిప్రాయము దుర్ఘటము. "స్థితస్య గతి శ్చింతనీయా" యనున్యాయమున నున్నతివ్వలతడికనే యూఁతగొనువారు వారు. మహాపండితు లిరువురభిన్నాభిప్రాయముల నూఁతగాఁ గొని నూతనమార్గమునఁ బోయినవాఁడను నేను. శ్రీతమ్మయ్యగారు తగినప్రమాణములఁ జూపిన నాయభిప్రాయము మార్చుకొనుటకు సిద్ధముగా నున్నవాఁడను నేను; నేనేమివ్రాసినను నేప్రమాణములఁ జూపినను దమపట్టు వీడనివారు శ్రీతమ్మయ్యగారు. కృతిపతిశాంతయ విషయమున నాకు ద్వైమ తేక

మేని లేదని పలుసారులు నేను ప్రకటించియుంటిని. ఇపుడు నట్లే మనవిచే యుచున్నాను. నాకు వారిమీద ద్వేష ముండుటకు హేతు విసుమంతయుఁ గానరాదు. కాన నావ్రాఁతలు ద్వేషపూరితము లన వలనులేదు. శ్రీతమ్మయ్య గారన్నట్లో వీరశైవులు. శాంతయ్య వీరశైవమతాధిపతిశిష్యుఁడు దానం జేసి వారి కాతనిమీద నభిమానము దుర్నివారము. అభిమానము లేదని వ్రా యుట సుకరమే కాని యట్లు నిరభిమానత్వమును బ్రకటించుట దుష్కరమే కదా! శ్రీనాథునకు లింగధారణాది శైవదీక్ష నొసంగుటకు శ్రీతమ్మయ్యగా రు పడినయాయాసమే వారియభిమానమును వ్యక్తపఱుపఁజాలును. ఇట్టిమ తాభిమాన ముండఁగూడ దని నాయభిమతము గాదు, గాని, యభిమానముచే నిట్లు లోకమును బ్రతారింపఁజూచుట తగదని నామనవి

శ్రీతమ్మయ్యగారు వివాదాస్పద మగునయ్యవతారికాభాగము నాలం బించి తమకు గ్రంథాధారమే కలదనియు నేనే యితరాధారములఁ జూపవల సియున్న దనియు వ్రాయుట హాస్యవాదధోరణిం జూపుచున్నది. పలువురకు భ్ర మప్రమాదాదులఁ గల్పించిన వివాదాస్పద మగుటచేతను సమర్థింప నదియే ప్రమాణ మగుట యీవాదమంతుఁ దక్కనెక్కడను గనము. ఇది శాస్త్రీయ వాదపద్ధతి కానేరదు. తమ్మయ్యగారి హితబోధ చాలఁజిత్రము. "స్థితస్య గతి శ్చింతనీయా" పెద్దలను గీర్తిశేషులను దూషింపరాదు" అనునది. ఎవరు పెద్ద లను దూషించిరి? లేఖకులు వీరిమతమునఁ బెద్దలును గీర్తిశేషులును గారా? వారికిమాత్ర మీతప్పుల నెట్లంటఁగట్టెదరు? నేనొక్కనివిషయమునఁ జేసినపని నేవీరనేకులవిషయమునఁ జేయుచు నిందమాత్రము నాపైనే వేయుచున్నారు.

బ్రహ్మాండమంత నూతనాధారము నొకదాని నిప్పుడు చూపినారు శ్రీతమ్మయ్యగారు. భారతి మొదటిసంపుటము మూఁడవసంచిక ముప్పదియవ పుటలోని శాంతలింగమువిషయమును నే నుదాహరించితిని. నే నుదాహ రించినది నాఁడు నేఁడు నట్లే భారతియందున్నది. అది యెట్టివికారమును నొందలేదు. వలసినవారు చూడనగును. దానిని స్వవాదసమర్థనమున కప కర్షించిన తమ్మయ్యగారివింతచర్య నిందుక గమనింపఁదగును. శాంతలింగము విషయము మెకంజిగోరి వారు శ్రీయుత సోమశేఖరశర్మగారికి వ్రాసినారంట. కాన నప్రతిష్ఠాత శాంతయ్యకొడుకు లింగయ్య కాని శాంతయ్య కాఁడని వారుత్త

రించిరంట. పూర్వక్రమము పరిశీలింప లేదంట. నకలు సంపాదించి పంపెద మని యింతవఱకుఁ బంపనే లేదంట. ఇంతవఱకుఁ గార్యాంతరప్రసక్తియేనంట. ఇది చిత్రము గాదా? ఇప్పుడిది వాస్తవము గాదని నే ననఁ జాలను. అయినను స్పష్టమైన సంగతులనే ప్రకటించినఁ గొంత బాగుండు నని మనవి. శాంతయ్య కొడుకు లింగయ్య యనుకొన్నగారి యప్రకటవాక్యమునకును ముద్రితమై ప్రకటితమైన శాంతలింగ మనుమాటకును బలాబలములు పాఠకులే నిర్ణయింతురుగాక.

సహృదయులు ముఖ్యముగా గమనింపవలసిన యీక్రిందిమూఁడుమాటలు:- శ్రీనాథుఁడు గ్రంథము నవసానకాలమున రచించి యెవరికిని కృతి యొసంగకుండనే పరమపద మొందఁగా జనకహీన యగుకృతికన్యక నప్రౌఢకవిచే నవతారికారచనపూర్వకముగాఁ దన కంటఁగట్టించుకొన్నాఁడు శాంతయ్య యని నావాదము. శ్రీనాథుఁడు శాంతయకుఁ గృతి యిచ్చినపిదపనే శివసాన్నిధ్య మొందె ననియుఁ దర్వాతఁ గొంతకాలమున కాయవతారికాభాగము కొంతకొంత నష్టముగాఁగా శాంతయ్యవంశములోనివారో వారి శిష్యకోటిలోనివారో దానిని బూరించిరో పూరింపించిరో యుందురనియు నాపూరించినవారించుక యప్రౌఢులనియుఁ బైఁగా నిప్పటివఱకుఁ బ్రతులువ్రాసికొన్న లేఖకులవలనఁ దప్పు లధికముగాఁ దూఱిన వనియు శ్రీశమ్మయ్యగారి వాదము. నావాదము నిరాధారమనియు వారివాదము ప్రబలాధారశిష్టమనియుఁ గూడఁ దమ్మయ్యగారివ్రాఁత. సహృదయు లేది మంచి దని తోఁచిన దానినే గ్రహింతురుగాక. నావాదమునకు బాధకము లగు ప్రమాణము లధికముగ దొరకినపుడు నాయభిప్రాయమును వెంటనేమార్చుకొందునని నామనవి.

ఈకథకు మూల మేదియనునది వారివ్యాసమునందలి రెండవభాగము. నేను గాశీఖండమునందలి గుణనిధి చరిత్ర మే యంటిని. శంకరసంహితలో నీకథ యానుపూర్వికముగానే కలదని వారివాదము. నావాదమును నేను సమర్థించియే వ్రాసితిని. వారూహాగానము చేయుచున్నారు. శంకరసంహితను నేను జూచితిని. నాకీకథ యెందు నగపడలేదు. వాస్తవముగ నం దీకథ లేనే లేదు. శంకరసంహితలో నీకథ యున్నదన్నవా రెందున్నదో యెట్లున్నదో చూపుట విధిగదా? ఏది, యట్లు చూపరేల? వారికడ శంకరసంహిత లేదా? దానిని వారు పరిశీలింపలేదా? అం దీకథ లేదా? ఇం కేది లేదో, యున్నయు లేవో

వారుస్పష్టముగఁ జెప్పినఁ జిక్కొకింతదీఱును. మహాశైవులై శంకరసంహితలో నీ విషయము గలదని వాదించుచుఁ గూడ నావిషయమునఁగూడ నీతడికనే ప్రమాణముగాఁ జూపుట పాడియగునా? పీఠు లెక్కలమీఁద లెక్కల గుణించి నావాదమును ద్రోసిపుచ్చుటకుఁ "దానసార్వభౌము"లను నొకపద్యముదాహరించిరి. ఆపద్యమువలన నావాదమునకు బాధ యేమియు లేదు. దానిశైలి యప్రౌఢమై యశ్రీనాథీయమే యని రుజువు చేసికొనుచున్నది. అందలి "సదా" అవ్యయమా? శివునకు విశేషణమా? శివరాత్రి యనుప్రసిద్ధి గన్నపర్వమునకు సదాశివరాత్రి యని వ్యవహార మెందేని కలదా? "దోషాపహ్నాతిక్రమంబు" ఏసమాసము? అర్థ మేమి? శ్రీశమ్మయ్యగారు దేనినైనను నిందే ప్రమాణములఁ జూపుట నేనవి యెల్లఁగాదనుట పరిపాటియైనది. అవతారికయం దీశానసంహితయని యుండ నిందు శంకరసంహిత యని కలదు. ఈశానశంకరపదములు పర్యాయవాచకములే యైనను సుప్రసిద్ధమగు శంకరసంహితయం దీకథ లేమింజేసి యాపద్య మనర్థకముగా నున్నది.

మూఁడవభాగ ముపలబ్ధగ్రంథసమగ్రతాసమగ్రతలం గూర్చినది. తొలుదొల్త నీగ్రంథము పరిషత్పత్రికలోఁ బ్రకటింపఁబడునపుడు గ్రంథ మసమగ్ర మనియు నొక్కయాశ్వాసగ్రంథ ముండవలయు ననియు నేనే పత్రికాముఖమునఁ బ్రకటించియుంటిని. ఎంతకాలమునకు నావిషయ మించుకయు నుపలబ్ధము గాకుండుటచే నాయభిప్రాయమును బీఠికారచనావసరమున మార్చుకొంటిని. మార్చుకొనుటకుఁ దగినహేతువు లుండుటచేతనే మార్చుకొంటిని. ఆహేతువులను బ్రకటించియే యుంటిని. శ్రీశమ్మయ్యగా రిపట్టునఁ గూడ నూహాగానమునే యాలాపించుచున్నారు, గాని, ప్రమాణములఁ జూపఁజాలకున్నారు. ఆశ్వాసాంతపద్యములే శ్రీనాథునివి కావనుచున్నపుడు వానితరువాతిగద్యములు శ్రీనాథునివని నన్ను నమ్మించుట సరసమే నా? కావున నీ విషయమునఁగూడఁ దమ్మయ్యగారు చరితార్థులు కాలేదని మనవి.

విమర్శకులు గావింపవలసినది యుపలబ్ధము లగు నాధారములతోఁ దమకు నమ్మిక గలిగిన మార్గమును లోకమున కెఱుకసేయుట గాని పరమతఖండనమును బరదూషణమును మాత్రమే కాదు. పరమతమునందు దోషములుండి వానిని ఖండింపఁదగిన ప్రమాణములు దనకు లభించినపు డావిని మం

చిడే. ఏయాధారములు లేక గగనారవిందమున కాశించుట దగదు. కేవలహేత శతవాదములకే పూనినచో నెవ్వరును వెరుదీయరు? ఒకవేళఁ దనవాదము దప్పైనచోఁ బ్రబలప్రమాణముల కాతఁడు బద్ధుఁడై యే యుండును. సత్యము గోచరించినపుడు దనవాదమును మార్చుకొనుట యాతనికి విధియే యగును. శ్రీతమ్మయ్యగారీవఱకుఁ గావించిన విమర్శనమున నాయభిప్రాయము మార్చుకొనఁదగిన హేతువు లేవియు సూచించి యుండలేదు. ఈవిషయమై యింక వారితో నేవిధమగు వాదమును జేయఁజాలను. నాకుఁ గావలసినది సత్యనిర్ధారణము. దానికై నాకిపుడు లభించిన ప్రమాణముల నీక్రింద నుదాహరించెదను. నాసేకరించిన ప్రమాణములవలన నావాదము ప్రమాణమును శ్రీతమ్మయ్యగారి వాద మప్రమాణము నైనది. అయినను శ్రీతమ్మయ్యగారు కేవల నిరాధారముగ వ్యక్తీందలకును నవసిద్ధాంత ప్రకటనమునకును గడంగుటచే వారి యుక్తుల ఖండించుటకు మాత్రమే యింత వ్రాయవలసి వచ్చినది.

ఈగ్రంథమునకు మూలము శంకరసంహిత కాదు. ఈశానసంహితయే. ఆనామముతోడనే యది యిపు డుపలబ్ధమయినది. దానియం దీకథామూలము నూఱుశ్లోకములు మాత్రమే కలవు. దిఙ్మాత్రముగ నున్నకథను విపులముగాఁ బెంచి వ్రాసినాఁడు. వర్ణనాంశముల నవేలముగాఁ గాదంబరినుండి యాంధ్రీకరించినాఁడు. ఇంక నొక్కయాశ్వాసము గ్రంథ ముండవలసినట్లే మూలమువలనఁ గూడఁ దోఁచుచున్నది. ప్రకృతగ్రంథమువలన నట్లు దోఁచుటచే నేను దొలుత నసమగ్ర మనియే ప్రకటించియు. బహుకాలమువఱకు నావిమర్శించుకయుఁ దెలియరాకుండుటయు సమగ్రమే యనుటకు సూహములు ప్రేరించుటయుఁ గారణములుగ నాపూర్వాభిప్రాయమును మార్చికొంటిని. ఇపుడు సత్యము గోచరించుటచేఁ బూర్వాభిప్రాయమునకే తిరిగి వచ్చినందులకు సహృదయులు మన్నింపవేఁడెదను. మూలము నాలోచించిన నొక్కయాశ్వాస ముండవలయు నని తెలియుచున్నది. ఇంతవఱకును నీగ్రంథమునకుఁ బ్రత్యంతరము గాని లుప్తమగు నాశ్వాసము గాని లభింపలేదు. ఎవ్వరికిఁ గోచరము గాలేదు. ఆచివరిభాగము నాతఁడు రచింపకయే కాలగతి నొందెనో రచించినను నాభాగమే కాలగర్భమున లీన మయ్యెనో నిర్ణయింప ననువుగాదు. అచిరకాలమున నాగ్రంథముగూడ లభించి యాంధ్రమహాజనుల నానంద

నీచికలం దెల్పుంగాక యనిపరమేశ్వరు వేఁడుచున్నాఁడను. మద్గురువర్యులగు బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు చెన్నపురినుండి తా 15-2-28 తేదీని నా కొకవిషయమై యుత్తరము వ్రాయుచు నందీవిషయమై యిట్లు వ్రాసిరి. "శివరాత్రిమాహాత్మ్యమును సంస్కృత ఈశానసంహితాంతర్గతమును చదివితిని. 100 శ్లోకముల గ్రంథము నిప్పుడుపలబ్ధమయినంత గ్రంథముగా పెంచినాఁడు. ఇంక నొక్కయాశ్వాసము గ్రంథ ముండవలెను. మీఁద శివరాత్రిమాహాత్మ్యప్రతిపాదకవిషయములు ప్రధానముగా నున్నవి. తెల్గుపుస్తకము ను సంస్కృతముతో జతగూర్చి చదివి నోట్సు వ్రాసినాను. మీ రీయూరి వచ్చినపుడు చూపెదను."

సహృదయపాఠకులారా! ఈశివరాత్రిమాహాత్మ్యమును గూర్చి యిదివఱకుఁ బెద్దపెద్ద చర్చలు సాగినవి. కాని వానివలన నిసుమంత యు వాస్తవము గోచరింపక కాలహరణమే ఫల మైనది. ఇప్పటి నావ్రాఁతవలన నించుక ఫల మందునేమో యని యాశించుచున్నాఁడను. *పైనను మంచిప్రమాణములు లభించినఁ దక్క నింక నీవిషయమై యెవ్వరును వ్యర్థకాలయాపనమును గావింపరని నమ్ముచు నీవిషయమున కింతటితో స్వస్తి చెప్పుచున్నాఁడను.

---

* ఈవాక్యముతో మేమును మరలఁ బలుకుచున్నాము.- సం. అ

సంస్కృతదూతకావ్యోత్పత్తివికాసములు.

యీయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యులుగారు,
ఆంధ్రగీర్వాణసాహిత్యపరిషత్తు-విజయనగరము.

(గతసంచికానవశేషము.)

శ్లో. ఆశ్చర్యాణా మతిశయవతాం జన్మభూమి స్త్రిలోక్యాం
ఖ్యాతః శ్వేతచ్ఛదతటగిరా సౌమ్య తే గమ్యదేశః
కామ స్యాత్మాభిమతఘటనాసాహసత్యక్తమూర్తేః
ప్రీత్యా నిత్యం నివసతి పురే యత్ర శైలేన్ద్రకన్యా.

ఉపసంహారశ్లోకము:—

శ్లో. విశ్లేషార్తాం మమ సహచరీ మిత్థమాశ్వాస్య యుక్త్యా
పశ్చా దచ్ఛాశయపరిగత భ్రాతరాశా మభీష్టామ్
స్మర్తవ్యోఽహం ప్రియసఖ పున స్తత్ర తత్రాన్తరే తే
మాభూ త్కాన్తావిరహఘటనా కిఞ్చ జన్మాన్తరేఽపి.*

* XXXII మానససందేశము—: 25. స్వర్గీయ శ్రీమ ద్వింజమూరి వీరరాఘవాచార్యరచితము, ఆంధ్రగీర్వాణముల నీయన ప్రచండకవికోవిదులు; బహుగ్రంథనిర్మాతలు 'భరతాభ్యుదయ' ప్రబన్ధనిర్మాతలు, నాంధ్రగీర్వాణ పండితకవిచక్రచూడామణులు, విద్వ న్నభినవపండితరాయబిరుదభూషితులు నగుస్వర్గీయ శ్రీమన్నాడభూషి వేంకటాచార్యులవారును వీరును గలసి విద్యావినోదములఁ బాల్గొనుచుండెడివా రఁట. వీరరాఘవాచార్యులవారి యితర గ్రన్థములలో నాకుఁ బ్రస్తుతము జ్ఞాపకమున్నవి. 1. భ్రమరగీతాతత్త్వసారము. 2. శ్రీమద్వేదాంతదేశికచరిత్ర.

'మానససందేశము,' రాయబహద్దూరు, ఆనరబుల్, విద్యావినోద బిరుదవిరాజితు లగుశ్రీమత్పసప్పాకం అనంతాచార్యుల (C. I. E.) వారి యాజ్ఞచే రచింపఁబడినట్టులు ముద్రితగ్రన్థమునఁ గలదు. ఈకావ్యము మన్దాక్రాన్తావృత్తమయము. ఇందు రెండుసర్గలు గలవు. అందు I సర్గలో 51 ను II సర్గలో 58 శ్లోకములు గలవు. ఇందలి యితివృత్తముంగూర్చి కవియే 'గ్రన్థారంభము'నకు ముం దిట్టులు నుడివియున్నాఁడు:—

శ్లో. జ్ఞానీ జడభరతాఖ్యో భగవద్ధ్యానార్థికాం స్తుతిం హ్యాకోత్
క్రియతే మయాద్య 'మానససన్దేశా'ఖ్యేన కావ్యరూపేణ.'

---

25. చెన్నపురి 'వైజయంతీముద్రాక్షరశాలా' ముద్రితము. 1902.

జ్ఞాని యగు జడభరతకృత మగు భగవద్ధ్యానాత్మిక మగు స్తుతియే యీ కావ్యబీజము. ఇందలి శ్లోకరత్నములు కొన్ని విమర్శనికపోపలపట్టికపైఁ బరీక్షింపఁబడుఁగాక.

1. శ్లో. కశ్చిద్యోగా ద్ధరిణశిశునా పోషితే నాంబుమధ్యా
దానీతేన ప్రచలితమనా లాలితే నాంకమధ్యే
భూశక్రే పులహమునినా ధిష్ఠితేషు స్వవాసం
యోగీశేన ప్రథితతపసా పావనే ష్వాశ్రమేషు. I స. 1 శ్లో.

2. శ్లో. తస్మిన్ స్థానే సమృగకలినా భ్రామ్యమాణో మహాంతం
భ్రష్టః కాలం విషయరుచినా మానసే నాత్మయోగాత్
నీత్వా ధృత్వా పతితసులభం జన్మ సారంగయోనా
పశ్చాదార్తో భవ దతితరాం జ్ఞానయోగప్రణాశాత్. ౨

3. శ్లో. జాతం వంశే విధివిరచితే వేదనేత్రాత్మకానాం
తత్త్వానాం త్వాం ప్రథమగణితం వేత్తి సర్వేంద్రియాణాం
తేనార్థిత్వం త్వయివిధివశా న్నష్టభక్తి ర్గతోఽహం
యాచ్ఞా మోఘా నభవతి సతా మగ్రతోఽపి ప్రభూణాం. ౩.

4. శ్లో. జ్యోతిష్మంతం నిబిడరుచయో నిర్మలం నిత్యశోభాః
భక్త్యున్మేషం నిరతభజనాః కాంచనం కాంచనాఢ్యాః
చిత్రీభూతం నవమణిచితా భాస్వరం భాస్కరాభాః
ప్రాసాదాస్త్వాం గుణసమతయా చిత్ర మానన్దయన్తి. II. స. 1. శ్లో.

ఫలశ్రుతిః.

8. శ్లో. యోగో భక్తిర్ద్వయమపి ముదా దర్శితం యఃపఠేత్వా
సాకూతాద్ధ్యాతం భరతమునినా మానసప్రేమణేన
నిష్ఠా భక్తిః పరమపరమే శాశ్వతీ సన్నిధత్తే
జన్మారణ్యస్థితి రపి భవే న్నిర్భరానన్దహేతుః. II స. 58 శ్లో.

శ్లో. ప్లవసంవత్సరే శాకే వేదనేత్రగకేన్దుకే
కృతం కావ్య మిదం దివ్యం వీరరాఘవసూరిణా.

"శ్రీమత్కౌశికగోత్రపవిత్ర శ్రీ శ్రీనివాసాచార్యవర్యపుత్ర శ్రీమద్రామానుజాచార్యగురువర్యపదాంబుజాసక్తచిత్త సచ్ఛాత్ర వింజమూరి వీరరాఘవాచార్యరచిత మగు 'మానససన్దేశము' సమాప్తము."

చమత్కృతియుతమును, సుప్రచురము నగు మనోవిషయకశ్లోకరత్నము స్మృతిపథమున లభించుచున్నది.

"శ్లో. నపుంసక మితి జ్ఞాత్వా ప్రియాయై ప్రేషితం మనః
తత్తు తత్రైవరమతే హతాః పాణినినావయమ్ "

మనస్సు నపుంసక(నపుంసకలింగ)మని పాణిన్యాచార్యులు చెప్పుటచే దానిని నా ప్రియురాలికడకుఁ బంపితిని. ఆమనస్సు అక్కడనే రమించుచున్నది, పాణిని మూలమునఁ జెడితిమి యనిభావము.*

*XXXIII మానససన్దేశము:—26 (దీనికి గురుస్తవ మనియు నామాన్తరము.) స్వర్గీయ మహామహోపాధ్యాయ యమ్. లక్ష్మణసూరికృతము (వీరు బహుగ్రన్థనిర్మాతలు వీరిజీవితమును గుఱించియుఁ, దన్నిర్మితగ్రన్థముల గూర్చియు ముందుఁ గు వివరింపఁబోవు "విప్రసన్దేశ" మను వ్యాసభాగమునఁ జూడ నగు. 'మానససందేశము'న నితివృత్తము శ్రీశంకరాచార్యుల వారి శ్రీకాలి వాటీపురయాత్రోత్సవవర్ణనము. "పరమహంసపరివ్రాజకాచార్యజగద్గురుశృఙ్గ గిరిమఠాధీశ్వర శ్రీమదభినవసచ్చిదానన్దనృసింహభారతీంద్రాభిధాన శ్రీ శఙ్కరాచార్యస్వామినా శ్రీకాలివాటీపురం ప్రతి యాత్రోత్సవవర్ణనమ్ *

*XXXIV మారుతసందేశము:—27 కవినామము మృగ్యము. ప్రియుఁడు ప్రియురాలికి మారుతమును దూతగాఁ బంపుట యిట నుపవర్ణింపఁబడియున్నది.

చెన్నపురిప్రాచ్యలిఖితగ్రంథాలయపట్టిక ('A Triennial Catalogue of Manuscripts' collected during 1919—'22. Vol. iv. part i. Skt, Page 4300; R. N. 2964)లో నుల్లేఖింపఁబడిన 'మారుతసందేశ' శ్లోకముల నిట నుట్టంకించెద.

1. "శ్లో. అనన్బద్ధా సహదయితయా కోఽపి ఖేలద్విలాసీ
హార్మ్యే రమ్యే సురభిసమయే మన్మథాజ్ఞానువర్తీ
ఈర్ష్యావేగా దివ కుచతటాత్ తూర్ణ మాకృష్య తస్యాః
నిక్షేద్ దూరం కనకకటకం నామ శైలం నియత్యా. ౧

---

26. Catalogue of Sanskrit works of M. Lakshmanasuri. (attached to his 'Bhishmavijaya')

27. 'A Triennial Catalogue of Mss'—1919-22. Vol. iv, part i. Skt. R. No. 2964.

2. శ్లో. తత్పూర్వాంత ర్ఝటితివిరహాః కాన్తయా సమ్ప్రయాత
స్తస్మి న్వ్యాస న్త్రికతరువృతే సఞ్చర న్నద్రిశృఙ్గే
భూయస్సా సౌ కబలితధృతి శ్చిన్తయా క్లాన్తచేతాః
మన్దం వాన్తం మలయమరుతం చైత్ర మిత్రం దదర్శ. ౨

6. శ్లో. గన్తవ్యా నో వసతి రమలో మన్నియోగం వినా తే
కార్యాత్రైవ స్థితి రపి సఖే యావ దేష్యా మ్యహం త్వామ్
తుభ్యం భద్రం భవతు కృతి నే మాత్ర తే ద్వాపరో౽భూ
దిత్యాభాష్య త్రిదివవసతి ర్తాం దివఙ్ప్రోత్పపాత ౬

7. శ్లో. యాతవ్యా తే పునరిహ పురీ కామదత్తాభిధానా
సౌదత్తానాం భువనవిదితా వాసభూమి ర్నృపాణాం
యస్యాం ప్రీత్యా హిమగిరిసుతాపూర్ణ వామార్ధభాగో
నిత్యం దేవ స్త్రిపురవిజయీ విశ్వనన్దాఖ్యయాస్తే. ౭

కావ్యోపసంహారము:—

8. శ్లో. ఆనన్దో త్థా నథ కబలయన్ శీతలా నస్రబిన్దూ
న్నస్తస్మిత్యా సురభిలతనుః స్మేరవక్త్రావనాయాః
తామాపృచ్ఛ్య త్వమ పి విచర స్వేచ్ఛయా దేవలోకాన్
భూయ శ్చాయం జన మనుగృహా ణాత్మసౌభాగ్యలక్ష్మ్యా. ౮

XXXV మేఘదూత :—28. కాళిదాసకవికులగురుకృతము.

సకలదూతకావ్యనిర్మాతలకు నుపజీవ్య మైన కాళిదాసకవిచక్రచూడామణికృత 'మేఘదూత' మన్ని దూతకావ్యములయందుఁ బ్రాచీనతమ మనుట

28 పరోపాఖండమునను, భారతవర్షమున నీకావ్యము బహువారము విద్వద్వతంసులచేఁ బ్రచురింపఁబడెను. ముద్రితపరకృతప్రతులలో నీక్రిందిప్రతులను ముఖ్యములు (i) క. బి. పాఠకసంపాదితప్రతి. ('Oriental Book Supplying, Ageney, Poona. 1916.) (ii) హుల్ట్ష్‌పండితునిప్రతి. (Dr. Hultzsch; 'Royal Asiatic Society,' London, 1911.) (iii) మోరేశ్వరరామచంద్రకాలేపండితుని ప్రతి. (M. R. Kale, B. A., 2nd edition, 1926; Published by P. S. Rege, Esq., at Khanderao Buliding Khota's Wadi, Girgaum, Bombay.) (iv) స్వర్గీయమహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ వేదము వేంకటరాయశాస్త్రి మహోదయులు 1902 లో సర్వోత్కృష్టాంధ్రటీకా వ్యాఖ్యాపదప్రయోజనాన్వితముగఁ గలారత్నాకర ముద్రణాలయమునుండి ప్రచురించినప్రతి, చెన్నపురి. నిఖిలలోకము నానందాబ్ధిమున నోలలాడునటుల గావించిన యీసర్వోత్కృష్ట కావ్యమున

నుస్ఫుటము. కాళిదాసనిర్మిత మగు 'మేఘదూత'మను దివ్యభవనమునిూఁదనే తక్కినదూతకావ్యకవిశిల్పులు వివిధకవిత్వచిత్రముల రచించిరి. మేఘదూతమూలమునఁ గాళిదాసప్రసాదిత మగుకవితాకనకముతోడనే తక్కినదూతకావ్యకవిశిల్పులు తమతమయుజ్ఞానుగుణముగ వివిధము లగుచిత్రవిచిత్రకావ్యాభరణముల రచించిరి. ప్రసన్నకవితాకౌశలముచేతను, భావభాషాసమావేశనైపుణ్యముచేత నీకావ్యరాజము సురభారతీకవితాసామ్రాజ్యమున కధీశ్వరత్వము వహించుచున్న దని ఘంటాఘోషమునఁ జెప్పవచ్చును.

ఒకానొకయక్షుఁడు స్వకార్యాకరణదోషముచే నొకవత్సరము నిజకాంతావిరహ మనుభవించునట్టులు శపింపఁబడి రామగిర్యాశ్రమమునఁ గాలయాపన మొనర్చుచుండెను. ఆషాఢప్రథమదివసమున నీతఁ డతిమాత్రకామాక్రాంతుఁడై చేతనాచేతనజ్ఞానవిహీనుఁడై యలకానగరిలోఁ బ్రియయున్నసమాగమలాభ మెన్నఁ డెన్నఁ డని దివసగణనాతత్పరుడై విరహవేదనం గుందుచున్న తనప్రాణప్రియసవిధమునకు దూతగా వెడలు మని యాచ్ఞాదైన్యమును వహించి మేఘు నభ్యర్థించెను. ఈయితివృత్తబీజమే కాళిదాసునికవితాదోహద

కేఁబడివ్యాఖ్యలు లున్నవని Aufrecht పండితుఁడు "Catalogus Catalogorum" అను "లిఖితగ్రంథప్రకాశిక" లో వ్రాసియున్నాఁడు. అందుఁ గొన్నిమాత్రమే ముద్రింపఁబడి యున్నవి. వల్లభదేవుని వ్యాఖ్య "పాఠక్" ప్రచురించినప్రతిలో ముద్రితము. దక్షిణావర్తనాథుని "ప్రదీపము" అనంతశయనగ్రంథావళిలో స్వర్గీయమహామహోపాధ్యాయ, మహామహోధ్యాపకగణపతిశాస్త్రి మహోదయులచేఁ బ్రచురింపఁబడెను. పూర్ణసరస్వతీకృత "విద్యుల్లత" సర్గత అర్. వి. కృష్ణమాచార్య విద్వద్వర్యునిచే "శ్రీవాణీవిలాసగ్రంథావళి" నెం 15—శ్రీరంగము. 1909, లోఁ బ్రకాశితము. మల్లినాథుని "సంజీవిని" బహువిద్వజ్జనానుమోదముపడసిన దగుటచే ననేకప్రతులలోఁ బ్రకటింపఁబడినది. అందు కే. బి. పాఠక (Prof. K. B. Pathak) పండితుని ప్రతి ప్రశస్తము. "మేఘసందేశ" విమర్శగ్రంథములలో నిటరెంటిని పేర్కొనవలసియున్నది 1. నిశితధిషణాధురంధరుఁడును, ప్రాక్పాండిత్యవల్లభుఁడు నగు "రావుబహదూర్" ప్రొఫెసర్ మాలూరు రంగాచార్యమహోదయుని "మేఘసందేశరసాస్వాదనము" (A critical Appreciation of Kalidasa's Meghasandesa P. 103 A Lecture delivered by Rao Bahadur Prof. M. Rangacharya, M. A., Prof. of Sanskrit and Comparative Philology, Presidency College, Madras. Printed at the Brahmavadin Press,- Madras for the 'Sanskrit Association' of the Presidency College, 5th December 1910) 2. అర్. వి. కృష్ణమాచార్యవర్యుని (M. A.,) "మేఘసందేశవిమర్శనము" (కావ్యవిమర్శగ్రంథావళి) ఈవిమర్శము గీర్వాణభాషలో వ్రాయఁబడియున్నది. శ్రీవాణీవిలాసముద్రాలయము. శ్రీరంగము.

ప్రభావముచే ననవద్యకావ్యకల్పకమై విరాజిల్లెను. జనానుమోదమునడసిన యున్నికావ్యములవలెనే "మేఘదూత"యుం బ్రక్షేపములచేఁ బుష్టినొందినది. వల్లభదేవుని వ్యాఖ్య ననుసరించి హుల్ట్ష్ (Dr. Hultzsch) పండితుఁడు 'మేఘదూత'లోఁ గాళిదాసనిర్మితశ్లోకములు 111 మాత్రమే యని నిర్ధారించెను. కె. బి. పాఠకపండితుఁడు "పార్శ్వాభ్యుదయము" ననుసరించి, కాళిదాసీయశ్లోకములు, 'మేఘదూత'లోనివి, 121 యని నిర్ణయించెను. దక్షిణావర్తనాథుని "ప్రదీపవ్యాఖ్య" వలన నిందలి కాళిదాస శ్లోకములు 110 యనియు, మహామహోపాధ్యాయులును, వ్యాఖ్యాతృసార్వభౌముఁడు నగుమల్లినాథసూరి "సంజీవినీ" వ్యాఖ్యమువలన 118 శ్లోకములనియు, బూర్ణసరస్వతికృత "విద్యుల్లత" వలన 110 శ్లోకములనియుఁ దెలియుచున్నది.

* కాళిదాసునకును నితరకవులకును గలతారతమ్యము "శబ్దమందేమి యర్థమందేమి, రసమందేమి, త్రిభువనవిధాతృఘటనిర్మాతృతారతమ్యము వంటిదే * * * * * * కాళిదాసునికవనము ధ్వనిప్రధానము; బహిరన్తఃస్ఫురద్రసము, కవనమునకెల్ల, అందునం బ్రధానముగా శృంగారకవనమునకు పరవడి. ఇతనికవనము నందనోద్యానముగా నుండిన, ప్రాయికముగా నితరులది సాధారణోద్యానంబుగా నుండును. ఈతను సూక్ష్మముగా సూచించినవిషయములను వానియవాంతరభేదముల నితరకవులు విస్తరింతురు. ఈతని వ్యంగ్యమర్యాదగాఁ జెప్పినవిషయములను ఇతరులు లక్ష్యవాచ్యభంగులం బ్రకటింతురు. ఈయన యుపమాప్రధానుండునుం గదా. "ఉపమాకాళిదాసస్య" అనుసూక్తి సార్వలౌకికము.

"ఉపమైకా శైలూషీ సంప్రాప్తా చిత్రభూమికాభేదాన్
రఞ్జయతి కావ్యరఙ్గే నృత్యన్తీ తద్విదాం చేతః."

...ఉపమా సైవోక్తిభఙ్గీభేదే నానేకాలంకారభావం భజతే...తదిదం చిత్రం విశ్వం బ్రహ్మజ్ఞానాదివోపమాజ్ఞానాత్ జ్ఞాతం భవతీత్యాదౌ నిరూప్యతే నిఖిలభేదసహితా సా' అని "చిత్రమీమాంసా" కారుల యనుశాసనము. కానింబట్టి పరికింపఁ గాళిదాసుఁ డుపమయం దద్వితీయుం డగుట కలంకారమం దెల్ల పట్టివాఁడే. దానంజేసి కవనమాత్రమందే యద్వితీయుఁ డని యేర్పడుచున్నది. ఇతని ప్రతిభావిశేషమునను, అలంకారములచేతను, అనన్యసామాన్యలోకస్వభావవ్యవహారాభిజ్ఞతను, ఇతరకవిరాజలభ్యవస్తుస్వభావవర్ణనలచేక

ను లోకోత్తరార్థాంతరన్యాసాదులచేతను, ఆత్మసంస్కారోత్కర్షను ఉదాత్తవస్తు రచనలచేతను వివేకు లెఱుంగుదురు... * * * * * అమోఘ వర్షమహీనాథునిగురువు జైనమహాకవి జినసేనుఁడు మేఘసందేశము నావేష్టించి "పార్శ్వాభ్యుదయ" మను మహాకావ్యమును రచించినందునను, భవభూతి "(29)మాలతీమాధవము"లో నవమాంకములోఁ గతిపయశ్లోకములలో లఘువుగా "మేఘసందేశము" ననుకరించుటచేతను, బిల్హణకవి "విక్రమాఙ్కదేవచరితము"న XIII సర్గలో వర్షర్తువర్ణనలో కాళిదాస "మేఘసందేశము"ను తద్దయుఁ బరిశీలతలంపునకుం దెచ్చుటచేతను, ఈవలివిద్వాంసులు కలువురు ఇంచుమించుగా మేఘానువాదముగా, అనేకులు వృత్తము నయితము మార్పక "ఉద్ధవసందేశము" "ఉద్ధవదూతము" "హంససం" హంసదూ" "పదాంకదూ" అను గ్రంథములను మేఘప్రకారముననే రచించుటచేతను, మేఘసందేశప్రభావము తెల్లమగుచున్నది. ఈతనిగ్రంథములపై విద్వాంసులచే వ్రాయఁబడిన వ్యాఖ్యల బహుళత్వముచేతఁ గూడ వానియుత్కర్ష తెలియుచున్నది... ....కావ్యములలో "మేఘసందేశము" నకు సాటి రాఁగలవి "సౌందర్యలహరి (శంకరభగవత్పూజ్యపాదనిర్మితము,) "అమరుకము" ఇట్టివి, ఒకటిరెండు దక్క మఱి లేవు. "మేఘసందేశము" లోకములోని శృంగారప్రబన్ధసర్వస్వమునకుఁ బ్రథమమయిన యూటబుగ్గ యనం జెల్లును." (30.)

కాళిదాసుని "మేఘసన్దేశము" కవివృత్తాన్తాత్మక మని (Auto-biographical) కతిపయవిమర్శకచూడామణుల యాశయము. శ్రీయుత పండిత అఖిలచన్ద్రిచటర్జీ మహోదయులు స్వవిరచిత మగు "కాళిదాసకవితాశేముషీవిచారము"న నిట్లువ్రాసియున్నారు.

"According to Dr. Bhan Daji, the argument of the Meghaduta is nothing but a faithful picture of the poet's own feelings caused by separation from his dear wife and home. Dr. Bhan Daji, however, appears to have pushed the analogy too far. Like the Sonnets of Shakespeare, the poem may possibly have some auto-biographical significance, and may be taken 'to express the poet's own feelings in his own person.' In fact although the poet has tried his best to keep his own personality in the back-

29 "కచ్చిత్సౌమ్య"త్యాదిః; దైవాత్పశ్యేర్జగ"తీత్యాది.

30 శ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారి మేఘసందేశపీఠికనుండి ౬—౯ పు.

ground, still he has at times unconsciously betrayed himself in the exuberance of his emotion; and the deep under-current of pathos, which runs through Yaksha's address to the cloud, seems to bear every mark of being the expression of a real sentiment."(31)

'మేఘసందేశ' మను నీకావ్యనామము గూడ విశేషవిషయస్ఫోరకమై విపులవ్యాఖ్యార్హమై విరాజిల్లుచున్నది. కాళీదాసునకు స్వనామమే యీకావ్యనామమును స్ఫురింపఁజేసియుండు నని యఖిలచంద్రచటర్జీపండితుని యభిప్రాయము. ఏలనఁ, 'గాళీ'శబ్దమునకు మేఘమాల(నవాంబుదశ్రేణి)యనునర్థము నిఘంటుసిద్ధము. నైఘంటుకప్రమాణముం జూపెద:—'శ్లో. కాళీ నవాంబుదశ్రేణ్యాం భవానీమాతృభేదయోః' —నానార్థరత్నమాల. II కాం. 407 శ్లో. 84 పు. ఈపదము నీయర్థమునఁ 'గాళీ'దాసుఁడు ప్రయోగించియున్నాఁడనిచటర్జీపండితుఁ డీశ్లోకము నుల్లేఖించెను.

శ్లో. తాసాంచ పశ్చాత్కనకప్రభాణాం 'కాళీ'కపాలాభరణా చకాసే
బలాకినీనీలపయోదరాజీ దూరం పురఃక్షిప్తశతహ్రదేవ.' కుమా VII

కాని యీవిషయములు విమర్శనీయములు. కాళిదాసుని మేఘదూతనామమాలచూడము ధరించిన యీకావ్యము కవివృత్తాంతాత్మకమనియు యక్షుఁడు కాళీదాసుఁడనియుఁ దత్పత్ని కాళీదాసప్రాణప్రియ యనియుఁ దప్పకతోఁచును.

"శ్లో. కాళిదాసగిరాం సారం కాళిదాస స్సరస్వతీ
చతుర్ముఖోఽథవా సాక్షా ద్విదు ర్నాన్యేతు మాదృశః."

అని పదవాక్యప్రమాణపారావారపారీణ, మహామహోపాధ్యాయ, వ్యాఖ్యాతృసార్వభౌమమల్లినాథసూరి కాళిదాసకవితాకౌశలముంగూర్చి వల్కియుండ, 'మాఘే మేఘే గతం వయః' అను తదీయసూక్తి చొప్పున నాతని వయస్సు నెల్ల నాక్రమించిన యీ మేఘసందేశరసాస్వాదనావసరమునఁ గించిజ్జ్ఞపరమాణువు లగునస్మదాదు లేమి వ్రాయవలయునో యెఱుఁగను.

---

31. From Prof. Akhil Chandra Chatterji's (M. A., B. L.,) 'Kalidasa, His Poetry and Mind.' pp. 6—237. Printed by Nrisimha Prasad Bose at the 'Kohinoor Printing Works,' 154, Cornwalli's St., Calcutta and published by S. K. Lahiri & Co., 54, College St., Colcutta. 1910.

కాళిదాసుని 'కున్తలేశ్వరదౌత్యము'ంగూర్చి మున్ముందు వ్రాసెదను. దీనిం గూర్చి "భారతి" [Vol. VII. No. i; జనవరి 1930]లో నేను వ్రాసిన వ్యాసముం జూచునది.

ఆంధ్రీకృత మేఘసందేశములు.

మేఘసందేశాంధ్రీకర్తల నామముల నుదాహరించెద. ప్రకృతము స్ఫురించినవానిలోఁ,(i) గోటికలపూడి వేంకటకృష్ణసోమయాజి, 32. (క్రీ. శ. 1790) కృతాంధ్రీకరణము ప్రాచీనతమము. (ii) స్వర్గత మహామహోపాధ్యాయ కల్లూరి వేంకటరామశాస్త్రిగారు గూడ దీని నాంధ్రీకరించిరి. (iii) వసురాయకవీంద్రులు గూడ దీని (క్రీ. శ. 1884) నాంధ్రీకరించిరి. (iv) కవిరాజు వత్సవాయి నీలాద్రిరాజుగారు కూడ దీనిం దెనిఁగించిరి. (v) లోకనాథకవి యనునాతఁడు గూడఁ దీని నాంధ్రీకరించెను. [పై గ్రంథములలో ii—v వఱకు రాజమహేంద్రవరమునందలి 'గౌతమీగ్రంథాలయము'నఁ గలవు.] ఇంకను (vi) త్రిపురాన సూర్యప్రసాదరాయకవి సీసపద్యాత్మకముగా దీనిం దెనిఁగించె నని విని యున్నాను. (vii) మామిత్రు లగు వఝ్ఝల జగన్నాథకవి (B. A.) గూడ నీనడుమ నీకావ్యము నాంధ్రీకరించె నని వింటిని. (viii) నెల్లూరు 'వేంకటగిరి రాజావారి కళాశాలాంగ్లేయోపన్యాసకు లగు శ్రీ గుఱ్ఱము వేంకటసుబ్బరామయ్యగారు కూడ దీని నాంధ్రీకరించి ప్రచురించినట్టులు "భారతి'లోఁ [7 సం. 2 సం. ఫిబ్రవరి 1930; 347 పు.] జూచియున్నాను. ఇంకను మాస్మృతిపథగతములుగాని యాంధ్రీకృతులు పెక్కులు గల వనియే మా నమ్మకము. వీని నన్నిటిం గూర్చి కాలాంతరమున విపులముగ మనవిచేసికొందును.*

మేఘదూతయందలి శ్లోకరత్నములు రసికనికషోపలమునఁ బరీక్షింపఁబడినవియే గానఁ జూపలేదు.

XXXVI మేఘదూతః—33. మన్త్రివిక్రమనిర్మితము.

XXXVII మేఘదూతసమస్యాలేఖః—34. మేఘవిజయవిరచితము.

ఇతఁడు కావ్యవ్యాకరణన్యాయజ్యోతిష గ్రంథము లనేకములు రచించెను. ఇతని "హైమకౌముది"యే భట్టోజిదీక్షితుని "సిద్ధాంతకౌముది"కి

32 "ఆంధ్రకవులచరిత్రము" III భాగము, 214 పు—1911.

33. "జైనగ్రంథమాల." (జైనశ్వేతాంబరసమితి, బొంబాయి, 332 పు.)

34. 'ఆత్మానందగ్రంథమాల' 24వసంఖ్య; ప్రకాశకుఁడు, వల్లభదాసత్రిభువనదాస గాంధి, జైనాత్మానందసభ, భావనగరము; 1914.

నాదర్శగ్రంథ మని కొందఱు పండితు లభిప్రాయము. (35) "హైమకౌముదీ" రచనము, వి. శ. 1725 (క్రీ. శ. 1669) లోఁ బూర్తియైనది. "మేఘదూతసమస్యాలేఖ"లోఁ గవి తనమతాచార్యుఁ డగువిజయప్రభసూరియొద్దకు మేఘుని దూతగాఁ బంపుట వర్ణితము. ఈ కావ్యము, వి. శ. 1727 (క్రీ. శ. 1671) సంవత్సరమునఁ బూర్తిచేయఁబడెను. ఇది విజయదేవగురుస్తోత్రాత్మకము. (36) కాళిదాసీయ 'మేఘదూత' యందలి తురీయపాదములను సమస్యగాఁ దీసికొని యీకావ్యము రచింపఁబడిన దని తన్నామమే తెలుపుచున్నది. ఈకృతి చమత్కృతి జినసేనుని "పార్శ్వాభ్యుదయము"లోను, బూర్వోల్లిఖితము లగు (XIII) చేతోదూత, (XVI) నేమిదూతలయందును, మున్ముందుదాహరింపఁబోవు 'శీలదూత' యందును జూపఁబడినది.

XXXVIII. *యక్షోల్లాసము:—37. శ్రీశిష్టుకృష్ణమూర్తిశాస్త్రికృతము. 'అభినవకాళిదాసబిరుదసముజ్జ్వలస్ఫూర్తి'యగునీకృష్ణమూర్తికవి వైదికబ్రాహ్మణుఁడు; 'ఆపస్తంబసూత్రుఁడు; వాసిష్ఠగోత్రుఁడు; ఈయనతండ్రి సర్వశాస్త్రి, తల్లి లక్ష్మీదేవి. ఈకవి పీఠికాపురమున క్రీ. శ. 1790—1800 సం॥ ప్రాంతముల నవతరించె నని శ్రీవీరేశలింగముపంతులుగారు వ్రాసియున్నారు. ('ఆంధ్రకవులచరిత్ర' III భా. 229 పు; 1911 క్రీ. శ.) ఆంధ్రగీర్వాణములయందుఁ గూలంకషపైదుష్యము, దీనికి ననురూపముగ జిరజాహ్నవీధురియగుకవితాధార, దీనినిమించిన సంగీతసంపద కృష్ణమూర్తి శాస్త్రిపర్యాయపదము లు. ఈయన క్రీ. శ. 1870 ప్రాంతములఁ గథాశేషుఁ డయ్యెను. సంస్కృతమున నీయన, 1. యక్షోల్లాస మనుకావ్యమును, 2. 'వల్లవీవల్లవోల్లాసము,' 3. 'మదనాభ్యుదయ(38)ము'ను భాణములను, 4 రామాయణకథను జెప్పు'కంకణబంధమును', 5. 'హరికారికల'ను, 6. 'నీలశైలనాథీయము'ను, ఆంధ్రమున, 1. 'సర్వకామదాపరిణయము'ను, 2. వేంకటాచలమాహాత్మ్యమును, 3. వీక్షారణ్యమాహాత్మ్యమును, 4. పంచతంత్రమును, 5. వసుచరిత్రవ్యాఖ్యానమును రచించెను.

---

(35) Dr. Belvelkar's "Systems of Sanskrit Grammar."—P. 79.
(36) 'మేఘదూత సమస్యాలేఖ" V. ప 131 శ్లో.

37. "A Triennial catalogue of Manuscripts" collected for the Madras Oriental M. S. S. Library, during 1913—14, to 1915—'16, Vol. II Part I, Skt. C. Page 2066; R. No. 1466 (b).
38. I bid. Page 2073; R. No. 1467.

యక్షోల్లాసము కాళిదాసమేఘదూతకుఁ బ్రతిధ్వనివంటిది. ఈ కావ్యము సర్గద్వయాత్మకము. విరహవిధురుఁడగు నొకానొకరసికుఁడు తన ప్రాణప్రియకు మేఘునిద్వారమునఁ బ్రణయసందేశము నంపుట యిందలి యితివృత్తము. చెన్నపురప్రాచ్యలిఖితగ్రంథాలయపట్టికనుండి యీ కావ్యశ్లోకముల నుల్లేఖించెద.

• శ్లో. యక్షః స్వైరం విరహవివరం యాచతో వాచమస్య
శ్రావంశ్రావం శ్రమహృతిమతి ర్దైవతో దేశతాత్మా
సానుక్రోశ స్సపది సఘన స్సమ్యగాలోచ్య కార్యం
నిర్యాయాగా న్నిజపథగతో మారుతప్రేరితోऽగాత్.

2 శ్లో. స్వర్గా న్నగ్న క్షణపరిచితభ్రమ్యదీరాగ్రనేమిః
స్థానే స్వర్ణధ్వజయుజి దివివ్యోమయానప్రతానే
సద్యః ప్రోద్యత్స్వనితముఖరో విద్యుదుద్యోతికక్షో
దుర్లక్ష్యోऽభూ దపినిపుణధీ స్సర్గిణాం స్వర్గిణాం సః.

* * * *

3. శ్లో. విన్యస్యాస్య వ్యథచరమరుత్ప్రేర్యమాణోऽర్యమాధ్వ
ప్రత్యాఖ్యానప్రథిమభవనీభూతభూజాగ్రకూటమ్
స్వశ్రీవీక్షాక్షణనిజయిపాన్పద్దన చ్ఛద్దఘాటం
క్రీడక్షేటం పునరపి కృతీప్రాప తం చిత్రకూటమ్.

4. శ్లో. కాలీదత్తాధికతమధియః కాలిదాసస్య వాక్యే
శ్లాఘాపాత్రే సకలవిదుషాం మేఘసన్దేశకావ్యే
కర్తుః స్ఫూర్తే స్సరసవచసః కృష్ణమూర్తే రిహాభూత్
యక్షోల్లాసాహ్వయయుజికృతా వాదిమ స్సర్గ ఏషః.

గద్యము:—ఇతి శ్రీమద్వాసిష్ఠగోత్రస్య శిష్టకులపవిత్రస్య సర్వశాస్త్రిపుత్రస్య సకలకవికులమిత్రస్య శ్రీమదభినవకాలిదాసబిరుదసముజ్జ్వలత్స్ఫూర్తేః కృష్ణమూర్తేః కృతౌ యక్షోల్లాసే మహాకావ్యే ప్రథమస్సర్గః సంపూర్ణః.

ఉపసంహారము:—

5. శ్లో. ఏవం దైవా త్పునరధిగతా మాప్సితార్థాऽపి(థ)పూర్ణాం
పూర్వాపేక్షప్రచురవిభవాభోగినీం భోగలక్ష్మీమ్

పథ్యాపాకం చిరమనుభవన్ యా(వా)నక శ్రీస్తథాసౌ
ప్రాసాదం స్వం సురగిరిసదృ గ్భావమాసాద్య రేజే.

XXXIX. రథాఙ్గదూతః—39. కోరాడ రామచంద్రకవికృత మగు నాంధ్రవచనకావ్యము 'రథాంగదూత' మొకటి కలదు.

XL. * రామసన్దేశము:—40 శ్రీరాజరాజేశ్వరపూజ్యచరణరచితము.

XLI. లక్ష్మీకటాక్షదూతః—41

XLII. వాతదూతః—42 కృష్ణనాథన్యాయపఞ్చాననప్రణీతము. ఈ యుత్తమకావ్యావతంసమున లంకాలంకారభూత యగు జానకి శ్రీరామునియొద్దకు 'వాయువు' ను దూతగాఁ బంపుట వర్ణింపఁబడెను. ఇది శతశ్లోకాత్మకము. కవితామాధురీధురీణం బగు నీకావ్యమువారమునందలి రెండుమూఁడు శ్లోకామృతబిందువులు రసికరసనాతర్పణము నొనర్చుఁ గాక.

1. *శ్లో. సీతా భీతా సుచిరవిరహాద్గచ్ఛతోఽరణ్యభూమిం
భర్తుః సాధ్వీవ్రతమనుసృతా కఞ్చుకట్యా వసన్తీ,
జహ్రే లఙ్కాం ప్రకృతిసుభగా రావణే నాత్మభూమిం
చేతో యస్యాస్త్రసతి నితరాం హారకే నాథతే క్రిమ్. 1

2 శ్లో. త్వద్యాన్యస్మిన్ ప్రణయిని వనే ప్రియ్యదీస్నేహావద్భి
ర్యాథమ్మిల్లే తమరపిగురా నిర్మితే కేశహస్తైః,
నోపైతీష్ట స్రగురచనాం నామ సైనాథ వాల్యామ్
వేణీమేకాం కలయతి సదా శైలవ ద్భాగభూతామ్. 76

టీకానిర్మాణకాలము:—"సప్తాష్టసప్తశుభ్రాంశుప్రమాణే శకహాయనే
ఆషాఢశుక్లః సప్తమ్యాం టీకేయం పూర్ణతాం గతా."

---

39. 'శైవతేఖదూత' పీఠిక. 10 పు.

40. శ్రీకృష్ణముద్రణాలయమున ముద్రింపఁబడి, పరవతిగురురావుగారిచే శ్రీమధ్వసిద్ధాన్త గ్రన్థాలయమునందు, ఉడిపిలోఁ బ్రకటింపఁబడెను. 1917.

41. సంస్కృతసాహిత్యపరిషత్ పత్రిక, VIII సంపుటము, 10 సం॥ 880 పు.

42. కలకత్తాలోని "నూతనవాల్మీకిముద్రణాలయము"న శ్రీకన్దర్పచరణపాలునిచే ముద్రింపఁబడి శ్రీభువనచంద్రబసక్ పండితునిచేఁ బ్రచురింపఁబడెను. 1886 సం॥ 2+8+70 పుటలు. టీకాసహితము.

XLIII విప్రసందేశము 43 :—* మ. మ. యమ్. లక్ష్మణసూరి నిర్మితము. ఈకవికోవిదుని జీవితము సంగ్రహముగ, ఛాయాచిత్రాన్వితముగ భారతి [V సంపుటము, 6 వ సంచిక - 994 వ పుట; జూన్ 1928] లోఁ బ్రచురింపఁబడినది. ఈవిద్వత్కవి తిరునల్వేలిజిల్లాలోని 'పూనల్ వేలి' గ్రామములో క్రీ. శ. 1859 వ సంవత్సరమున నవతరించెను. వీరు 1896 లో, తంజాపూరు కళాశాలయందు గీర్వాణాచార్యులుగ నుండి, తరువాత 1907—20, వఱకు మద్రాసునందలి పచ్చయప్పకళాశాలలోఁ బండితులుగ నుండిరి. వీరు బహుగ్రంథనిర్మాతలు. 1906 లోఁ బ్రకటింపఁబడిన శ్రీభీష్మవిజయ మనువీరిగద్యకావ్యము చివరఁ దన్నిర్మితగ్రంథపట్టిక యొసఁగఁబడినది. అందు నప్పటికిఁ దప్రచితము లగుగ్రంథములు 39 అని యు నందులో 21 ముద్రితము లనియు వ్రాయఁబడినవి. వీరిగ్రంథములలోఁ గొన్ని విదేశభాషలలోనికి ననూదితము లైనవఁట. వీరికి 1911 సం॥ లో 'దర్బార్ సర్టిఫికేట్ ఆఫ్ ఆనర్స్'ను, 1917 లో 'మహామహోపాధ్యాయ' బిరుదము నొసఁగఁబడినవి. వీరిగ్రంథములలో ముఖ్యములైనవానిం బేర్కొనియెద.

i. 'అద్వైతదర్శనగ్రంథావళి' లోని 'మాండూక్యోపనిషత్కారిక.'

ii. 'పద్యకావ్యావళి' లోని 'విప్రసందేశము,' 'మానససందేశము,' 'శ్రీకృష్ణలీలామృత' మను మహాకావ్యము.

iii. 'గద్యకావ్యావళి'లో 'భారతసంగ్రహము,' 'శ్రీభీష్మవిజయము' 'విదురచరితము'

iv. 'వ్యాఖ్యాగ్రంథావళిలో' (a) 'ఆకరము'ను 'అనర్ఘరాఘవ' వ్యాఖ్య.

(b) 'సరళ'యను 'నుత్తరరామచరిత' వ్యాఖ్య.

(c) 'ఉజ్జ్వల'మను 'మహావీరచరిత' వ్యాఖ్య.

(d) 'చూడామణి' యను 'వేణీసంహార' వ్యాఖ్య

(e) 'తత్త్వాలోకము'ను 'బాలరామాయణ' నాటకవ్యాఖ్య

(f) 'పరిమళ' మను (మదననిర్మిత) 'పారిజాతమంజరీ' వ్యాఖ్య

ఈసవీనమల్లినాథుఁడు 1928 సం॥లోఁ గీర్తిశేషుఁడయ్యెను. రుక్మిణి తన్ను గ్రహింపు మని (పరిగ్రహింపు మని) తనహృదయేశ్వరుఁ డగుశ్రీకృష్ణుని సన్నిధికి నొకవృద్ధబ్రాహ్మణుని సందేశహరునిగాఁ బంపుట 'విప్రసందేశము' నందలి

48. తంజావూరు 'పూర్ణచంద్రోదయ' ముద్రాశాలలో ముద్రితము 30 పుటలు; 1906 సం॥

కథాబీజము. ఈకథ భాగవతములోఁ గూడ [10 స్కం. 52 అ.] పభివర్ణింపఁ బడియున్నది. ఈకావ్యము, పూర్వభాగము (53శ్లో) ఉత్తరభాగము (55 శ్లో) అని విభజింపఁబడినది. ఈకావ్య మతిమాత్రకవితాసారభసంపన్నము. ఇందలి శ్లోకములఁ గొన్నిటి నుదాహరించెద. అంబికాపతిరా జనునొకవిమర్శకుఁడు కొలంబోనుండి యీకావ్యముంగూర్చి యిట్టుల వ్రాసియున్నాఁడు.

"In the poem "There are many touches of literary beauty, and the poem from beginning to end, is enlivining and delighting to the mind." (1906)

1. శ్లో. కాన్తారీతీ రసికహృదయగ్రాహి రీతీ యదీయే
తానావాప్సీ న్నృపతితిలకో భీష్మకాఖ్యో విదర్భాన్
ప్రాప్యోదన్వా నివసురతరూన్ కల్పపుత్త్రాన్ ప్రశేఖే
కన్యారత్నం గుణిషు పురుషే పూత్తమే నోపభోగ్యమ్. I. 1.
2. శ్లో. వేద్యో వేదైః శ్రుతిషు కుశలం పశ్యవాం స్తథ్యవాచం
ధర్మత్రాతా విపులచరితం శీలవన్తః సుశీలః
పర్షీయాంసం గురుషు వినతః శాన్తమత్య న్తసౌమ్య
ప్రత్యుత్థాయప్రభురభిముఖ మానదో మానయేత్త్వామ్. II 1.
3. శ్లో. మైత్త్ర్యాద్యాభి శ్చతసృభి రపి ప్రోజ్జ్వలే దీపికాభి
ర్దివ్యాం పూజాం భజతి నవధా భిన్నయా సుష్ఠుభక్త్యా
శ్రద్ధాభద్రాసనపరిగతౌ చారుకల్యాణవేషౌ
చేతోరఙ్గే మమువిహరతాం రుక్మిణీ వాసుదేవౌ. II. 55. *

XLIV శీలదూతః—44 చారిత్రసున్దరగణికృతము.

ఇతఁడు "మహీపాలచరిత్ర," "కుమారపాలమహాకావ్యము," "ఆచారాదర్శము" మొదలగుగ్రంథముల రచించెను. 'శీలదూత'ము దూతకావ్యమని పేరున్నను నిజముగా నిది దూతకావ్యము కాదు, పలన, నిందు దూతప్రసక్తియే లేదు. ఇందు 131 శ్లోకములు గలవు. అందు మొదటి 125 శ్లోకములలోని తురీయపాదములు కాళిదాసీయ 'మేఘసందేశ తురీయపాదములు నొకటియే. ఈసమస్యాపూరణము చేతనే యీకావ్యమునకు దూతకావ్యమను పేరువచ్చియుండును. ఈకృతిచమత్కృతి పూర్వోల్లిఖితములగు జినసేనుని

44. "శ్రీయశోవిజయజైనగ్రంథమాల" 14 సం; ధర్మాభ్యుదయముద్రణాలయము కాశీ; వీరసంవత్సరము 2439 (క్రీ. శ. 1915)

'పార్శ్వాభ్యుదయము' నందును, 'చేతోదూత' (xiii) యందును, విక్రమకవికృత 'నేమిదూత' యందును, (xvi) మేఘవిజయుని 'మేఘదూతసమస్యాలేఖ' యందును జూపఁబడినది. స్థూలభద్రుఁ డనునొక జైనమహారాజకుమారుఁడు, పితురనంతర మైహికచిన్తాత్యాగ మొనర్చి, భద్రబాహు వనునొక జైనమహర్షియొక్క యంతేవాసి యగుట గుర్వనుసార మాతఁడు నిజనగరమునకు వెడలుట, యాతని సంసారచింతాసక్తునిగను బరమార్థచింతావిముఖునిగను జేయఁ బ్రయత్నించిన యాతనిరాణి యుపకోశాదేవియొక్క నయుక్తికము లగు ప్రలోభవాక్యముల కితఁ డతీతుఁడై నిశ్చలముగ నుండుట, తుదకుఁ దననిష్కళంకచరిత్రప్రభావముచే నాతఁ డామెను గూడ సన్న్యాసినిగా నొనరించుటయు నిందలి కథ. 'శీలదూత' ఘూర్జరదేశములోని ఖాభాంతపుర (Khabhant) ప్రభుప్రోత్సాహమున, వి. శ. 1487 (క్రీ. శ. 1431) వ సంవత్సరమున రచింపఁబడెను. 45.

XLV శుకదూత:—46 యాదవచంద్రవిద్యారత్నరచితము. ఈకావ్యము శా. శ. 1786 లో రచింపఁబడెను.

XLVI శుకసందేశము:—47 లక్ష్మీదాసవిరచితము.

ఒకానొకరసికుఁడు స్వప్నములో నతివియోగముం జెంది యామెయొద్దకు నొకశుకము (చిలుక)ను దూతగాఁ బంపుట యిట వర్ణింపఁబడియెను. రామేశ్వరమునకు గుణపురమునకు [ఈగుణపురము 'క్రంగనూరు' Cranganore గ్రామమున కనతిదూరమున నున్న త్రిక్కణపుర (Trikkanapuram) మని తోఁచెడిని.] మధ్యమున నున్నదేశవర్ణన మనేకభూగోళవిషయోద్యోతకముగ నున్నది. ఈకావ్యమునఁ బూర్వసందేశము (74 శ్లో) ఉత్తరసందేశము (89 శ్లో) అని రెండుభాగములు గలవు.

* చెన్నపురప్రాచ్యలిఖితగ్రంథాలయపట్టికలో (45) నీకావ్యము ద్వాదశప్రకరణాత్మక మనియు నందు మొదటిమూఁడుప్రకరణములును బూర్వసందేశమనియు, దక్షిణలోకస్మృతిప్రకరణములు నుత్తరసందేశ మనియు వ్రాయఁబడి

45 శీలదూత, 181 శ్లో.

46. Published from the Ryot's Friend Press by Brajanath Dutt.

47. J. R. A. S. 1884 pp. 404—448.

(45.) D. C. S. M. S. S. Vol. XX Kavyas; Page 7964; R. No. 11900.

యున్నది. మఱియు మానవేదప్రభునిర్మిత మగు "విలాసిని" యను వ్యాఖ్య కూడఁ గలదనియు, నీవ్యాఖ్యాత బహుశః "కాలికట్టు" ప్రభువై యుండనోపు ననియు వ్రాయఁబడెను. లక్ష్మీదాసుఁ డని యీకవికి నామాంతర మని తెలియుచున్నది. 'భండార్కర్ ప్రాచ్యపరిశోధక'పత్త్రిక (46) లో నుండి ప్రకృతములగు వాక్యముల నుదాహరించెద.

Saktibhadra does not seem to be the real name of the author. Either it is a pseudonymn, as in the case of Lakshmidasa, the author of the 'Sukasandesam,' who, it is now more or less known, was a member of the Karingampalli Namputiri illom (house) in the Cochin State.

1. "శ్లో. లక్ష్మ్యారిక్తే శరది శశినః సౌధశృఙ్గైకదేశాశ్చిత్
ప్రేమ్ణాయాతో సహవిహరతోః పేశలాభిః కలాభిః
ద్వారాన్వ(నే)షః క్వను పరిణతే ర్దూరనీతః ప్రతస్యాః
శ్రాంతః స్వప్నే శుకమితి గిరా శ్రావ్యయా సన్దిదేశ.

2. శ్లో. ఆయాత్యస్తం వి[ర]హిషు నిజం తాప మాసాద్యమానా
పూర్ణోల్లాసం ప్రవిశగుణకామూహశాలీ విశాలామ్
అగ్రామ్యాఽక్యూరణహసితాలాపలీలావిశేషై
ర్మానోద్రేకం మనసిగుణితం కుర్వతీ మంగదాసే.

ఉపసంహారము:—

3. శ్లో. మూలేమూలే ముకులితధృతి ర్మూర్ఛనా మభ్యుపైతి
మధ్యేపాలం ఘటితకల[య]త్యేవ వామం హి దైవమ్
కల్లోలిన్యః కలుషకలుషం కుర్వతే మానసం మే
ప్రాణ త్రాణే శ్వరి సవిరహే సహ్యహం ధారయామి."*

XLVII శుకసందేశము:—47. కరింగిపల్లి నంబూద్రి నిర్మితము.

XLVIII శుకసందేశము:—48. రంగాచార్యరచితము. మయూరసందేశకారుఁడు నితఁడు నొకఁడో భిన్నులో తెలియుటలేదు.

(46.) "Annals of the Bhandarkar Oriental Research Institute"— Poona. Vol. VIII. No. 4; pp. 431—32—1927.

47. "List of Sanskrit Manuscripts in the Private Libraries of Southern India." Oppert. No. 2721; 6241.

48. "Catalogue of Sanskrit Mss. in Mysore and Coorg." Rice. No. 2250.

XLIX *శుకసందేశము:— 49. మహాదేవకవి. 'తంజాపూరుమహారాష్ట్ర— మరాఠా— రాజచరితము'నుండి ప్రకృతము లగువాక్యముల ననువదించెదను.

'సిద్ధాన్తసిద్ధాంజన' మను వేదాంత గ్రంథమునకు 'రత్నతూలికా' వ్యాఖ్యానమును రచించిన భాస్కరదీక్షితుఁడు 'జీవనంద విద్యాపరిణయ' నాటకముల రచించి తనపోషకుఁ డగునానందరాయమఖికి నారోపించిన వేదకవియు, 'శుకసందేశాద్భుతదర్పణము'లను కావ్యనాటకముల రచించిన మహాదేవ కవియు (క్రీ. శ. 17 వ శతాబ్ది), శ్రీధర వేంకటేశకవియు, 'శృంగారమంజరీ షాహాజీయ' రచనమునకు, షాహాజీనభాలంకారభూతు లగునవరత్నములచేఁ బ్రశస్తిఁగన్న పెరియప్పకవిమొద లగుకవికోవిదులు తిరవళ్ళిల్లూరున రాజనస్థారముంబడసిన తేజఃపుంజములు.

L శుకసందేశము*:—కవి, దేవులపల్లి నరసింహశాస్త్రిగారు-తూర్పు గోదావరిమండలములోని మండపేట గ్రామములో నివసించుచున్నారు. ఈక్రిందివిషయము శ్రీకొత్తపల్లి సూర్యరావుగారివలనఁ దెలిసినది. శుకసందేశము రెండుసర్గలు. 179 శ్లోకములు. కథ:- సింహాచలమునుండి యొక రాజపత్ని చెన్నపురికోర్టులో నున్న న్యాయవాదికడకుఁ జిలుకను బంపుట. మచ్చుశ్లోకములు.

కాచి త్స్రోచాతరుసుషచిరే సింహశైలస్యకూటే
ప్రాజ్ఞా రాజ్ఞీ వసతివికరో ద్దూరదేశప్రచారమ్
రూపాజీవారచితకుటిలద్యూతపీతస్వరాజ్యం
కాంతం చింతాకలుషహృదయా చింతయంతీ నితాంతమ్. 1.1

శైలే లీలావరమృగపతేః కుత్రచిత్రసాసా
పాంసుక్రీడాప్రవణవయసం పుత్రమంకే వహంతీ
తత్తన్మాయావచనరచనోపక్రమైః ఖేలయంతీ
కీరం స్వైరం స్వయ ముపగతం రాజపత్నీ దదర్శ. 12

49. "The Maratha Rajas of Tanjore" by Prof. K. Subramanian, M.A., of the Maharaja's College, Vizianagaram. 1928; 4 Chapters P. 32.

తత్రైవ *ప్రాగ్జలనిధితటప్రాంతభాగా యపాధ్య
భ్రామ్యద్ధామ్యాశకటకటలీతుఙ్గసంస్థానకూటః
తంత్రీవార్తానదనసదఃస్తోమవిశ్రామసీమే
తత్తద్యన్త్రాకలననిలయా దృష్టిరస్మాక విభాంతి. 1.38
ఘీంకారోద్యన్మదకరిఘటాకీర్ణ భీతిప్రదాత్రీ
స్ఫూర్జద్గర్జానినదకలితా నీలకాదమ్బినీ వా
హ్రాద్యైర్వాద్యై రసుగతవతీ జంగమా సౌధమాలా
కిం చేత్యుచ్చై ర్జవనశకటో దృశ్యతే దూరతో హి.

LI సిద్ధదూత:—50. అవధూతరామరచితము.

LII సుభగసందేశము:—51. నారాయణనిర్మితము.

ఇందు 180 శ్లోకములు గలవు. సుభగుఁ డనఁగా స్నాతకుఁడైన సందేశహారుఁడు(?). ఇతఁడు కన్యాకుమార్యగ్రము (Cape Comorin)నుండి వృషపురీ పాణ్డ్యపురములకుఁ బంపఁబడుట యందలి యితివృత్తము.

LIII. హంసదూత:—52 శ్రీరూపగోస్వామికృతము (53) ఈతని పరిపూతజీవనముచే 16 వ శతాబ్దము ధన్యమయ్యెను. (చూ III ఉద్ధవసన్దేశము.) మథురానగరమున (54) నున్న శ్రీకృష్ణుని సన్నిధికి బృందారణ్యమునందలి

* ఈస్టుకోస్టురైల్వే.

50. "Report of a Search for Skt. MSS." A. V. Kathavate No. 596.

51. J. R. A. S. 1884, p. 449.

52. (i) Haeberlin's "Sanskrit Anthology" pp. 323 ff.

ii. హరిచన్ద్రహీరచన్ద్రుని "కావ్యకలాపము," బొంబాయి, 1864. 85 వ పుటనుండి.

iii. భువనచంద్రబసక్ సంపాదిత "కావ్యసంగ్రహము II భా. 169 వ పుటనుండి; కలకత్తా; 1874.

iv. శ్రీమత్పండితజీవానన్దవిద్యాసాగర భట్టాచార్య సంపాదిత "కావ్యసంగ్రహము" I భాగము 441—507 పు.

v. మఱియుఁ బ్రత్యేకముగా బంగాళాక్షరములతో, వంగభాషానువాదాన్వితముగ 'వసుమతీస్టీమురుద్రాణాలయము'న ముద్రితము. (Basumati Steam Machine Press, Calcutta.)

(53) కొన్ని వ్రాఁతప్రతులలోని కావ్యము రూపగోస్వామిభాగినేయుఁ డగు జీవగోస్వామికి నారోపింపఁబడినది. (cf. 'Descriptive catalogue of Sanskrit Manuscripts in the Govt. Skt. College' M. S. No. 162.)

(54.) మహామహోపాధ్యాయ, విద్యావాచస్పతి ప్రొఫెసర్, యస్. కుప్పుస్వామిశాస్త్రి.

గోపికలు హంసను దూతగాఁ బంపుట యీకావ్యకథాబీజము. ఇది శిఖరిణీ వృత్తాత్మకము. శ్లోకసంఖ్య ముద్రితప్రతులయందును, లిఖితప్రతులయందుఁ గూడ వ్యత్యాసముగాఁ గానవచ్చుచున్నది. ఈకావ్యమున జీవానన్దుని 'కావ్యసంగ్రహము'ం బట్టి 142 శ్లోకములు.

1. శ్లో. దుకూలం బిభ్రాణో దలితహరితాలద్యుతిహరం
జవాపుష్పశ్రేణీరుచిరుచిరపాదామ్బుజతలః
తమాలశ్యామాఙ్గో దరహసితలీలాఞ్చితముఖః
పరానన్దాభోగః స్ఫురతు హృది మేఽపి పురుషః

2. శ్లో. మిలద్భృఙ్గీహంసీరమణవనమాలాం ప్రథమతో
ముదా క్షేమం పృచ్ఛన్నిదమనుపమారేఖా మమువచః
చిరం కంసారాతే రురసి సహవాసప్రణయినీ
కిమేవా మేణాక్షీం గుణవతి విసస్మార భవతి. 116

3. శ్లో. రసావామాధారై రచరిచితదోషః సహృదయై
స్మరారాతిక్రీడానిబిడఘటనాయూతసహితః
ప్రబన్ధోఽయం బన్ధో రఖిలజగతాం తవ్యసరసాం
ప్రభోరస్తః సాన్ద్రాం ప్రముదలహరీం కల్పయతు 142

హీరచంద్ సంపాదిత "కావ్యకలాపము"ం బట్టి 143 శ్లోకములు. వసుమతీముద్రణాలయప్రతిం బట్టి 101, శ్లో. సంస్కృతకళాశాలలోని లిఖితప్రతిం బట్టి 181 శ్లోకములు నున్నట్లు తెలియుచున్నది.

LIV. హంససన్దేశము:—55 కవితార్కికసింహ వేదాన్తదేశికకృతము. (56) వీరు సర్వతంత్రస్వతంత్రులు; నిరంకుశకవిశోభితులు. వీరికి వేదాంతాచార్యులనియు, వేంకటేశకవియనియు నామాంతరములు. క్రీస్తుశకము 13 వ శతాబ్దిలో నుత్తరార్ధమున, 14 వ శతాబ్దిలోఁ బూర్వార్ధమున విలసిల్లియుండిరి. వివిధ

---

55. i. మైసూరు రాజకీయప్రాచ్యగ్రంథాలయమునుండి వ్యాఖ్యానసాథముగఁ బ్రకటితము. (ii) శ్రీమదభయవేదాన్తప్రవర్తకులును వాత్స్యవంశావతంసులును మహామహోపాధ్యాయులు నగు శ్రీవడామూరు శ్రీరంగరాజాచార్యులవారి 'ప్రకాశ'ాఖ్యవ్యాఖ్యాన్వితముగ, సాంస్కృటీక, ఆంగ్లటీక, ఆంగ్లపద్యానువాదసహితముగ స్వర్ణకవిద్యావినోది పనపాక్కం అనందా(అనంతా)చార్యులవారిచే, హైకమిస్త్ ముద్రాలయము—(చెన్నపురి) నముద్రింపఁబడి ప్రకటింపఁబడెను. ఆగష్టు 1908. (iii) వ్యాఖ్యాన్వితముగ నాంధ్రాక్షరములలో వావిళ్ళవారిచేఁ బ్రకటింపఁబడిన ప్రతి.

(56.) వీరిజీవితచరిత్రమునకుఁ దద్గ్రంథావళివిమర్శనమునకు నీక్రిందియాంగ్లగ్రంథములు ముఖ్యముగఁ జూచునది., మున్ముందుఁ దద్విమర్శక మగు విపులగ్రంథముఁ బ్రకటింపఁగలను.

విషయముల వీరురచించిన గ్రంథములు పరశ్శతములు. అందు 122 ముఖ్యములు. అవి వివిధవిషయాత్మకములగు నద్వితీయగ్రంథరాజములు. ఇందుఁ గొన్ని యతి విపులముగా నున్నవి. ఉపలబ్ధములగు వీరి గ్రంథములలో 32 స్తోత్రములు; 8 కావ్యములు; 24 శాస్త్రీయవిషయములు; 38 మతవిషయకములు (Theological works;) ఈ సంస్కృతగ్రంథములు గాక వీరు ద్రావిడమున 24 గ్రంథములు నిర్మించిరి. (చూ. 'హంససందేశ' పీఠిక VI పుట మైసూరు ప్రతి.) వీరు బహుభాషానిష్ణాతులు; సామాన్యముగా నిన్నియుద్గ్రంథముల రచించినవారు బహు విరళముగా నుందురు. అప్పయదీక్షితులవంటి పండితమత్తదంతావళము వేదాంతదేశికుల "యాదవాభ్యుదయము"నకు వ్యాఖ్యవ్రాయుచుఁ గొన్ని యెడలఁ గవిహృదయము గానక "పిళ్ళైః కవిరహం విద్వాన్" ('పిళ్ళై' యనఁ 'దూప్పిల్ పిళ్ళై' యను నామాంతరముగల వేదాంతదేశికులు) అని యనియుండ, వేదాంతదేశిక కవితాసాగరగాంభీర్యమును గూర్చి కించిజ్జ్ఞపరమాణువులగు నస్మాదృశులు చెప్పవలసిన దేమున్నది? వీరి గ్రంథరాజములలో నొంటిరెంటిం బేర్కొనెద; (i) యాదవాభ్యుదయము, (ii) సుభాషితనీవి, (iii) సంకల్పసూర్యోదయము, (iv) శతదూషణి, (v) పాదుకాసహస్రము, (vi) దశదీపకనిఘంటువు (ఆర్షముద్రణాలయమునను ముద్రితము; విశాఖపట్టణము.)

'హంససందేశము'న లంకాద్వీపమున నున్న జానకియొద్దకు శ్రీరాముఁడు హంసను దూతనుగాఁ బంపుట యభివర్ణింపఁబడియున్నది. I ఆశ్వాసమున 60 శ్లోకములును, II ఆశ్వాసమున 50 శ్లోకములును గలవు. వీరికవిత్వమునఁ గొన్నియెడలఁ గాళిదాసమేఘదూతకంటె సొబఁగులు చూపట్టెడిని.

"i. Journal of the Bombay Branch of the Royal Asiatic Society', 1915—16. (Vol. XXIV, No. 2) 'The Life & Times of Sri Vedanta Desika' by V. Rangachari, M. A., P. 277—312.

ii. "Vedanta Dasika, His Life and Leterary Writings" by Pandit M. K. Tatacharya, B. A., Published by T. S. Ramaswami Aiyangar, Talugu Pandit, B. S. School, Kuppam. 1922.

iii. Preface in 35 pages to the 'Hamsasandesa' printed in the Vaijayanti Press.

iv. Preface to Vols. I and III of 'Yadavabhyudaya' of Vedanta Desika, Vani Vilas Press, Srirangam.

v. Preface to Vedanta Desika's "Subhashita Nivi" (Vani Vilas Press.)

జనపదవధూవర్ణనమునఁ గాళిదాసుఁడు "భ్రూవిలాసానభిజ్ఞైః" (1 స 16) అనివర్ణింప, వేదాంతదేశికులు "అభ్రూభంగే వ్యధికరుచిరైః" (సుభగైః) (1 స. 19) అని దానికి మెఱుఁగు పెట్టియున్నారు. కాళిదాసుఁడు "కాన్తోదన్తః సుహృదుపనతః సంగమాత్కించిదూనః" అని యనఁగా 'కిం నస్త్రీణాం జనయతి ముదం కాంతవార్తాగమోఽపి? II. 30 అని యు వేదాన్తదేశికులు "కాన్తాశ్లేషాదధికసుభగః కామినాం దూతలాభః (1-4) అని చమత్కరించియున్నారు.

వేదాన్తదేశికులు ప్రాథకవికోవిదచూడామణులైనను సార్వలౌకికసారస్వతదృష్టిం బరిశీలించినచో వీరికవిత యితివృత్తవైశిష్ట్యమునఁ గాని, రచనావిధానమునఁగాని కవ్యకక్ష్యోద్యోతకము కాఁజాల దని యానందాచార్యులవారి యభిమతము.

కాళిదాసుని 'మేఘసందేశము'కంటె వేదాంతదేశికుల 'హంససందేశము'విశిష్ట మని యానందాచార్యవారిట్లువ్రాసియున్నారు.

"Hamsasandesa is a short poem closely following Meghaduta in plan and method; the author perhaps surpassing his model both in the choice of the subject and in the machinery of the poem: for to the vague story of a Yaksha, he presents to us the story of Sri Rama, and as against the improbability of making a cloud a love-messenger, he introduces a bird that has life and sensibility. The poet is fully concious of his own advantage when he says.

'విశ్లేషేణ క్షుభితమనసాం మేఘశైలద్రుమాదా
యాఞ్చాదైన్యం భవతి కిముత వ్యాపి సంవేదనార్హే.'

Anandachary,s Intro.

ఇతివృత్తప్రాశస్త్యముం బట్టి కావ్యరచనావిధానమునకు నతిలోకాత్స్యమావహిల్లును. కావ్యరచయిత, యనిపుణధిషణుఁడైనప్పటికి వస్తువైశిష్ట్యము రచనాప్రాశస్త్యమున కత్యంతముఁ దోడ్పడును. ప్రకృత 'హంససందేశము' నందలి యితివృత్తమా, శ్రీరామచంద్ర కథానుధారసపరిషిక్తము; తత్ప్రణేతయో, ప్రసన్నచూడామణియు, నిరంకుశకవికోవిదులు నప్రతిమప్రతిభాభానులు నగు వేదాంతదేశికులు. ఇట్టులు ప్రతిపాద్యవస్తువైశిష్ట్యము వక్తృవైశిష్ట్యములతోఁ గూడిన 'హంససందేశ' ప్రాశస్త్యముం గూర్చి చెప్పవలెనా?

ఈకావ్యమునఁ బదమునందుఁ గాని, రసము నందుఁ గాని యనౌచిత్యము మందున కైనను గానరాదు. మానవజీవితము కవితయందుఁ బ్రతిబింబింపవలెననియుఁ, గవిత మానవజీవితవిమర్శాత్మకముగా నుండవలె ననియు నను నిట్టి పాశ్చాత్యవిమర్శవిధానముం బట్టి సమాలోచనముం జేయుచో హంససందేశమునఁ దల్లక్షణలోపము గానఁబడియెడిని. కాని ప్రాచ్యవిమర్శసూత్రములం బట్టి పరిశీలించినచో నీకావ్యము సంస్కృతసారస్వతమున నత్యున్నతపదము నలంకరించుననుటకు సందియము లేదు. ప్రతిశ్లోకము ననర్ఘరత్నము; కావ్యమంతయు లోకోత్తరరత్నావళి.*

1. శ్లో. వంశే జాత స్సవితు రనఘే మానయ న్నాత్మసత్త్వం
దేవః శ్రీమా న్జనకతనయాన్వేషణే జాగరూకః
ప్రత్యాయాతే పవనతనయే నిశ్చితార్థ స్సకామీ
కల్పాకారాం కథమపి నిశా మావిభాతం విషేహే. I స. 1 శ్లో.

4. శ్లో. సామే దృష్టి శ్శఫరనయనా సన్నతభ్రూస్సుకేశీ
తన్వీతఙ్గ స్తనభరనతా తప్తజాంబూనదాభా
బాలా యుష్మ త్ప్రతిమగమనా వేదిమధ్యా వరాంగీ
శృంగారాఖ్యం నిధిమధిగతా శ్రేయసీ దేవతేవ. II స. 10 శ్లో.

5. శ్లో. విద్యాశిల్పప్రగుణమనసా వేంకటేశేన క్లుప్తం
చింతాశాణోల్లిఖితమనకృ త్ప్రేచ్ఛయసాం ప్రాప్తిహేతుం
సీతాహంసవ్యతికరసఖం రామసందేశరత్నం
పశ్యం త్వంత శ్శ్రవణమసుఖం చక్షుషజ్జీవ్యసంతః." II. 50.

LV. *హంససందేశము:—57. (ప్రాకృతభాషాష్టకము.):-వారణాసిధర్మసూరి. (58) ఈవిద్వత్కవి షడ్దర్శనీపారదృశ్వుఁడు; మహామహోపాధ్యాయబిరుదాభిరాముఁడు; ఆలంకారికచూడామణి; శ్రీరామచంద్రచరణసారసచంచరీకుఁడు. ఇతఁడు నరాంకితముగఁ బ్రతాపరుద్రీయమును రచించిన విద్యానాథమహాకవిని నిరసించి, శ్రీరామచంద్రయశోఘనసారసురభీకృత మగు i. 'సాహిత్యరత్నా

57. ధర్మసూరినిర్మిత "సాహిత్యరత్నాకరో"ద్ధృతము.

(58.) ధర్మసూరిని,దన్నిర్మితగ్రంథములం గూర్చి, ఈ సంవత్సరాంధ్రపత్త్రిక) లా సంవత్సరాది సంచికలోని శ్రీగంగరాజు సోమేశ్వరశాస్త్రిగారి "సాహిత్యరత్నాకర"మను వ్యాసము, "ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక" [XVII సం. 6 సంచిక] లోని మదీయ "సాహిత్యరత్నాకర-నామసర" విమర్శ వ్యాసమును జూచునది.

కరమైన(59)నలంకారగ్రంథమును రచించి ధన్యుఁడయ్యెను. ఇతని గ్రంథములలో ii. 'నరకాసురవిజయవ్యాయోగము' ముద్రింపఁబడెను. iii. బాలభాగవతము (కావ్యము) iv. కంసవధ. v. కృష్ణాస్తుతి. vi. రవిశతకము. vii. హంససందేశము. ఈగ్రంథము లైదును గాలగర్భమున నంతరించినవి. కాని వీనియందలి శ్లోకములు గొన్ని 'సాహిత్యరత్నాకరమున నుదాహరింపఁబడినవి. 'హంససందేశము' నుండి యొక్క శ్లోకము మాత్ర ముదాహరింపఁబడెను.

"జాగరో యథావా, మమైవ ప్రాకృతవిరచితే హంససందేశే."

శ్లో. జాఅం సీఅణఅణజుఅళం లోహిఅం జాఅరాఅ
కిం వా తమ్మం మఅణదహణజ్జాళజాలాహిదావా
చిత్తారద్ధేసురఅవిహవే చుంబణాణం పవే
రత్తం కిం వా రహుకఇముహే పీడిఆరాఅజోఆ.

ఛాయ:-శ్లో. జాతం సీతానయనయుగలం లోహితం జాగరాద్వా
కింవా తామ్రం మదనదహనజ్వాలజ్వాలాభితాపాత్
చిత్తారబ్ధే సురతవిభవే చుంబనానాం ప్రభేదే
కింవా రక్తం రఘుపతిముఖే పీటికారాగయోగాత్.

[X రసతరంగము. 16 శ్లో. 346 పు. తెలుఁగు ప్రతి; 353 పు. బమ్మాలోఁ బ్రకటితమైన నాగరీప్రతి.]*

LVI హంససందేశము:—60. భట్టవామనకృతము.

కప్తుఁ డగునొకయక్షుఁడు తనప్రియురాలియొద్దకు హంసను దూతగాఁ బంపుటయిందలియితివృత్తము. ఇది కాళిదాసమేఘసందేశమునకుఁ బ్రతిబింబము.

*ఈహంససందేశప్రణేత గద్యకవిసార్వభౌమఁ డగువామనభట్టబాణుఁ డనియు, నీక్రిందివి తత్ప్రణీతకృతు లనియు 'శృంగారశ్రీనాథము' న శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు (78-79 పు.) వ్రాసియుండిరి.

i. వేమభూపాలచరిత మనునాఖ్యాయిక.
ii. రఘునాథాభ్యుదయము. [కావ్యము]
iii. నలాభ్యుదయము.

---

59. సరస్వతి తిరువేంగడాచార్యులవారిచేఁ, జెన్నపురి సరస్వతీనిలయముద్రాక్షరశాలలో ముద్రితము. 1871.

60. "D. C. S. MSS." Volume XX. R. No. 11912. Page 7972,

iv. శబ్దరత్నాకరము. } నిఘంటువులు.
v. శబ్దచంద్రిక. }
vi. పార్వతీపరిణయము. } రూపకములు.
vii. శృంగారభూషణము. }
viii. హంససందేశము : ఖండకావ్యము.

నలాభ్యుదయగద్యము "ఇతి వామనభట్టబాణకృతౌ నలాభ్యుదయే" అనియున్నది. హంససందేశమునందలి గద్యము "ఇతి శ్రీభట్టవామనస్యకృతిః పూర్వో హంససందేశః సమాప్తః" అనియున్నది. 'శృంగారశ్రీనాథము'న వామనభట్టబాణ భట్టవామనుల మైక్యముగాని భిన్నత్వముగాని చర్చింపఁబడ దయ్యె. చర్చించినతరువాతఁగాని వీరు భిన్నులా, కాదా యనుప్రశ్నము సమాధేయము కాఁజాలదు. హంససందేశకావ్యరత్నమునందలి కొన్నిపద్యములఁ బ్రదర్శించెద:—కావ్యారంభము:—

1. శ్లో. సోఽహం యక్షో నియతవసతిః సౌమ్య కైలాసశైలే
నామ్నా దక్షో నలినవయనా సాచ కన్దర్పలేఖా
ఆజ్ఞాభఙ్గా త్కుపితమనసా దత్తశాపోఽస్మి రాజ్ఞా
కామీ వర్షం కమపి వనితా విప్రయుక్తో వసేతి.

2. శ్లో. కాలే నస్యా న్నియతమియతా సాపునః కాతరాక్షీ
మ్లానచ్ఛాయా వనగజకరోత్కద్రుతా వల్లరీవ
ప్రత్యాశ్వస్తాం విరచయ సఖే తాం వచోభి ర్మదీయైః
ధారై[రా]సారై రివ జలధరశ్చాతకీం తప్యమానామ్.

4. శ్లో. పూర్వం వాచాకలమధురయా శశ్వదామన్త్ర్య బంధూన్
పాథేయంచ ప్రకృతిమృదులం కల్పయిత్వా మృణాలీమ్
ధ్యాత్వా హంసం తవకులగురుం(తం)వినిశ్చ్యపవాహ్యాం
శైలాదస్మా ద్గగనపదవీ ముచ్చరైః రజ్జిహీథాః.

కావ్యోపసంహారము :—

5. శ్లో. సేయం దీర్ఘా విరహరజనీ హన్త కించిద్విభాగా
శాపస్యాంతః సపదిభవితా వాసరైః కైశ్చిదేవ
మాసా వేతా(గమయ)వదను ప్రాశ్య మోహ్యావహేతాన్
భోగాన్ స్పష్టాన్ రజఃసుపరం ప్రాథచంద్రాతపాసు.

ధా తు మా ల.

ఈయాంధ్రధాతుమాలకు మూల మగువ్రాఁతకాగితపుఁబ్రతి శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటుకార్యాలయమునఁ గల చిన్నయసూరిగారి లిఖితగ్రంథసముదయములో దొరకినది. ఇది చిన్నయసూరికృత మగునో కాదో సిద్ధాంతము చేయుటకుఁ దగిన ప్రబలాధారములు దొరకలేదు. మేమువినినంతవట్టుకు సూరిగారిచే రచియింపఁబడిన వీక్రింది గ్రంథములై యున్నవి.

1. ఆంధ్రశబ్దశాసనము.
2 ఇంగ్లీషు లాచట్టముల భాషాంతరీకరణము.
3. చాటుపద్యములు.
4. రాణిగారిపట్టాభిషేకమునకు రచించినపద్యములు.
5. సంస్కృతబాలబోధ.
6. సంస్కృతసూత్రాంధ్రవ్యాకరణము (చిన్నయసూరీయము.)
7. ఆంధ్రశబ్దచింతామణివ్యాఖ్య.
8. బాలవ్యాకరణము.
9. నీతిచంద్రిక.
10. శబ్దలక్షణసంగ్రహము.
11. అక్షరగుచ్ఛము.
12. పద్యాంధ్రవ్యాకరణము.
13. విభక్తిబోధిని.
14. అకారాదినిఘంటువు.
15. విశ్వనిఘంటువు.
16. సుజనరంజనీపత్రిక.
17. ఆదిపర్వవచనము.
18. పచ్చయప్పగారిపైఁబద్యములు.

ఈగ్రంథమందు గ్రామ్యరూపములు పెక్కులు కానఁబడుచున్నవి దీనినిబట్టి యిది చిన్నయసూరికృతము కాదేమో యనిసంశయించుట కవకాశము గలదు. ఎట్లయినను తెనుఁగులో ధాతుపాఠ మింతవఱకు లేదు కావున దీనిని బ్రకటించితిమి. ఇందలిగుణదోషములు విచారించుభారము పండితులదియై యున్నది.

దీనిపై విద్వాన్ కత్తి సాంబమూర్తి శాస్త్రిగారి యభిప్రాయము వెనుకవైపునఁ బ్రకటింపఁబడినది. ప. ఆ.

శ్రీసరస్వతీవరదేవతాయైనమః.

ధాతుమాల-పీఠిక.

ఈయాంధ్రధాతుమాలను లోకమునఁ బ్రకటించి యాంధ్రసాహిత్యపరిషత్తు తనముఖ్యవిధి నొకదానిని నిర్వర్తించినది. సాధారణముగా గ్రంథస్థబద్ధము లగుభాషల కెల్ల వ్యాకరణ ముండితీరును. ఏకాలమునం దేయేపదములు వాక్యములు నెట్టిపరిణామమును బొందినవో తెలుపుటయును బహుశిష్టజనవ్యవహారారూఢపదములు మాత్రమే ప్రయోగార్హము లని శాసించుటయే వ్యాకరణముల ప్రయోజనము. ఎల్లభాషలందును దొలుదొల్తఁ బరిమితము లగుక్రియాపదములు మాత్రమే యుండి యవసరముల ననుసరించి కాలక్రమమున నితరపదములకూడికచే నపరిమితము లగు నని కొందఱు పండితు లందురు. సంస్కృతభాషయందలి పదము లన్నియు ధాతుజన్యములే యని పాణినీయవ్యాకరణమునందలి వ్యుత్పత్తిపథము దెల్పుచున్నది. తెనుఁగుభాషయందలి కాలు చేయి కన్ను ముక్కు మొదలగుపదము లన్నియు ధాతుజన్యములే యని పలువురు పండితు లనుచున్నారు. కాని ధాతురూపములు నామములుగాఁ బరిణమించినవో నామములనుండి ధాతువులు జనించినవో నిర్ణయించుటమాత్ర మలవికానిపని. ఈసంశయ మాంధ్రభాషావిషయమున నత్యధికముగానే కలదు. నేను మేము నీవు మీరు వాఁడు వారు అను ద్వ్యక్షరసర్వనామములందలి ద్వితీయావయవములే ప్రకృతక్రియావిభక్తులుగా నగపడుచున్నవి. తొలుదొల్త ధాతువులకు విభక్తిప్రత్యయములు లేవనియు సర్వనామపదములే తత్తదర్థానుసారముగ ననుప్రయోగింపఁబడియెడి వనియుఁ గాలక్రమమున నయ్యవి వర్ణలోపాదివికారములఁ బొంది విభక్తులుగా మాఱిన వనియు నూహింప నగును. అయినను ధాతురూపములు మాత్ర మనాదిసిద్ధములై స్వతంత్రముగానే యున్నవి.

ఏభాషయం దైనను పాండిత్యమునకు ధాతురూపపరిజ్ఞానము పరమసాధనముగా నున్నది. అనేకశబ్దము లుపసర్గసాహచర్యమునను బ్రకరణవశమునను భిన్నార్థద్యోతకము లైనను రూపసాదృశ్యముంబట్టి యేకధాతుజన్యములని నిర్ణయించుచున్నాము. ప్రహారాహారసంహారవిహారపరిహారము లిట్టివి. ధాతురూపపరిజ్ఞానము లేనిభాషాజ్ఞానము నేత్రహీన మగుశరీరముం

బోలి నిరర్థక మగుచున్నది. పరిచిత మగు పరిమిత ధాతుకతిపయములో నపరిమితము నావశ్యకము నగుపదజాలమును నిర్మించికొనుట వ్యవహారసౌకర్యముం గూర్చును. కావుననే ప్రాచీనపండితులు ధాతుమాలల రచించి యుండిరి. సంస్కృతమునకు ధాతుదశగణివలనఁ గలసౌకర్యము వర్ణింప నలవి కానిది గదా! కర్ణాటభాషకు సైతము ధాతుపాఠము గలదు. ఆంధ్రభాషకు లక్షణముల రచించినవారు ప్రాచీనవీను లనేకు లున్నను నీరీతిగా ధాతువుల నెల్ల నేకసూత్రమున గుదిగ్రుచ్చి లోకమున కర్పించినవారు సుగృహీతనామధేయులగు శ్రీపరవస్తు చిన్నయసూరిగారు మాత్రమే. శ్రీసూరిగారిచే రచితశాస్త్ర్యములగు నాంధ్రము లెల్లరజిహ్వాగ్రములందును దాండవించుచునే యుండును. ప్రమాణమే కానిం డప్రమాణమే కానిండు బాలవ్యాకరణముం బోలెఁ బటుతర మగు నాంధ్రవ్యాకరణ మాంధ్రావనియం దింకొక్కటి గలదా? చిన్నమాత్రమే మైనను నీతిచంద్రికం బోలు ప్రౌఢవచనకావ్యము వేఱొకటి లేదుగదా? ఈరెండు గ్రంథములును శ్రీసూరిగారి కీర్తిలతికకు శాఖాద్వయమై యాంధ్రదేశ కాయమానమున నలముకొని యనశ్వరజ్ఞానఫలము లందించుచున్న వనుట యతిశయోక్తి కానేరదు. శ్రీసూరిగారిజీవితచరిత్ర మిదివఱ కీపరిషత్పత్రికయందే ప్రకటింపఁబడినది. అచ్చుపడిన నీతిచంద్రికా బాలవ్యాకరణములు గాక యముద్రిత మగునొకగొప్ప తెలుఁగునిఘంటువు సూరిగారు రచించినది శ్రీపీఠికాపుర సంస్థానమునఁ గలదు. శబ్దరత్నాకరముకంటె నిది మిగులఁ బెద్దది. శబ్దరత్నాకరమున కిది మూలప్రాయ మైనదికూడను. శబ్దలక్షణసంగ్రహ మను నొకముద్రితాంధ్రవ్యాకరణము సూరిగారు రచించినట్లు ప్రకటింపఁబడియున్నది కాని యది వారిచే రచింపఁబడినది కాదని నేను లిణుకుపరిషత్సభలో సిద్ధాంతీకరించియున్నాఁడను. ఇట్లుండ నిపు డీధాతుమాల యొకటి సూరిగారిపేరు మోసికొని లోకమున నవతరించినది. కావున దీని కలరూ పించుక విమర్శింప వలసియున్నది.

శ్రీసూరిగారు ధాతుమాల నొకదానిని రచించినట్లనేకు లెఱుంగరు. ఈగ్రంథమునం దెక్కడను సూరిగారిపేరు లేదు. శ్రీసూరిగారిమతమునకు విరుద్ధ మగు ననేక విషయము లిందుఁ గలవు. అలాక్షణికత్వమును నిరసించు వారిలో సూరిగా రగ్రగణ్యు లనుట నిర్వివాదముగదా? అట్టిసూరిగారు గ్రామ్యరూపముల నుదాహరింతురా? ఒకవేళ స్ఖలితప్రతిపత్తికై గ్రామ్యపద

ములతో నర్థనిరూపణము గావించినఁ గావింపవచ్చును గాని ధాతువులకే గ్రామ్యరూపముల నుదాహరించుట వానియర్థమును సంస్కృతమున నాంధ్రమునను దెల్పుటయును శ్రీసూరిగారివంటి యుభయవిజ్ఞు లాచరింతురా? "ధాత్వాదులకు ధాత్వాదు లనుప్రయుక్తంబులై విస్తృతార్థాభిధాయకంబు లగు నయ్యవి శబ్దపల్లవంబులు నాఁబడును." అని సూత్రించి సూరిగారు ఏగుదెంచు, చనుదెంచు, మేలుకొను, అందిమ్ము, వోలెంచు మొదలగురూపములను సాధించిరి. వీనియందు దవయవద్వయము వేర్వేఱ స్వతంత్రప్రయోగము గలదియే. ఈ గ్రంథమునందు అగపడు మొదలగురూపములను సమాసధాతువులుగాఁ జేర్కొని అగపడులో అగకు వ్యస్తప్రయోగము లేదనుట సూరిగారిమతమునకు విరుద్ధముగాదా? సమాసధాతుసంజ్ఞ సూరిగారిగ్రంథమునం దెక్కడ నగపడదు. సమాసధాతువు లను సంజ్ఞాకరణమే దుష్టము. ప్రయోగారూఢము లగు దేశ్యధాతువులకు మాత్ర మర్థనిరూపణము రూపనిష్పత్తియుఁ గావించుట గ్రంథోద్దేశమయి యుండఁగా నిందు వ్యావహారికములఁగూడ నుదాహరించియుండుఁ గొన్నింటికి మాత్రము గ్రామ్యము లని "గ్రా" సంజ్ఞతో సూచన గావింపఁబడినది. సూచనావిరహితము లయ్యు గ్రామ్యము లనేకములు గలవు. మఱియు ననేకవిధము లగుదోషము లీగ్రంథమునం దగపడుచున్నవి. వాని నీషన్మాత్రముగ నిచ్చోట నుదాహరింతును.

అగపడు, అగుపడు- ఆముతించు, ఆమెతించు- ఎదగు, ఎదుగు- ఎదిర్చు, ఎదిఱ్చు, ఎదిరించు, ఎదుర్కొను- ఓదార్చు, ఓదర్చు- తడవు, తడువు, తవుడు- తవుడుకాడు, మొద లగురూపాంతరము లడుగడుగునఁ జూపఁబడినవి. కాని యిందలిరూపాంతరములును శకటరేఫసంయోగములును గ్రంథములం దెక్కడను గానరావు, కొన్ని వ్యవహారమందును మృగ్యములే. ఓటించు-ఓట్రించు; కతకు-కతుకు, కదకు-కదుకు, తవుడు-తవుడుకాడు, మట్టగించు, మద్దటిలు-మద్దటిలు, లోటు, లోదు అను రూపాంతరములే ఏదేశమం దేవి వ్యవహారసిద్ధములో నా మెఱిఁగినంతవఱకుఁ దెలియరాలేదు.

అర్థనిర్ణయమునందు ననేకదోషము లున్నవి. ఆమెతించు-సత్కారపూర్వకముగాఁ బిలుచుట, విందుచేయుట యగునేమో! క్రచ్ = కాంక్షించుట. (మట్టుకొనుట శ. ర) అవు మొదలగునవి పొడుచుట క్రుమ్ము కాని కుమ్ము కాదు. దుయ్యనకు బాణము దూసిపాఱుట కాని పిడికిలినుండి జాఱుట కాదు. ఒకవేళ

పిపీలికనుండి విడుచుట యగునేమో? కతకు మొదలగు నాల్గురూపములకు భోజనసామాన్యమే యర్థమైనను శునకాస్వాదనమే యని నియమించుట సరి కాదు. రాపాకు దోషమారోపించి తెల్పుటంట? వంచివేయుటకు కల్పించుట ప్రసిద్ధము. ద్రవపదార్థ మొలికించుట గ్రాహ్యము. ప్రకృతిప్రత్యయ నిరూపణమందును దోషము లగపడుచున్నవి. అడు-అఅచేతితోఁ గొట్టుట యను చు వర్తమానార్థక ప్రత్యయము నని తెలుపుట తప్పుగాదా? జొడుగఅచులో జొడుగఅ ధాతువంట, చు వర్తమానార్థక ప్రత్యయ మంట. ఇంతటి వైపరీత్య మెందైనఁ గలదా?

ప్రాంతప్రతియందు ధాతువు, సంస్కృతార్థము, ఆంధ్రార్థము, వర్తమాన భూతభావికాలిక ప్రత్యయములు, విశేషములు నని యేడువిభాగములు ప్రదర్శింపఁబడినను, ముద్రణమున ధాతుధాత్వర్థములు మాత్రమే ప్రకటింపఁబడినవి. అన్నిధాతువులకు వర్తమానమున చువర్ణకమును భూతమున ఇత్-ఇన్ వర్ణకములును, భావిని ఎద్, ద్ వర్ణకములును చెప్పఁబడినవి. విశేషములందు సమానధాతువులు, శాస్త్రీయములు, అన్యతంత్రములు మొదలగువిషయములు పేర్కొనఁబడినవి. అన్నింటికిని చివర డము ప్రత్యయముతో నర్థము నిరూపింపఁబడినది.

*నొక్కుడొక్కటికి

క. బలయుతు లన్యోన్యంబును, బలవత్సంఘర్షసేయ బలమఱి నడుమన్
మెలఁగెడునది చెడు ననుచుం, దెలుపుదుఁ గుచపత్రకాళి దెరలె న్నిగులన్.

మ. పరదుర్ధర్షము భోరుదోషగుణసంబంధాభిజ్ఞత్వసం
గత మౌదార్యసుకాంతిముఖ్యగుణసాంగత్యాభిరామంబు నా
సతిచక్షుర్ద్వయి యలంకృతాన్యమయ్యెన్ సత్త్వావ్యమై కోరి శ్రీ
పతిచిత్తాబ్జమునం బ్రమోదభర మాపాదించె నంతేయున్. ౨౯౯

వ. అంత ననంతలీలాపరాయణుం డగు నారాయణుం డమ్మానవతీరత్నంబు నయ
త్నాయత్తాసాధారణాగణ్యాంగలావణ్యం బనిదం ప్రథమపరిదృష్టం బయ్యు
నిదం ప్రథమావలోకనసంపాదితానుపమానకుతుకంబు మనంబునకు *నా
పాదింపం దలంపులో నబ్బురంపుటబ్బురం బాగుబ్బుకొన నోయలినీలకబరీ
కబరీభారంబున నుదాత్తాలంకారంబును గలితాలికాలకంబున వక్రోక్త్యలం
కారంబును గమలాననంబున వికస్వరాలంకారంబును గన్నుదోయి నుత్ప్రే
క్షాలంకారంబును గలికానాసిక లలితాలంకారంబును గపోలయుగళిఁ జిత్రా
లంకారంబును గర్ణంబులఁ గుండలీబంధాలంకారంబును గన్నుబొమల
దృష్టాంతాలంకారంబును గమనీయాధరంబున రసవదలంకారంబును
గంబుకంఠంబున నత్యుక్త్యాలంకారంబును †గనకకుంభకుచంబుల ‡శ్లిష్ట
రూపకాలంకారంబును గనద్బాహుల మాలికాబంధాలంకారంబును గర
తలంబులఁ బద్మబంధాలంకారంబును గన్నూగారున నాగబంధాలంకా
రంబును గనకచ్ఛాయంపువళుల విషమాలంకారంబును గానుదీఁగె సూ
క్ష్మాలంకారంబును గభీరనాభి నతిశయోక్త్యలంకారంబును గటితటుల
సారాలంకారంబును గరభోపమోరుల రూపకాతిశయోక్త్యలంకారంబును
గాదిలిజంఘల ననన్వయాలంకారంబును గలపదంబుల విరోధాభాసాలం
కారంబును సర్వాంగంబుల సమాలంకారంబును ధరించునింతుకఁబోఁడివి
గావున నానాలంకారలీలామూలాస్పదంబ వయి వెలుంగెదవు గావున
ననుభవమువేని సుఖమువగుటకు సంశయం బాశయంబున నుదయింప
సేర్చునే యనుచు నగుచు నవ్వారారోహాసిజకటుతిరువిళాలదోరంతరారో
హం గావించి చాఁ బ్రొద్దు పుచ్చుకొన ననంతరంబ. ౩౦౦

* బాపాదింప † ఘనకుచంబుల ‡ శ్లిష్టోపమాలంకారంబు

ఉ. అత్తరవాయుకాంక్షి యనమాయుధుపూర్వరణంబు శ్రీహృదా
యత్తనిచిత్త మార్తకుతుకాతిశయంబునఁ జేసి వ్యక్తిగా
ధ్వాత్తచమత్కృతియంబుఁ గరస్తసుశబ్దవిశేషవాచ్యమై
యుత్తమకావ్యముం బలె సహజోజ్జ్వలభావరసప్రధానమై. ౨౬౧

క. దయవడుటనొ గురుజను లని, భయపడుటనొ భ్రాంతి నేమొ బాణాసనరో
చ్చయములు గనువాడుటనో, కయి నిర్వ్యాపార మయ్యెఁ గందర్పునకున్.

చ. అలరులవిల్లు నీరసత నందఁగ నాఁకటిచిచ్చు హెచ్చఁగా
*వలియుచు వీడిపీడికవడు బంభరపాళి ధనుర్గుణంబుచేఁ
గలుగదు కార్యసిద్ధి యని కంజశరాసనుఁడీవుఁ దత్తటిన్
విలు గొనకుండఁగా నిడియె వేళ యమానతి కేలుఁ దమ్మికిన్. ౨౬౩

సీ. సజలాంబుదంబున జలకూడి యెడయక నెఱయుమించనుకారుమెఱుఁగు ననఁగ
హరిమణిస్తంభంబునందునందము మీఱఁ బొల్చిఁ జెక్కినపైఁడిబొమ్మ యనఁగఁ
దవరాయనహాకారతరు(వు)తోఁ బెనఁగొంచు లలిమించు మాధవీలత యనంగఁ
బరమకారణమైన బ్రహ్మంబు ననువున సంగతం బగుచిత్రశక్తి యనఁగఁ
బొలిచెఁ గాళింది నెమ్మేను భువనభయని
వారణాధారణాటోపవాసుదేవ
ఘనభుజాదండసంతతాక్రాంత మగుచు
మించుసలయిక వోలయ నిద్రించు వేళ. ౨౬౪

గీ. ఏకశయ్యాపదప్రవేశైధమాన,మూర్తు లగుచును దంపతుల్ పొలిచి రప్పుడు
నేకశయ్యాపదప్రవేశైధమాన,మూర్తులైనయలంకారములసరణిఁగ. ౨౬౫

సీ. చక్రవాకీశోకచటులాంధకారంబు దొలఁగ నుద్యత్ప్రతాపంబుతోడ విచ్చ
నమరమూర్ధన్య†దిగ్రమణీయకాంతితో ఘనశోభనిశ్వాసగుణము హెచ్చఁ
బంకజామోదసంభవముతోఁ గలువలం దదభావసంభూతి గదియవచ్చఁ
దరుగతపతత్రిసంతతశబ్దములతోడఁ జోరనిశ్శబ్దత సాగియుఁ జొచ్చ
నఖిలలోకసదాలోకనాంజనంబు, సారథ్యప్రచారాదికారణంబు
జారసంచారదుర్గ్రహోచ్చాటమంత్ర, రాజ మగుచు ‡నుమశ్వేళ తేజరిలఁగ.

గీ. సుప్రసాదత సుకవీంద్రసూక్తు లడర,బోధ గైకొని వేగంబ పుష్పఁబోఁడి
సుప్రసాదత సుకవీంద్రసూక్తు లడర,బోధ వేగంబ చెందుట పోల్కిఁ గాఁగ.

---

* బలియుచు మూ-బడలుచు అనిలపాఠము. † దిగ్రమణీకంబులతో ‡నుమశ్వేళ

సీ. చలిగాడ్పుచేఁ దీఁగెబలెఁ జేటనెమ్మేన నలఁతులు జలజలంజలను రాలఁ
గొబ్బు చక్కఁ గుదుర్చుకొనఁ గనుఁ గాంతులు పొంత బంగరుజలపోఁత లీన
నిదుర చాలనియట్టి నెత్తిలోచనంబులు రక్తాలజలజంబుఁ దప్పఁగొనఁగ
మిగిలెడు ననురక్తి మగఁడు చూపఁగఁ జూచి మదనుండు కాలూన మనసుపడఁగ
కూర్దరవ మున్నఁ గాల్యభయంబు నడుమ
నలసయానంబు పాదంబు లడుగు లిడఁగ
నంత యింత నరాని యానానఁబడఁగ
బెడఁగువగలాఁడి పడకయి ల్వెడలి వచ్చె. ౨౭౮

క. అతిమాత్తాంబరకళ యొ్యా, గతకృష్ణను వాంగ కెంకసి కమలేశుణ దా
నతిమందయానమున *రా, నతిభద్ర తటిద్విలాస యగుదుం బొలిచెన్.

క. అనలంకృతయౌవను గొని, వనజాయతనయన యపుడు వఱలె ననంగాఁ
జనదే వస్తువ్యంగ్యం, బనలంకృత మైన మోద మచ్చట లేదే. ౨౮౦

గీ. అతనుభూషణవిస్ఫూర్తి నందితోఁ లుత, సుతనువు తనూమతల్లి కసాగనుపూను
నతనుభూషణవిస్ఫూర్తి నందకున్న, నతనుభూషణవిస్ఫూర్తి నలరె నపుడు.

గీ. సుప్రసాదత సద్వ్యక్తి సుభగ యగుచు
భువతరాలంకృతిస్ఫూర్తి గొనక మగువ
యుత్తమంపుఁగృతి న్నగు నొక్కవింత
యొక్క రొమడ సంస్కృతిచ్యుతి నొప్పు మిగుల. ౨౮౧

సీ. పానవట్టినయట్టి జలజాతబాణుని చేతిమిన్నా హేతిఁ జెనకుదానిఁ
జారుపుంస్కోకిలాస్వాదితం బైనట్టి క్రొమ్మావినిం దప్పఁ గొనెడుదాని
సంతతరాజహంసక్రీడితం బైనకమలినికై బొమ్మగట్టుదాని
మలయానిలాక్రాంతమర్దనక్లాంత మా సుమశాఖఁ జులుకఁగాఁ జూచుదాని
దవననుతఁ జూచి ద్వారంబు దాఁటువేళఁ, దోడినెచ్చెలికత్తెలతోడవచ్చి
బిగ్గఁ గౌఁగిటఁ జేర్చుచుఁ బేర్మిఁ బలుకుల, మేలుగాఁ బల్కె నొకవాణి పీలవేణి.

ఉ. కోరిక దీరఁగా మగనిఁ గూడి సుఖించిననిన్నుఁ జూచినన్
మేరకు మీఱుమోదమున మేను సుఖించె మనంబు చింత మా
కూఱడ నీవు సెజ్జకడనుండి కటాకట తోడు లేక యీ
ద్వారముదాఁక నిట్లిటకు వచ్చితివమ్మ భయంబు దక్కుచున్. ౨౮౪

---

* దానతిభద్రి.

ఉ. అంతట నింతిమోస్త నగ వానన మారుకొనంగఁ బల్కు నీ
యింతికిఁ దోసు గావలెన యిక్కడ కక్కడఁ దుండి రాఁగ నా
వంత భయంబు లోఁగొనక యార్కవిభుం డనుదంద నీనిశం
గంతుకురంబుఁ జేసి బలుగాయము లందినమేటి గావునన్. ౨౮౫

ఉ. అప్పుడు నీలవేణి చెలియందపుఁజేష్టలు చూచఁగోరి యో
యొప్పులకుప్ప నీకునుది గొప్పగఁ జేఁ దలపూన్చిఁ బూనెనే
తప్పక చెప్పు మన్న నగుఁదాల్చుట సిగ్గున మోము వాంచుటాఁ
జెప్పెను వారి యంతరము చిన్నెలు చెప్పఁగఁ జానరుక్తిగన్. ౨౮౬

వ. ఇట్లు కాళిందీకళిందదిక్కురం గరగ్రహణంబు చేసి యనంతరంబ మిత్రవిందాకుందరదనం బెండ్లియాడి నాగ్నజితీనామవతిం జెట్టవట్టి భద్రాభద్రేభయానం గాలుద్రొక్కి మద్రరాజకన్యకన్యక నైనలక్షణకుం బొట్టుగట్టి యష్టమహిషీనయనచకోరకళరజ్ఞారాని కాకరుండై యక్కటకటయాదవవరుండు పిదప నరకాసురుం ద్రుంచి [యింద్రలోకంబునకుం జని యదితిచేఁ గుండలంబులు గొని పారిజాతనగంబు సంగ్రహించి నరకుం ద్రుంచి] తత్కారాగృహనిరుద్ధషోడశసహస్రరాజకన్యకల నాత్మకరగ్రహణంబున ధన్యలం గావించి తద్భావలతనిరంతరప్రమోదాపాదనదక్షుం డగుచు దక్షుండై ధీకలలితనాయకోత్తముం డన వెలయుచు మునులకుఁ దపఃఫలంబై యరివీరులకుఁ గృతాంతుండై యర్థులకుం జింతారత్నంబై ధనుర్ధరులకు వీరాగ్రసరుండై విద్యార్థులకుఁ బరమాచార్యుండై గాయకులకు వాగ్గేయకారశిరోరత్నంబై శరణాగతులకు వజ్రపంజరంబై విదగ్ధులకు (ర)సికావతంసంబై మదవతులకు సభిరమణుండై సంఖ్యావంతులకు శాస్త్రవేత్త యై నటులకు హల్లీసకతల్లజుండై కర్తలకు సమస్తాత్మప్రకాండుండై తత్త్వవాదులకుం బరమతత్త్వంబై యోగీంద్రులకు లక్ష్యంబై (రస)వాదులకు జగదేకరసంబై సుగుణవాదులకు సుపాస్యంబై భాసిల్లుచుండ నయ్యవసరంబున. ౨౮౭

సీ. *శాస్త్రంబు గతి సమస్తావకతత్వవిలాసభాసురంబై చాల వాసిఁగాంచ
దా(హకరో)దారదవకేలి సంధ్యాకుమారునితోఁ బొందు గోరుకొనియె

[ ] ఈనడిమివాక్యము సందర్భశుద్ధిగాలేదు *శాస్త్రంబులీల.

దారిద్ర్యభేదసంధానంబు గగనమండలపుండరీకంబు చెలువు మీఱ
శశిమృగంబుశిరంబు చక్కఁ ద్రొక్కి మెలంగఁ గొమ్ము న(వద్ధ)ర్థ మిమ్ముచేసి
సవనినాభాగఁ గోపాల ముఖులజనుల, నలువుమిగులంగఁ బ్రాపించెనవరసమూల
సలప్రసాదంబుపొందెడునను పుగాఁగ, నతులసౌఖ్యంబుచూఱపురులరుదుగనఁగ.

ఉ. మంగళ మంగజాతరిపుమంజులమానసమధ్యవర్తికిన్
మంగళ మబ్జ(జ)ప్రముఖమానితదైవతచక్రవర్తికిన్
మంగళ మానతార్తికృదమంగళభంగదసారకీర్తికిన్
మంగళ మాదిమూర్తికి ఘనప్రభమూర్తికి రామమూర్తికిన్. ౨౮౯

గద్యము.

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందమిళిందాంతఃకరణ పోలూరి మాధవ
యజ్వనముజ్జ్వలత్కృపాతిశయకటాక్షాసాదితపాండిత్యాభరణ ప్రథం
జనవంశాబ్ధిరాకాశశాంక నిరంతరారాధిత విచక్షణ శశాంక
అభినవనన్నయభట్టారకాపరాభిధ కల్యాహ్వయ
కవిమహోపాధ్యాయభట్టారక విరచితం
బైనకాళిందీకన్యాపరిణయం బను
మహాప్రబంధంబునందు
సర్వంబును షష్ఠాశ్వాసము.

ద్వితీయభాగము సంపూర్ణము.

అఖిలభూతచయము లణఁగి మాయనుజేరి, యదియు నా కనన్య యయ్యె ననెడి
జ్ఞప్తియుంట తాను జ్ఞానరూపుండురా, పటు. ౨౭

నలినభవసురేంద్ర నరతిర్యగాదుల, సుఖములను దదీయసుప్తిసుఖము
లంత మగుటఁ దా ననంతరూపుండురా, పటు. ౨౮

అట్ల శ్రోతయోక్తి కానుభూతులను న, త్యాదిలక్షణాత్ముఁడై ప్రమేయుఁ
డగుచు వాస్తవమున నప్రమేయుండురా, పటు. ౨౯

అప్రమేయుఁడైన యమ్మహాపురుషుండు, కలిగి లేని దొక్క కాంత నెనసి
పుట్టి చచ్చుజనులఁ బుట్టించె వినుమురా, పటు. ౩౦

ఆయమేయునం దనాదిగా నొకశక్తి, గలదు మున్న త్రిగుణకలిత యగుచు
దానిఁ బ్రకృతియనుచుఁ దత్త్వజ్ఞ లందురా, పటు. ౩౧

మఱ్ఱివిత్తునందు మఱ్ఱిచెట్టున్నట్లు, మంటిలోన ఘటము మలయునట్లు
ఆత్మనందుఁ బ్రకృతి యలవడి యుండెరా, పటు. ౩౨

విపులయందుఁ బెక్కువిత్తనం బున్నట్లు, విత్తనున్న పెక్కు విత్తులట్ల
ప్రకృతియందు జీవపటలంబు లుండురా, పటు. ౩౩

ఆపురాణపురుషుఁ డాజీవపటలమై, తోఁచ మాయయగుచుఁ దోఁచె బ్రకృతి
అమలరూప మెద్ది యదియపో మాయరా, పటు. ౩౪

ఇదియు నదియు నట్టి దిట్టి దింతింతని, యెఱుఁగరాక యదియు నిదియు నిట్టి
దట్టి దంత యింత యనెడిదే మాయరా, పటు. ౩౫

కారణమునఁ దోఁచు కార్య మాకారణ, మణఁచినట్టు లాత్మయందుఁ దోఁచి
యాత్మ నణఁచు నెద్ది యదియె పో మాయరా, పటు. ౩౬

స్థాణువున నరుండు త్రాట భుజంగంబు, దోఁసి యింట నలుపు దోఁచినట్టు
లాత్మ నెద్ది తోఁచు నదియపో మాయరా, పటు. ౩౭

యువతిగర్భమందు నుంచిన రేతంబు, అవయవాన్వితాంగ మైనయట్టు
లఖిలజగము లెద్ది యగు నదే మాయరా, పటు. ౩౮

పృథివిలోనఁ గలయు బీజంబులెల్లను, వృక్షలతిక లగుచు వెలసినట్టు
లఖిలజీవు లెద్ది యగు నదే మాయరా, పటు. ౩౯

తన్నుఁ గననివానిఁ దన్నుగాఁ గావించి, తన్నెఱుంగువానిఁ దన్నుఁ జేసి
యాశ్రయించు నెద్ది యదియపో మాయరా, పటు. ౪౦

ఆత్మ నుండకున్న నాత్మ నెర్గకయున్న, నాత్మ నలరకున్న నజ్ఞజనుల
నావరించు నెద్ది యదియపో మాయరా, పటు. ౪౧

తాను గలిగియున్నఁ దా నెఱుంగుచునున్నఁ, దాను మఱియుచున్నఁ దద్జ్ఞజనుల
నాక్రమింప నెద్ది యదియపో మాయరా, పటు. ౪౨

తనదుకలిమి లేనితనువునఁ దన తెల్వి, గాని మదిని దనసుఖంబు పోని
యాలిఁ జేస్ప నెద్ది యదియపో మాయరా, పటు. ౪౩

కల దనంగఁ దన్నుఁ గనఁబోవు లేదనఁ, గలదు సజ్ఞదృష్టిఁ గలిగి లేని
దనఁగరాదు దేని నదియపో మాయరా, పటు. ౪౪

ఆత్మదృష్టి ననృత మగు ననాచ్యము యుక్తి, దృష్టినగుచు లౌక్యదృష్టిచే న
నంత మయ్యె నెద్ది యదియపో మాయరా, పటు ౪౫

మాయ కాత్మవశత మహదహంకారత, న్మాత్రభూతభువనగాత్రవితతు
లగుచుఁ దనకుఁ దనువు లై యుండె వినుమురా, పటు. ౪౬

మాయ యనెడి ద్రాక్షమాఁని యది పరి, శుద్ధరాలు నవరిస్కురాల
నంగమించి యిరువిధాంగనలైరిరా, పటు. ౪౭

అవరాత్మఁ డందు నాశుద్ధశక్తిని, వాశ్రయించి యీశుఁ డయ్యె నశఁడె
మలినశక్తి నెనసి మఱి జీవుఁ డయ్యెరా, పటు. ౪౮

ఘనత సుప్తిహేతుగతి నీశ్వరుఁడు స్వకన్న, సూక్ష్మదేహగతిని సూత్రిజాగ్ర
దన్నగతి విరాజుఁ డై యీశుఁ డుండెరా, పటు. ౪౯

వ్యష్టి సుప్తి బీజదృష్టిఁ బ్రాజ్ఞుఁడు స్వకన్న, సూక్ష్మదృష్టి దైజసుండు జాగ
రాన్నదృష్టి విశ్వుఁడై జీవుఁ డుండెగా, పటు. ౫౦

శుద్ధరాలు తన్నుఁ జూచి క్రీడించిన, వాని నీశు నింకఁ దాను మూఁడు
దెర్లఁబనుచు మూఁడుతివ్వలఁ బెట్టురా, పటు. ౫౧

రజము మదిఁ బెనంగ రాజసాంగన తన్ను, వలచియున్నబొమ్మ వాయిగట్టి
భువి నశించుజనులఁ బుట్టింపఁజేసెరా, పటు. ౫౨

సత్వ మెదఁ బెనంగ సాత్వికాంగన తన్ను, నమ్మియున్నచక్రిబొమ్మ ద్రాక్షి
పురమిఁ బొడమ జనులఁ బోషింపఁజేసెరా, పటు. ౫౩

కేవలాత్మఁ డిల్లు జీవేశు లఃశక్తి, భేదకల్పనమున భిన్నుఁ డయ్యె
వాస్తవమున నాత్మవస్తువే యొకటిరా, పటు. ౫౪

తమము మతిని గతుకఁ దామసాంగన తన్ను, నారయుహరుని నగము నొడలు చేసి
ధరణి మురియు జనుల దండింపఁ జేసెరా, పటు. ౫౫

ఉభయదేశకాలయుతమర్త్య నొకనిఁగా, నుండఁజూచుపగిది నుభయవాచ్య
లక్షణములఁ ద్రోయ లక్ష్యార్థ మొకటిరా, పటు. ౫౬.

ఘటశరావములను ఘటమఠంబులఁద్రోచి, మన్ను మిన్ను నొక్కటన్నపగిది
జీవభావరహితజీవేశు లొకటిరా, పటు. ౫౭

వాస్తవములు గాని వాచ్యార్థములు రెంటి, మఱచి చూడలక్ష్యమయములగుచుఁ
బరఁగు ప్రత్యగాత్మపరమాత్మ లొకటిరా, పటు. ౫౮

ఘనఘటోదకములఁ గడవఁ దత్ఫలరహి, తార్థ మొక్కటైనయట్లు నుభయ
దేహధీఫలవ్యతీతాత్మ లొకటిరా, పటు ౫౯

తనువుగానితాను త్వంపదార్థము విశ్వ, తతులు గాని తాను తత్పదార్థ
మసిపదార్థ మాపరాత్మైక్య మగునురా, పటు. ౬౦

మింటనలుపు దోఁచి మిను గన నలుపులే, నట్లు తాను జీవుఁడగుచుఁ దన్నుఁ
దెలియ జీవగతులు దొలఁగి తా నయ్యెరా, పటు. ౬౧

ఇట్లు నాత్మరూప మేను గా నని త్రోసి, వెలసి తన్నుఁదెలియ వెరవు నీకు
విస్తరించి తెలియ వినిపింతు వినుమురా, పటు. ౬౨

అలు మగఁడుఁ దిన్నయన్నంబువలనను, సురతజనితరక్తశుక్లములను
గూడి మొలక నన్నకోశమై యుండురా, పటు. ౬౩

అన్నమయములోన నైదుప్రాణంబులుఁ, గరపదాదికర్మకరణములును
మమతఁ గూడి ప్రాణమయకోశ ముండురా, పటు. ౬౪

ప్రాణమయములోనఁ బ్రబలమై శ్రోత్రాది, జ్ఞానకరణచిత్తమానసముల
మలయుచున్న హృదయమయకోశ ముండురా, పటు. ౬౫

అమ్మనోమయాంతరమ్మున శ్రవణనే, త్రాదికరణబుద్ధ్యహంకృతులును
మహితమైన బుద్ధిమయకోశ ముండురా, పటు. ౬౬

మఱియు నా ప్రబుద్ధిమయకోశమునఁ బ్రియా, ద్యఖిలవృత్తిసహిత మై తమోమ
యాత్మకమున నుండు నానందమయమురా, పటు. ౬౭

ఆప్రియాదిసంయుతానందమయములో, నాత్ముఁ డుండు వాని పరయ కాత్మ
కోశమయుఁ డటంచుఁ గొలుతు రెట్లన విను, పటు. ౬౮

పుట్టిపెరుఁగుచుండు బొంది తా నని కొంద, ఱందు రదియుఁ దెలియ కనుటగాక
తాను వెడలఁ గాల్చుతను వెట్టు లాత్మరా, పటు. ౬౯

బ్రదికించువ మొదలు ప్రాణ మాత్మని కొంద, అందు రదియు నెఱుఁగకనుటగాక
పట్టు వదలఁ బోవు ప్రాణ మెట్లాత్మరా, పటు. ౭౦

చేటుపాటుఁదెలుపు చిత్త మాత్మని కొంద, అందు రదియుఁ గావ కనుట గాక
చెప్పినట్లు వినని చిత్త మెట్లాత్మరా, పటు. ౭౧

నేను నాయి దనుమనీష యాత్మని కొంద, అందు రదియుఁ జూడ కనుట గాక
నిద్ర నణఁగఁగల మనీష మెట్లాత్మరా, పటు ౭౨

సుప్తినెలవుగలుగు శూన్య మాత్మని కొంద, అందు రదియు నరయ కనుటగాక
చూడలేని సర్వశూన్య మెట్లాత్మరా, పటు. ౭౩

సుప్తి నందఁబడెడు సుఖ మాత్మ యని కొంద, అందు రదియు నేర కనుటగాక
మెఱుఁగరాని సౌఖ్యమెట్లాత్మ యగునురా, పటు. ౭౪

అణుపుమధ్యమము మహాత్ముఁ డాత్మని కొంద, అందు రదియుఁ జెద కనుటగాక
ఆత్మ నిర్వికారుఁ డదియుఁ దా నెట్లురా, పటు. ౭౫

చిన్మయుంను మఱియుఁ జిన్మయుఁడును జెద, చిన్మయుం డటంచుఁ జెప్పికొంద
అందు రగుణుఁ డాత్ముఁ డదియుఁ దా నెట్లురా, పటు. ౭౬

పంచకోశములకుఁ బరున కిట్లనోన్యస్య, మేకవృత్తి యగుట నేర్పఱించి
లోన నున్న తను విలోకింపవలయురా, పటు. ౭౭

గృహాగృహాంతరార్థకృత్యాద్యతీతుని, కరణి దేహదేహకలితమారు
తాత్మమతితమోమయాతీతుఁ డాత్మరా, పటు. ౭౮

గృహములోనివాఁడు గృహము తాఁ గానట్లు, తనువులోనివాఁడు తనువుగాక
తనువు నెఱుఁగుచుండు తా నని యెఱుఁగరా, పటు. ౭౯

కన్నులోనివాఁడు కన్ను తాఁ గానట్లు, గాలిలోనివాఁడు గాలిగాక
గాలి నెఱుఁగుచుండు ఘనుఁ డని తెలియురా, పటు. ౮౦

రథములోనివాఁడు రథము తాఁ గానట్లు, మనములోనివాఁడు మనము గాక
మనము నెఱుఁగు బోధమయుఁ డని తెలియురా, పటు. ౮౧

శయ్యలోనివాఁడు శయ్య తాఁ గానట్లు, ప్రజ్ఞలోనివాఁడు ప్రజ్ఞగాక
ప్రజ్ఞ నెఱుఁగుచుండు ప్రాజ్ఞుండె తానురా, పటు. ౮౨

కోటలోనివాఁడు కోట తాఁ గానట్లు, ప్రకృతిలోనివాఁడు ప్రకృతిగాక
ప్రకృతి నెఱుఁగుచుండు ప్రభుఁడని యెఱుఁగరా, పటు. ౮౩

నాఘటంబు నాధనం బనువాఁ డని, యేమి గాని పగిది నామనంబు
నాశరీర మనెడుఁ దా శేషభూతుండు, పటు. ౮౪

తనువు గాఁడు మారుతము గాఁడు కరణము, ల్గాఁడు హృదయమతులు గాఁడు కాఁడు
కాఁడనియెడువానిఁ గనువాఁడె తానురా, పటు. ౮౫

తెలుపు నెఱుపుఁ బసుపు నలు పాకుఁబసరును, కొద్దిగొప్పపొడవుకుఱుచ వాఁడు
గాఁడు వాని నెపుడుఁ గాంచెడివాఁడురా, పటు. ౮౬

వినెడువాఁడు స్పర్శ గొనువాఁడు రూపంబు, గనెడువాఁడు రుచులఁ గొనెడువాఁడు
తావిఁ గొనెడువాఁడుఁ దానని యెఱుఁగరా, పటుగు. ౮౭

పలుకులొల్లువాఁడుఁ బనులు చేసెడువాఁడు, నడచువాఁడు మలము విడుచువాఁడు
తగ సుఖించువాఁడుఁ దా నని యెఱుఁగరా, పటు. ౮౮

ఛిద్రఘటములో వసించెడి దీపంబు, వెలిని లోని వెల్లఁ దెలుపునట్లు
తనువులోననున్న తా నన్ని తెలియురా, పటు. ౮౯

తమ్ము నెఱుఁగలేని తనుకరణాదులు, నాత్మ నెఱుఁగనేర వనుట నిజము
వానిఁ దా నెఱుంగువాఁ డని తెలియురా, పటు ౯౦

కమలమిత్రుచాయ గనిపెట్టి తమతమ, పనుల మొదలు నరులపగిదిఁ దన్ను
నంశ్రయించి హృదయచక్షువు ల్మెలఁగురా, పటు ౯౧

చుంబకంబునంటి సూదులాడినయట్లు, దొరనుగొలిచి భటులు దిరిగినట్లు
ఆత్మ నంటి యింద్రియంబులు దిరుగురా, పటు. ౯౨

తప్తలోహమందు దహనుండు నున్నట్లు, లొడలిలోన జీవుఁ డుండి మెలఁగు
జీవునందు నిండి చిన్మయుం డుండురా, పటు. ౯౩

* యుండమావు లుదకమైనట్లు తాజీవుఁ, డయ్యె నెండమావు లరయ జలము
గాని యట్లు తన్నుఁ గన జీవుఁ డేఁడిరా, పటు. ౯౪

ఘృతముగలిగియుంట క్షీరంబులను దీపి, గుడము కలిమిఁ జెఱకుగడల తీపి
† తాఁగలింగియుంటఁ దనువుభోగ్యంబురా, పటు. ౯౫

కలశవికృతు లెల్లఁ గలశప్రకాశార్థుఁ, జేరనట్లు తనువికారములును
దనువులోననున్నత న్నంటకుండురా, పటు. ౯౬

శ్రుతులులేక రవము శ్రుతముఁ నొందెడువాఁడుఁ, దనువులేక స్పర్శ గొనెడువాఁడు
గనులు లేక రూపు గనువాఁడు తానురా, పటు. ౯౭

---

* యుండమావులని యకారాదిగా వాడినాఁడు. † లింగియని బిందుయుక్తముగా వాడెను.

రసనలేక రుచులు మెసఁగుచుండెడువాఁడు, వాసలేక తావి *మేసువాఁడు
మనములేక తలఁపు గొనువాఁడె తానురా, పటు. ౯౮

వినిన వినును గనినఁ గను సోఁక సోఁకు మూర్కొనిన మూరుకొనును ననుభవింప
ననుభవించు నెవ్వఁ డతఁడె తా నయ్యెరా, పటు. ౯౯

పలుకఁ బలుకు మెలఁగ మెలఁగుఁ దొలఁగినఁ దొలఁగును నడువ నడచు దలఁప దలఁచు
నరయ నరయు నెవ్వఁ డతఁడె తా నయ్యెరా, పటుగుణాభిరామ పరశురామ. ౧౦౦

ఉండఁ జోటు లేక నునికియు భోగ్యవ, స్తువులు లేక తృప్తి సుదతి పొందు
గాక సుఖము దేనఁ గల దదే తానురా, పటుగుణాభిరామ పరశురామ. ౧౦౧

తానరానివానిఁ గాంచెడివాఁడును, బలుకరానివానిఁ బలుకువాఁడుఁ
దలఁపరానివాఁడుఁ దానని తెలియురా, పటు. ౧౧౨

తెలియరానివానిఁ దెలిసెడివాఁడను, మఱవరానివాని మఱచువాఁడ
నెఱుఁగరానివాఁడ నేనని తెలియురా, పటు. ౧౦౩

వీనులను గలింగి వినియెడివానిని, వీనులను దొలంగి విననివాని
నొకనిఁగా నెఱుంగు యోగంబె తానురా, పటు. ౧౦౪

తనువు నెనసి స్పర్శగొనియెడివానిని, దనువు లేక ముట్టుకొనని వాని
నొకనిఁగా నెఱుంగు యుక్తియె తానురా, పటు. ౧౦౫

కనులఁ గూడి రూపుఁ గనుఁగొనువానిని, గనులు లేక యేమి గననివాని
నొకనిఁగా నెఱుంగు నూహయే తానురా, పటు. ౧౦౬

రసన నెనసి రుచుల మెసఁగెడివానిని, రసన లేక మెసఁగరానివాని
నొకనిఁగా నెఱుంగు యుక్తంబె తానురా, పటు. ౧౦౭

వాస గలిగి తావి వాసించువానిని, వాస లేక వాసనానివాని
నొకనిఁగా నెఱుంగు నుచితంబె తానురా, పటు. ౧౦౮

శ్రోతయగుచు ధ్వనుల శ్రుతము నొందినయట్లు, వినఁగఁ బోవఁ దాను వినఁగఁబడక
శ్రోతృభావరహితసూత్రంబె తానురా, పటు. ౧౦౯

స్ప్రష్టయగుచు స్పర్శ సంస్పృశించినభంగి, సోఁకఁ బోవఁ దాను సోఁకఁబడక
స్ప్రష్టృభావరహితసారంబె తానురా, పటు. ౧౧౦

భోక్తయగుచు రుచులు భుజియించురీతిని, మెసఁగఁ బోవఁ దాను మెసఁగఁబడక
భోక్తృభావరహితభోగంబె తానురా, పటు. ౧౧౧

---

*మేయుటకు మేసు.

ద్రష్టయగుచుఁ గళల దర్శించు కైవడిఁ, జూడఁబోవఁ దాను జూడఁబడక
ద్రష్టృభావరహితతత్త్వంబె తానురా, కటు. ౧౧౨

ఘ్రాతయగుచుఁ దావి గ్రహియించుపగిది మూ, ర్కొనఁ దాను మూరుకొనఁగఁబడక
ఘ్రాతృభావరహితగమ్యంబె తానురా, కటు. ౧౧౩

మంతయగుచుఁ దలఁపు మననంబుగొను భాతిఁ, దలఁపఁబోవఁ దాను దలఁపఁబడక
మంతృభావరహితమననంబె తానురా, కటు. ౧౧౪

జ్ఞాతయగుచుఁ దెలివి జ్ఞప్తిగైకొన్నట్లు, తెలియఁబోవఁ దాను దెలియఁబడక
జ్ఞాతృభావరహితజ్ఞానంబె తానురా, కటు ౧౧౫

దృశ్యమర్థములును దృక్కులకుములవి, దృశ్యమైన మనము దృక్కు మనము
దృశ్యమైన నాత్మదృక్కది తానురా, కటు. ౧౧౬

తెలియఁబడెడి దెల్ల దృశ్యంబు దానిని, దెలియుచుండువాఁడు దృక్కు వాని
దెలియుదృక్కు మీఁదఁ దెలియంగ లేదురా, కటు. ౧౧౭

తన్నుఁ దెలియ దృక్కు తదనాత్మయననది, తెలియ బనుచుఁ దన్నుఁ దెలియునట్లు
దీపభాస్యఘటము దీపంబు నెఱుఁగునా, కటు. ౧౧౮

తన్నుఁ దెలియుదృక్కు తనకునుదృక్కునై, తెలియ ననిన నదియుఁ దెలియునట్లు
స్వల్పదీప మెఱిఁగి సవితృని దెల్పునా, కటు. ౧౧౯

తన్నుఁ దెలియు దృక్కు తనకు సమానమై, తెలియ ననిన శ్రుతులఁ గలుగ దదియు
దీప మాత్మసదృశదీపంబు నెఱుఁగునా, కటు. ౧౨౦

తన్నుఁ గాంచుదృక్కు తనకొక్కటై తను, గాంచు ననిన దానిఁ గాంచు నొకటి
యనుచుఁ బెక్కు లగుట ననవస్థ వచ్చురా, కటు. ౧౨౧

కాన దృక్పరంపరానువృత్తులనెల్లఁ, దొలఁగఁద్రోసి వానిఁ దెలియు మొదలి
దృక్కు నే నటంచుఁ దెలియంగ వలయురా, కటు. ౧౨౨

ప్రకృతిభూతములును బ్రాణంబులును నింద్రియములు మనము బుద్ధ్యహంకృతులును
నాఁగ నిరువదియును నాలుగు క్షరములు, కటు. ౧౨౩

తుదిక్షరుండు తచ్చతుర్వింశకుండు క్ష, రుండు పంచవింశకుండు తత్ప
రాత్ముఁ డక్షరాక్షరవిలక్షణుండురా, కటు. ౧౨౪

సత్య మక్షరం బసత్యంబు క్షరమును, జిత్తు నక్షరం బచిత్తు క్షరము
సౌఖ్య మక్షరం బసౌఖ్యంబు క్షరమురా, కటు. ౧౨౫

అయసజ్ఞుఁ డాసుఖాత్మకుఁడరయ దా, గాక సత్యచిత్సుఖాత్మకాత్మ
రాత్మకుండ నేన యని కనవలయురా, పటు. ౧౨౬
అనిమేష మాది యగు లయాంతంబు గాఁ, గలుగు భూతభావికాల మరుగ
నరుగకుంటఁ దాన యగునస్తయుండురా, పటు. ౧౨౭
కాయమనిలములును గరణంబులును మనో, మతు లవిద్య పెక్కుమసిపోవ
నమయకుంటఁ దాన సద్రూపకుండురా, పటు. ౧౨౮
ఇవి ఘటాదు లివి హృదింద్రియాదులు నివి, వృత్తు లనుచు నెఱిఁగి వెలిని లోనఁ
జెలఁగుచుంటఁ దాన చిద్రూపకుండురా, పటు. ౧౨౯
తెలియఁజేయ నన్యధీపతులు లేక, వెలుఁగఁజేయ నొండు వెలుఁగు లేక
చెలఁగి వెలుఁగు తాన చిద్రూపకుండురా, పటు. ౧౩౦
సుఖముగలుగఁజేయు సుమగంధములు లేక, శయ్యనొరగి కూడ సతులు లేక
సుఖము గొనుట తాన సుఖరూపకుండురా, పటు. ౧౩౧
ఆలుబిడ్డ లర్థ మాదిగాఁ గలవెల్లఁ, బ్రియము లగుచుఁ దనదుప్రియమువలనఁ
జూడఁబడుటఁ దాన సుఖరూపకుండురా, పటు. ౧౩౨
కంజభవుఁడు మొదలుగా స్తంబపర్యంత, మగుచరాచరములయందు నింగిఁ
బోలి నిండియుంటఁ బూర్ణుండు తానురా, పటు. ౧౩౩
అట్టి పూర్ణసచ్చిదానందమయుఁడ నే, నని యెఱుంగు పారమార్థికుండు
అమృతపదవి నొంద నమనస్కుఁ డయ్యెరా, పటు. ౧౩౪
విషయములఁ గదల్చి వివిధాత్మముల మల్చి, మనము తోడఁ గల్చి మదిమరల్చి
యాత్మ నిల్పి తాన యమనస్కుఁ డగునురా, పటు. ౧౩౫
మనమె దేహకరణమహదహంకృతులును, మనమె రాగరోషమత్సరములు
మనమె విషయములును మనమె కర్మములురా, పటు. ౧౩౬
మనమె జాగరంబు మనమె స్వప్నంబును, మనమె సుప్తియును సమాధి మనమె
మనమె మీరు మేము మన మనుతలఁపురా, పటు. ౧౩౭
మనమె జీవకృతసమస్త సంసారంబు, మనమె యీశకృతసమస్తజగము
మనమె యుభయకృతసమస్తధర్మములురా, పటు. ౧౩౮
ఇంతియేల మనమె యీశులు జీవులు, భువనభవనభాగ్యభోగ్యములను
ఘటఘటాదు లన్నపానముల్మనమెరా, పటు. ౧౩౯
మనము గలియఁ గరణమండల మనిలసం, పత్తి విషయములకుఁ బరువువెట్టు
మనము గలియకున్న మఱి సుప్తి నణఁగురా, పటు. ౧౪౦

మనమనంగ నల్పమయ మది సంకల్ప, మదియు లేదు హరిపదాబ్జ మట్లు
అట్టి మనము లేమి యమనస్క మగునురా, పటు. ౧౪౧

లేనిమనముచెలిమి తా నభిమానించి, వేఱె తలఁపుగొనుట వెఱ్ఱితనము
శుక్తిఁ దోఁచు వెండి సొమ్మయి నిలుచునా, పటు. ౧౪౨

ఉన్నరీతిఁ దన్నుఁ నుండఁగాఁజూచిన, లేనిమనముతోన లేకపోవుఁ
ద్రాసునెఱుఁగఁ బాము తథ్యమై నిలుచునా, పటు. ౧౪౩

తెలివిమైనతన్నుఁ దెలివిగాఁ దెలిసినఁ, దెలివిగానిమనము తొలఁగిపోవుఁ
దపనుఁ డుదయమొందఁ దమము చూపట్టునా, పటు. ౧౪౪

సుఖమమైనతన్ను సుఖముగా నెఱిఁగిన, దుఃఖరూపమనము దోఁపకుండుఁ
దొడరి సుషుప్తియందు దుఃఖంబు గల్గునా, పటు. ౧౪౫

హరిపదాబ్జమునకు హరిపదంబునకును, దగుల మెన్నఁడేని దగనియట్లు
తనకు మనమునకును దాదాత్మ్యమున్నదా, పటు. ౧౪౬

[illegible] నెఱుఁగనరుఁడు గుఱిపడకున్నట్లు, నింగి నెఱుఁగ నలుపు నిలువనట్లు
తన్నెఱుంగ మనము సున్నగాకుండునా, పటు. ౧౪౭

ఎన్న లేనిమనము నున్నదన్నది సున్న, కన్నదెల్లఁగల్ల యెన్నఁడున్న
తన్ను విన్నఁ గన్న మన్న మేలెన్నరా, పటు. ౧౪౮

లేనిమనము నెపుడు లేకుండఁగనుదన్నుఁ, దానె వికృతులెట్లు తగిలివచ్చుఁ
గలను గన్నపాము గఱవ నేమయ్యెరా, పటు. ౧౪౯

సుమరసంబుగ్రోలి సొక్కైదుభృంగంబు, చంపకంబు సోఁక సమయుభంగిఁ
దన్నుఁ గనిన మనము తనయందె సమయురా, పటు. ౧౫౦

పాలలోనఁ గలయు *పందార కైవడి, నుదకమందుఁ గలియు నుప్పురీతిఁ
దన్నుఁగనినమనము తా నయిపోవురా, పటు. ౧౫౧

ఇంధనములు లేనియంగలంబును తను, దా కృశించుకరణిఁ దన్నుఁ గన్న
వానిమనము తనకుఁ దానె కృశించురా, పటు. ౧౫౨

శిఖిని జూచి యుణఁగు చిలువలకైవడి, హరిని జూచి మృగకరులయట్టు
లాత్మఁగని హృదింద్రియము లూరకుండురా, పటు. ౧౫౩

స్వానుభవవిచారసంపత్తి లేకున్న, మనసు మ్రగ్గ దదియు మ్రగ్గకున్న
స్వానుభవవిచారసంపత్తి లేదురా, పటు. ౧౫౪

---

* పంచదారయనుటకు "పందార".

కోరి పథమునకును గుండేటికొమ్ముకు, బొందు లేనియట్లు పూర్ణుఁడైన
తనకు మనమునకును దాదాత్మ్య ముండునా, పటు. ౧౫౫

ఉప్పు నీటఁ గలిపి యొకట రెంటను మూఁటఁ, బగ్గినిగుర వేయ బ్రగ్గినట్లు
లాత్మ నెఱుఁగ మనము నంతంత కఱఁగురా, పటు. ౧౫౬

తప్తలోహనిపతితాంబుబిందువుభంగి, స్వానుభూతి మగ్నశాంతిపరుని
మానసంబు తనకుఁ దానె కృశించురా, పటు. ౧౫౭

వెండి పైఁడి యినుము విఱుఁగఁ దత్కారకు, లంటఁగాఁచి మరల నదికినట్లు
మనసువిఱిగిపోవ మఱియుత్రకుండురా, పటు. ౧౫౮

వేయఁ జెప్పనేల విఱిగిన కొమ్మంబు, మరలనంటుకొననిమాడ్కి మనసు
విఱిగిపోయెనేని మరలంటకుండురా, పటుగుణాభిరామ పరశురామ (పా తాం)

ఆత్మ తానయైన యంతలోఁ దలఁకున, మనసు విఱుగు నట్లు మనసు విఱుఁగ
నది మహామనస్సై మదియపో ముక్తి రా, పటు. ౧౫౯

అఖిలమునకు హేతువగు మది మదికిని, మాయ హేతు వగు నమాయ నెఱుఁగ
మాయతోడ మనము మాయమై పోవురా, పటు. ౧౬౦

మాయ మాయలాఁడి మాయకంటెను మది, యంకులాఁడి దాని బింకమణఁప
మంత్రతంత్రయోగ మహిమలు గావురా, పటు. ౧౬౧

మఱపు వెఱపుఁజేయు మాయామనంబులు, నాత్మనెఱుఁగునపుడె యణఁగు వేద
శాస్త్రసద్విధులు శక్తములగావురా, పటు. ౧౬౨

ఆయమేయకాయుఁ డాయనాతను లేని, మాయ మనము నేమి సేయఁగలదు
గొడ్డుబొడ్డిబిడ్డకొడుకేమి సేయురా, పటు. ౧౬౩

మానసంబుఁ గను దానైనతనకు నే, కత్వ మెన్నఁడేని గలదె పుడమి
మిత్రతిమిరములకు మిత్రత్వముండునా, పటు. ౧౬౪

లేనిమనము రానిపోనిదానిని నంటు, కొనఁగఁగలదె మేలుకొన్ననరుని
బొంచి కలనఁదోఁచుపులి మ్రింగవచ్చునా, పటు. ౧౬౫

తానఖండసచ్చిదానందరూపకుఁ డైన, దనకు మనము గానఁబడదు
కానఁబడిన నదియుఁ దానయిపోవురా, పటు. ౧౬౬

అగ్గిఁ జేరుతూల మగ్గియైయున్నట్లు, నీటఁ గలియు గుడము నీరమట్లు
తన్నుఁ జేరుమనము తానయిపోవురా, పటు. ౧౬౭

పెక్కు సెవ్వనేల ఫేనంబు జలము భూ, షణము స్వర్ణమైనసరణి మాన
సంబు తత్కృతంబు స్వస్వరూపమ్మురా, తటుగుణా- ౧౧౮

నీట వానచినుకు పాటున బుగ్గయై, నిలిచి నిలువనట్లు నిజములోనఁ
గలియుఁ దనకు మనము గలిగి లేకుండురా, తటు. (పాఠాంతరము)

అట్లు స్వస్వరూప మంది మనోలయ, మైనధన్యుఁడే సదామనస్క
పదవిగల సమాధిపరుఁ డని తెలియురా, తటు. ౧౧౯

వింటి వినను గనను గంటిఁ బల్కితిఁ బల్క, ననుచు నదుతు ననెడిపదములను
దెలియుచుంట బాహ్యదృశ్యసమాధిరా, తటు. ౧౨౦

అజుఁడ నద్వయుఁడ నఖండుండ నగుణుఁడ, నవిషయుండ ననుచు ననెడువృత్తి
సమితిఁ గనుట బాహ్యశబ్దసమాధిరా, తటు ౧౨౧

తలఁచితిని దలంపఁ దెలిసితిఁ దెలియ నె, ఱుఁగ నెఱుఁగ దని తలంగుమితులఁ
దెలియుచుంట లోనిదృశ్యసమాధిరా, తటు. ౧౨౨

ఆయసఙ్గుఁ డానుభాతిగసద్విత్సు, ఖములఁ దెలిసి వానిఁ గాంచుతెలివి
సడలకుంట లోనిశబ్దసమాధిరా, తటు. ౧౨౩

సడలి బాహ్యదృశ్యశబ్దవృత్తుల నెల్లఁ, దోలఁగఁ ద్రోచి వానిఁ దెలియుతెలివి
నిలిచియుంట బాహ్యనిర్వికల్పంబురా, తటు. ౧౨౪

ఆయఖండవృత్తి వాంతరదృశ్యశ, బ్దానువృత్తు లణఁచి వానిఁ గాంచు
నిజము గనుట లోని నిర్వికల్పంబురా, తటు. ౧౨౫

తాను సర్వమునను దనయందు సర్వంబు, నరసి సర్వరూపుఁడై వెలుంగు
జ్ఞప్తి గలిగియుంట జ్ఞాతసమాధిరా, తటు. ౧౨౬

బ్రహ్మవిదుఁడ ననెడిభావన గలుగక, బ్రహ్మమైతి ననెడి భావ ముడుగఁ
దానె యుంట జ్ఞప్తి లేనిసమాధిరా, తటు. ౧౨౭

ఈసమాధు లెఱిఁగి యిం దెద్దిగానిదైన, బాలుభంగి సుప్తునిగిదిఁ దన్నుఁ
బా నెఱుంగుచున్న ధన్యుండె ఘనుఁడురా, తటు ౧౨౮

అతఁడె బ్రహ్మనిష్ఠుఁ డతఁడె జీవన్ముక్తుఁ, డతఁడె సాంబశివుఁడు నతఁ డెవిష్ణుఁ
డతఁడె గురుఁడు ధన్యుఁ డతఁడని యెఱుఁగురా, తటు ౧౨౯

ఎఱుక వానితోటి యెఱిఁగినకనుసూటి, నెల్లపనులు విహాటి యిల్లుదాటి
చావులేనిచోటి నదిపుండు భోగిరా, తటు. ౧౩౦

తెలివివానిఁ జేరి తెలిసిన తపదారి, నింటివారి దాఁటి హితవు కోరి
మఱపుదాని మీఱి మను మహాత్ముఁడురా, పటు. ౧౮౧

అంటరానిదాని నంటి తోడగువాని, దంటపోని లోనికంటఁ బూని
యొంటిగానిఁ గూడి యుండు ధీరుఁడురా, పటు. ౧౮౨

దేహమమతలార్చి దేహాహంతయుఁదీర్చి, సోహమాత్మఁగూర్చి చూడనేర్చి
యూహలేనిపదవి నుండుముక్తుండురా, పటు. ౧౮౩

బ్రహ్మకును బఠించి బ్రహ్మకర్మము నెఱింగి, బ్రహ్మ మాచరించి బ్రహ్మ మెఱిఁగి
బ్రహ్మమైనవాఁడు బ్రాహ్మణోత్తముఁడురా, పటు. ౧౮౪

నీరిలోననుండి నీరంబునంటని, తామరాకుపగిదిఁ దత్త్వవిదుఁడు
సంచరించుకొనుచు సంగి గాకుండురా, పటు. ౧౮౫

అప్పు లిచ్చువాని కప్పులిచ్చినకొప్పు, నుప్పరంబు కరణి నున్నవానిఁ
గన్నవాఁడు నిర్వికారుఁడై యుండురా, పటు. ౧౮౬

ప్రత్యగాత్మరూపభావనాపరున కే, కృదకయుండు జీవభావమెంచు
వేషధారి నెఱుఁగ వేషంబు నిలుచునా, పటు. ౧౮౭

అఖిలమాత్మఁ డాత్మఁ దఖిలం బనియెఱుంగు, ఘనున కితర మేమి గానఁబడదు
దారుపని యెఱుంగఁ జోరుండు దోఁచునా, పటు. ౧౮౮

తాళగానగతులు దప్పక తలదొంతి, బూనఁజాచునటుని బోలి బుధుఁడు
ఎల్లపనులు గొనుచు నెఱుకతోనుండురా, పటు. ౧౮౯

పరసతీరతుండు బహులార్థియై దాని, పొందు గోరినట్లు బుధజనుండు
సకలవిధులుగొనుచు సాక్షినే చూచురా, పటు. ౧౯౦

స్వకృతచిత్రపుర మనస్సుం బని కాంచి, మాయికుండు మెలఁగుమాడ్కి దద్జ్ఞఁ
డాత్మకృత్య మనృత మని చూచి నడచురా, పటు. ౧౯౧

మంటనుండి మంటివంటనికుమ్మర, పురువుభంగిఁ దత్త్వపూర్ణుఁ డఖిల
గుణసమేతుఁడయ్యు గుణరహితుండురా, పటు. ౧౯౨

బ్రహ్మభావనుఁడు ప్రపంచంబు గొనుచుఁద, ప్పించుకొనితొలంగుఁ బెరుఁగుదరువ
నడలివచ్చువెన్న చల్లలోఁ గలియునా, పటు. ౧౯౩

నిఖిలమనుభవించి నిష్కలష్యుండైన, యనలునట్లు తద్జ్ఞఁ డఖిలవిషయ
కాముఁడయ్యు విగతకాముఁడై యుండురా, పటు. ౧౯౪

మోదఖేదవిషయమోహంబువర్జించి, శత్రుమిత్రులందు సమతగలిగి
సర్వపూర్ణుఁడైన జనుఁడు విజ్ఞానిరా, పటు. ౧౯౫

మేలు గలిగెనేని జాలఁగా మురియక, కీడు గలిగెనేని గినుకపడక
సమత నుండువాఁడె సత్పురుషుండురా, పటు. ౧౯౬

సఖులు సంస్తుతింప సంతోషమందక, పరులు నిందచేయ బాధపడక
ఆత్మరతుఁడైన మహానుభావుండురా, పటు. ౧౯౭

గురుకటాక్షదృష్టి సోఁకి దీక్షయు సోఁకి, దీక్ష నేని మనసు దీక్ష మనసు
దీక్ష నేని తనువు దీక్షఁ దా మాఱురా, పటు. ౧౯౮

నిఖిలవిషయములను నిఖిలేంద్రియములచే, నెఱుఁగు నెఱుక నెపుడు నేన యనెడి
చిన్మయాత్మరతుఁడు జీవన్ముక్తుండు, పటు ౧౯౯

తెలియ మొదటితనువు విడిచినబోధజీ, వన్ముక్తి నడిమివపువు విడువఁ
గడశరీర ముడుగ గతదేహముక్తిరా, పటు. ౨౦౦

నిప్పు నీఁగలంటె నింగిని జెదలంటె, ననుట యెట్లు నాత్మవిదుని
సుకృతదుష్కృతములు సుడియకయుండురా, పటు. ౨౦౧

జ్ఞానవహ్నిఁ గాలుసంచితంబెల్ల నకర్త యగుట భావికర్మముడుగు
బ్రహ్మమైనయపుడె ప్రారబ్ధ ముడుగురా, పటు. ౨౦౨

ఆత్మదృష్టిలేని యారబ్ధ మన్యదృ, ష్టినిగలుఁగ నేమి సేయఁగలదు
అన్యదృష్టిఁ దోఁచు నహి త్రాడు బ్రుంగునా, పటు. ౨౦౩

గురునిపదముఁబట్టి గురుకటాక్షముపట్టి, గురుపదమ్ముపట్టి గుఱుతుపట్టి
గురునితోఁ గలియు గురుఁడె కేవలుఁడురా, పటుగుణాభిరామ పరశురామ.

ఈద్విపద్యశతము నెవ్వఁడేనియు విను, వ్రాయుఁ జదువుఁ జెప్పు వాఁడు తాన
బ్రహ్మమగుచుఁ బరమపదమునం దుండురా, పటుగుణాభిరామ పరశురామ.

భూమినొదవి పరశురామపంతులరామ, మూర్తి బ్రహ్మతత్త్వమూర్తులకును
దెలియ రెండుశతకములఁ దేటపఱిచెరా, పటుగుణాభిరామ పరశురామ.

కన్నశతకము.

కందపద్యములు.

అబ్బురపు బాలపదముల, జొబ్బిలెడి రసముఁ గ్రోల జోకవహింపన్
నిబ్బరపుఁగవిత లబ్బుట, యబ్బురమా యెఱుకగన్న *యెఱుగుడికన్నా. ౧
ఎబ్బెట్టుమతము రోయుచు, నిబ్బరముగ బాలపాదనీరజరసముల్
ఉబ్బుచుఁ గ్రోలినయంతట, నబ్బంగిని కవితలన్న యెఱుగుడికన్నా. ౨
అంజనపుత్రుని కృపచే, రంజిల్లుచు శారదాంబ రసికత నొసఁగన్
మంజుళవాక్యము లిచ్చెను, రంజితబాలాప్రసన్న రవికులకన్నా. 3
ముందర విజయుని కృపగని, యందుపయిన్ యోగివరుని యనువునఁ (గను)విం
పొందఁగ బుచ్చనగురుదయ, నిందిర నీకబ్బెరన్న యెఱుగుడికన్నా. ౪
పిల్లలమఱి బుచ్చనగురు, చల్లనివాగమృతఘటన సమరస మొసఁగం
గల్లప్రపంచము రోసియు, నెల్లప్పుడు నెఱుకగన్న యెఱుగుడికన్నా. ౫
బుచ్చనగురుపదవనజము, లచ్చుగ నాహృదయమందు నమరినయపుడే
హెచ్చుగు నానందం బిఁక, నెచ్చటరా యెఱుకగన్న యెఱుగుడికన్నా. ౬
పిల్లలమఱి బుచ్చనగురుఁ, డుల్లము చల్లఁగను జేసియుంచిన యపుడే
తల్లియుఁ దండ్రియు వారలె, యెల్లప్పుడు నెఱుకగన్న యెఱుగుడికన్నా. ౭
బుచ్చనగురుఁడే బ్రహ్మము, నిచ్చలముగ వారిపాదనీరజములకున్
సచ్చరితులు పూజించుట, హెచ్చుటరా యెఱుకగన్న యెఱుగుడికన్నా ౮
బుచ్చనగురుపదవనజము, లిచ్చమెయిం బూజసేయ నిహముం బరముల్
ముచ్చటగనుటది నీకిఁక, హెచ్చుటరా యెఱుకగన్న యెఱుగుడికన్నా. ౯
సుబ్బయగురుకృపవల్లను, నబ్బెను బాలాంబకరుణ యానందముతో
గొబ్బునఁ గైకొని మనుమీ, యబ్బంగిని నెఱుక గన్న యెఱుగుడికన్నా. ౧౦
ఇన్నిదినంబులు గురుపద, మెన్నుచు నీమనసులోన నెలఁగినయంతన్
జిన్మయసహజానందము, నెన్నఁగ మదిఁ గంటివన్న యెఱుగుడికన్నా. ౧౧
ఉంటివి విశ్వము నేవని, కొంటివి గురుపాదవనజకోమలరసముం
గంటివి చిద్రూపంబును, నింట స్మృతి యెఱుకగన్న యెఱుగుడికన్నా. ౧౨

---

* ఎఱుగుడియనునది, యఱుగుడియని సంజ్ఞావాచకముగాన వాడుచున్నాఁడు.

మనసున వృత్తులు నిలిపిన, ననయుంగాఁ దత్త్వగతిని నెఱుఁగఁగవచ్చుం
దను వలయించుట యేటికి, వినవన్నా యెఱుకగన్న విధమునఁ గన్నా. ౧౩

నేత్రము నాసాపుటములు, శ్రోత్రము నొకచోటఁగూడి సుస్థిరమైనం
బాత్ర మగు నాద మబ్బును, క్షేత్రంబున నెఱుకగన్న శివమగు కన్నా. ౧౪

కన్నులు మూసుక తగనే, తిన్నగఁ దల వంచి మీఁదఁ దిరముగఁ జూడన్
వెన్నెలపోలుపు కనంబడు, నెన్న న్మది నెఱుఁకగన్న యెఱుగుడి కన్నా. ౧౫

నాసికము మొదలఁ జిత్తము, భాసిల్లఁగ నుంచి చాల భావము గురువై
నాసక్తితోడ నిలుపుట, యాసుఖమే నీవటన్న యెఱుగుడి కన్నా. ౧౬

నాసికము తుదను మొదలను, భాసిల్లుచు నందు మీఁదఁ బైపైఁ జూడన్
ఆసచెడి బయలు కనఁబడు, నాసాబగే బ్రహ్మమన్న యెఱుగుడి కన్నా. ౧౭

నాసికము రెండుదిక్కుల, మోసము లేకుండఁబట్టి మూసినయంతన్
గాసిని సుషుమ్న గనఁబడు, నాసరణిని నెఱుకగన్న యెఱుగుడి కన్నా. ౧౮

కనుగ్రుడ్డు మధ్యబిందువు, మనుపడ నాచుట్టునున్న ప్రభయే పురుషుం
డనువుగ నీమది నుంచుక, యెనయుర మది యెఱుకగన్న యెఱుగుడి కన్నా.

మనసే శక్తియు నిజముగఁ, గనుఁగొని యాశక్తియందుఁ గాలాంతకున్
ఎనయించి ముక్తిగనఁదగు, వినవన్నా యెఱుకగన్న విధమునఁ గన్నా. ౨౦

తనయందు ముక్తియుండఁగ, వినయంబుగ గంగకేగు విధ మేమిటికో
కనవలె విశ్వము మనమని, యెనయఁగ మదినెఱుకగన్న యెఱుగుడి కన్నా.

ఎన్నివిధంబుల నైనను, దన్నే తా నెఱుఁగవలయుఁ దలక్రిందైనన్
మిన్నైన మోక్ష మబ్బును, యెన్నఁగ మదియెఱుక గన్న యెఱుగుడి కన్నా.

కన్నుల విడుచుట ముక్తియె, యెన్నఁగ మదిలోన నాన యేర్పడకుండం
దిన్నగ విడుచుట ఫల మది, యెన్నఁగ మది నెఱుకగన్న యెఱుగుడి కన్నా.

ముక్తిని గనఁబడనిచ్చునె, యుత్తుగ నీయందు నహము నానుకయుండన్
ఎత్తుగ దానిని విడువుము, యిత్తటి నీ వెఱుకగన్న యెఱుగుడి కన్నా. ౨౪

తత్తఱపాటులచే మని, మత్తిల్లుచు నుండఁగా సుమార్గము గనునా
చిత్తము నిలిచినఁ గనఁబడు, నెత్తుగ మదినెఱుకగన్న యినకులకన్నా. ౨౫

ఎత్తటి విశ్వము నా దని, పొత్తుగఁ గూడుండినపుడు పోనఁగదు చిత్తం
బొత్తుగ విడువుము యంతయు, నిత్తటి మదినెఱుకగన్న యినకులకన్నా.

చిత్తము నే నని యుండకు, తత్తఱపడుదానిఁ గూడి తలఁపుడుగకుమీ
యుత్తమ శాంభవి గనుటది, యెత్తన్నా యెఱుకగన్న యెఱుగుడికన్నా. ౨౬
మత్తేభవృత్తి నుండెడి, చిత్తము గురువంకుసానఁ జిక్కినయపుడే
శత్రువు గనఁబడు నంటట, నెత్తటి మది నెఱుకగన్న యెఱుగుడికన్నా. ౨౭
తత్తఱపడుటది వలదికఁ, గుత్తుకమార్గంబు గాను గోమలిపదముల్
అత్తుకొన బ్రహ్మతత్త్వం, బెత్తుగ మది యెఱుకగన్న యెఱుగుడికన్నా. ౨౮
భ్రూమధ్యంబునఁ బ్రభ గని, యామీఁదను నెల్లచోట్ల నది భావింపగ
స్వామి గురుఁ డాత్మ తా నగు, నీమదిచే నెఱుకగన్న యెఱుగుడికన్నా. 3౦
నాసికము తుదను జూడఁగ, భాసిల్లును బ్రభయుఁ జాల ఫాలాగ్రమునన్
ఆసుఖమునొంది విశ్వము, నీసున దిగనాడవన్న యెఱుగుడికన్నా. 3౧
నాదముపై బిందువు లగ, నాదరమున వాని మీఁద నాపోజ్యోతిన్
భేదము లేకను గనుటది, యాదిర కృప కెఱుక గన్న యెఱుగుడికన్నా 3౨
ఓడ్డియాణపుబంధం, బుడ్డాడక నిలిచెనని నుపరతి గనురా
దొడ్డగు మోక్షం బంటట, నడ్డమగు న్నెఱుకగన్న యెఱుగుడికన్నా 33
జాలంధరబంధమ్మునె, జాలఁగ బంధించి తేని సహజంబుగనా
మూలన యుండెడి యమృతముఁ, గ్రోలుదువుర యెఱుకగన్న గురునలకన్నా
బిందువు నేత్రము మధ్యను, బొందుగఁ గూడుండునట్టి పోఁడిమిగనియా
పొందునఁ జిత్తము నిల్పిన, నిందిర నీకబ్బురన్న యెఱుగుడికన్నా. 3౪
నాదము వే అని చూడకు, మాదరమున నగ్నియందు నమరిన శిఖయే
కాదని నీవెంచిన నది, యేదిర మతియెఱుకగన్న యెఱుగుడికన్నా. 3౫
నేత్రంబు కళయె పురుషుఁడు, సూత్రంబుగఁ జూచినంత సుస్థిరమతి యా
పాత్రము నీకబ్బినమది, చిత్రంబుగ నెఱుకగన్న శివ మగుకన్నా. 3౬
చిత్తము నిలిచెడి దరుదని, పొత్తుగ నిహమందుఁ గూడి పొనఁగక నీవున్
ఉత్తమపురుషులఁ గలియుట, యెత్తుర మది యెఱుకగన్న యెఱుగుడికన్నా.
కాయము నిజ మని యెంచకు, మాయను విహరించి చాల మనలకు నీవుం
గోయుమ యుఁడివడ్వర్గము, నీయనువున నెఱుకకన్న యెఱుగుడికన్నా. 3౮
ఉంచుము చిత్తము గురుపై, నెంచుము ఓత్సౌఖ్యమందు నేర్పుసఁ దలఁపు
న్నించుము బ్రహ్మానందము, నెంచిన మది యెఱుకగన్న యెఱుగుడికన్నా.

(46) హనుమద్దండకము—గ్రం. సం. 176.

వేదపురీనివాసుఁడైన శ్రీయాంజనేయునిపై రచియింపఁబడిన దండకము. కవిపేరు లేదు. దక్షిణదేశప్రతి. తుదనుగూడఁ గవిపేరు లేదు. చాల శిథిలమైనది. కొన్నియాకులు విఱిగిపోయినవి. ఆంజనేయుండు సీతాన్వేషణమునకై బైలుదేఱినది మొదలు యుద్ధకాండము చివరవఱకుఁ గలరామాయణకథయంతయు నీదండకములో వర్ణింపఁబడినది. అక్కడక్కడఁ గొన్నివాక్యములు:—

"శ్రీజానకీనాథ పాదాంబుజధ్యానహృత్సన్నిధానా! నిధానా! సదానంద! సుజ్ఞానపారీణ! వేదాగమజ్ఞానవైమాని కానేకగంధర్వగానా! మహన్నందనా! వందనానేకభక్తాభిమానా! సుధాబృందవాక్చాతురీభాసమానా! మనోల్లాసకైలాసవాసప్రియా! యుక్తసద్వీర్య సద్రంజనీయాంజనీగర్భసంజాత సంజీవరాయా! మహారాయ......శ్రీవేదపుర్యాశ్రమావాస! హృన్నంతరాయా!......నిన్ను స్మరింపంగ నేనెంతవాఁడ న్సమర్థుండనా, నైననా నేర్చినంతం బ్రపంచంబున న్విన్నవింతు న్వినోదంబుగా నీవు త్రేతాయుగంబందు శ్రీరామకార్యార్థమై పార్థివుల్మెచ్చఁగా సంగరంబందు నెంతో ప్రమోదంబునం జెంది బల్వానరానీకము ల్గొల్వఁగా సీత నీక్షింపఁగా వచ్చి............ఎల్లచోటన్విచారించి యెచ్చోటనుం గానక............" వ్రాఁత తప్పులు మెండు. మందబుద్ధేమిరా! సన్గూడ దయోధ్యాపురం బేలరా! ఇట్టి ప్రయోగములున్నను పదములకూర్పు నియమములు బాగుగానున్నవి. "రాక్షసనామసంవత్సరము, అధికాషాఢ బహుళ చతుర్దశీ శుక్రవారమునాడు వ్రాసిన దీపుస్తకము." అనియున్నదిగాని వ్రాసినవారి పేరుగూడ లేదు. ౧౩ పత్రములుగలవు.

భారతారణ్యములోని "శ్రీకంఠలోకేశ" యనుదండకముగూడఁ గొంత కలదు. మఱియు,

సీ. శృంగారరాయని చెలువుమీఱినకొండ ఫణిరాజుపేరింటి పసిఁడికొండ
పుష్పజాతులకెల్లఁ బూజింపఁగలకొండ కల్పవృక్షములెల్లఁ గల్గుకొండ
చిలుకలు కోయిల ల్చెలఁగి యాడెడుకొండ మృగరాజకోట్లెల్ల మెలఁగుకొండ
ఘోరదురితము వాపు కోనేరుగలకొండ తలఁచిన మోక్షంబు దగులుకొండ
అమరవరులకు వైకుంఠ మైనకొండ, అట్టివారికి ప్రత్యక్షమైనకొండ
యర్థిఁజూచిన బ్రహ్మాండమైనకొండ, యేడుగనుఁగొంటి శ్రీవేంకటేశుకొండ.

అనుపద్యమును నామగిరీశునిమీఁది పాటలు కన్యకామ్మవారి హెచ్చరికలు మొదలైనవి.

"సీ. హ్రీంకారి హుంకారిహిమశైలకన్యకా అమృతస్వరూపిణి బహుపరాకు
మలయధ్వజునిపుత్రి మధురాపురేశ్వరీ వరదేశిరక్షకి బహుపరాకు
సౌందరేశ్వరురాణి శాంభవీ జగదంబ భవవిమోచన దుర్గి బహుపరాకు
... ...
అఖిలలోకైకవందితా యాదిశక్తి, పరమకల్యాణి మాయమ్మ బహుపరాకు
పావనంబైనమీపాదపద్మములకు, దేవి మీ నాక్షికృపఁజూడు బహుపరాకు."

ఇట్లు కొన్ని తత్వాలతో నున్నవి. సవతులకొట్లాట యని కృష్ణునిగూర్చి యఆపత, తెలుఁగుది, వాదించుట గలదు.

"ఎన్నఁడీపడుహాచ్చిమన్మథశ్శాలియాడీఅతిరప్రసంగమాయి,ఆట్టాదడీసాన్నేఁ
అఅపదాన నాడేవునిచెయిబట్టితే,యాలకూశేపునాతోనువగలాఁడిపోపోవే.
వహామెన్న కాండామెడీ పడుహాచ్చి వంజనె కయ్యవేండాం,
మింజాదె మెన్నడయ రంగసామిమెక్కాకి కెంకుఁ కలవికయ్యవో.

కూడినగర్వమున, అఆపదాన, కాట్లావచ్చితివేమె, ఆడరానిమాట లాడేవు నాతోనుఅవునె చెంపవేతునే! చెంపె యంగిర దెన్నడీ పడుహాచ్చి అతు మాత్రం శొల్లువాయిూ కడుకడుతు మెత్తగె మింజి వారాదే కన్నత్తులె యడిప్పేఁ."

ఇట్లే రెండుభామలలో సత్తకుఁగోడలికి సంభావణ కొంతకలదు.

(47) రంగపురిపారిజాతము. గ్రం. సం. 184.

యక్షగానము.- 106 పత్రముల పుస్తకము. పుస్తకమువ్రాఁత చాలఁ దప్పులుగా
నున్నది.

క. శ్రీరంగపురనివాసుని, సారకృపం బారిజాతసంగ్రహణంబుం
గోరి రచియించినాఁడను, ధారుణిఁ గవిశ్రీనివాసదాసుఁడఁ బ్రేరిఁ.

ద్వి. అగణితసౌందర్య లైనట్టిబుధులు,
శేషాంబ శేషార్యశిష్యులరకును, భాషావళీకృతుఁ బాలుఁడ నగుచు......

అనువాక్యములంబట్టి కవికులగోత్రములు తేలుచున్నవి.
సత్యభామకథ, కృష్ణునికథ, దేవకికథ యిట్లు భాగములుఁ గలవు.

సీ. అమితలితమాలవృక్షములార కానరే ఘననీలదేహు నొక్కరుని నిందు
లలితజ్యోతిర్లతావళులార కానరే శ్రీమించు పీతకౌశేయవాసు
విమలమా కమలాకరములార కానరే కళలఁ జెన్నొందు మొగంబువాని
అత్తగంధఫలీలతాంతములార కానరే నవమౌక్తికాగ్రనాసంబువాని

అటుచు నానత్యభామ మదాంధమైన, మోహామొదలో నమతిమతి యుమ్మరింప
రంగపురవాసుఁ గానకయుంగ భవుని, ధాటిగూడుచు వెదకెనాలి యువనముల.

(48) సుందరకాండము—గ్రం. సం. 181.

యక్షగానము—కట్టాభిరామకవికృతము. ఈకవికవిత్వము తక్కినయక్షగాన
కవులకవిత్వముకంటె నిర్దుష్టముగా నున్నది.

ద్వి. ఇది భక్తరక్షణహితమతిపేర. విదితపూర్ణానందవిధపునిపేర
సదవారతప్రభాసాంద్రునిపేర, సదయుఁ డౌ శ్రీరామచంద్రునిపేర
రచియించె నవసుధారసధారలీల, సుచరిత మధురిమస్ఫురణసొంపునకు
సూర్యనారాయణసోమయాజికవి, వర్యనందనుఁ డైనకట్టాభిరామ
సుకృతి సుందరకాండసుకృతి నాంధ్రమున, సకలసమ్మతినిగ సుప్రబంధముగ.

శా. శ్రీసీతాలలితాంగి యంకమున రంజిల్లంగ సంగాంగలీ
లాసంగంబునఁ జెంగలింపుచును గల్పద్రుస్ఫురచ్ఛాయ సు
చ్ఛాయత్రోప్పన్నతరత్నపీఠమున మోదంబొప్పఁగా నున్నయా
కౌసల్యాసుతుఁ డిచ్చు మాకు నెపుడుం గళ్యాణసాకల్యముల్.

అని యిష్టదేవతావందనంబు గావించి శ్రీరామదాసాగ్రేసరుం డైన యాంజనేయుని గవి యేతుని వినుతింపుచున్నాఁడు—ఇది ప్రారంభము.

ద్వి. కోటవాకిటిమీఁది కొత్తళంబునకు, గాటంబుగను జిప్పుక్కన వేగ దుమికి
వదలించి కట్ల నావలఁ బడఁద్రోచి, మందమునఁ దనవాలమున నద్భుతముగ
జ్వలియింపుచున్న యాజ్వాలను జూచి, వెలయ సీయగ్నికిఁ బ్రీతిగాలంక
వెలిఁగింతు నని యతివేగంబు మీఱ, నలప్రాసాదంబులంట నగ్ని రగిల్చి
యింద్రజిత్తునిగృహంబిసిముంగఁదన్ని, సాంద్రంబు గాఁ గ్నినముకొల్పియుచట.

ఇది కథాభాగములోని యంశము. పిలవంగనామసంవత్సరం ఫంగుని నెల ౫ ౧ శెవుడాపుపట్టి యేర్లగడ్డ వేంకటకుప్పావధానుల కుమారుఁడు రామసుబ్బయ్యశాస్త్రి వ్రాసినది.

(49) బచ్చుపురిమల్లికార్జునశతకము—గ్రం. సం. 206.

వ్యవ్రకాళశతకమును.

ఈపుస్తకములో దాశరథిశతకము, నరసింహశతకము గూడఁ గలవు. కొన్ని యతివము వేదాంతపద్యములు గలవు ధన్యోహం కృష్ణాకృష్ణధన్యోహం, బ్రహ్మాభిక్షన్యోహం. అను సంన్యాసకీర్తనలు గలవు. బచ్చుపురీశ్వర మల్లికార్జున

శతకములో అంబికకు మల్లికార్జునునకును సంభాషణముగా నగుచున్నది. "బచ్చుపురీశ్వర మల్లికార్జునా" అని యంబిక ప్రార్థింపఁగా "బచ్చుపురీశుఁడ నంబికాసఖి!" యని మల్లికార్జునుని ప్రత్యుత్తరమును గలవు. శృంగారభూయిష్ఠముగానున్నవి.

ఉ. శ్రీరజతాద్రిచాప మునిసేవిత మీకు నమస్కరించి నే
నేరిచినట్లు వృత్తములు నెమ్మది రంజిల నూఱుపద్యముల్
కోరికలూరఁ జెప్పెదను గొబ్బునఁ గైకొని వేడ్కఁ బ్రోవఁగా
పాదము మీఁద మ్రొక్కెదను బచ్చుపురీశ్వర మల్లికార్జునా' ఇది కవిప్రార్థన.

చ. చల మిఁక మానరా సరససద్గుణ నిన్నిఁక సమ్మతింతురా
నిలుపరప్రాణ మీమొదల నేరము లెన్నకు మేలుదావరా
పిలిచినఁ బల్కవేమి యిఁకఁ బ్రేమతో చూడర కోర్కి దీర్పరా
పలుమఱు నీకు మ్రొక్కెదను బచ్చుపురీశ్వర మల్లికార్జునా.

చ. సరసుఁడ నాదు నెచ్చెలియ సారసలోచన ముద్దుగుమ్మకో
విరసము లాడకే యిఁకను వేడుకచేయవె జోడుగూడవే
నిరతము నీదులోకముగ నిండుగ నున్నది ప్రేమ నామదిం
బరమహితుండ నెవ్వరికి బచ్చుపురీశుఁడ నంబికాసఖీ.

తొంబదియేడుపద్యములు మాత్రముగలవు కవిపేరు తెలియదు.

స్వప్రకాశశతకము- గీతపద్యములు- "సకలతత్త్వకాశ స్వప్రకాశ" అని మకుటము- మచ్చుచూడుఁడు.

పద్మనేత్రశంభుబ్రహ్మాత్మరూపుల, నొప్పులవడియాస్యదోష్ణకముల ?
ఎలిమిదంబుతోడ నతిరాత్రయాజుల, ననవరతము హృదయమందుఁ దలఁతు.
పెండ్లికోరువారు పెండ్లాలుగలవారు, యతులు మునులుఁ శూద్రులంగనలును
జ్ఞానమార్గమునకు శ్రవణాధికారులు, సకలతత్త్వకాశ స్వప్రకాశ. ౨
భాగ్యవంతుఁడైనవాఁడు మోహముగోరి, యుండెనేని వాఁడు నుత్తముండు
జ్ఞానసాధకుఁ డని శాస్త్రజ్ఞులందురు, సకలతత్త్వకాశ స్వప్రకాశ. 3

వేదాంతమార్గమును బోధించును. ఎనుబదిరెండుపద్యములు మాత్రమే కలవు. కవిపేరు కానరాదు.

(౫0) నానార్థసంగ్రహపద్యకావ్యము. గ్రం. సం. 201.

ఇందుఁ బెక్కుపద్యములు నానావిధములవి గలవు. ముప్పాతికపాలు శృంగారరసము.

భూరిగుణహారి శ్రీబృందపురవిహారి, దితిజకులవైరి కేశవదేవశౌరి- ముద్దుశ్రీహరి నేలుకోమఁద్దుగుమ్మ- బుధజనావన్న వరకూరిపురముచెన్న- రాజగోపాలుఁ దేవమ్మ రాజవదన- వనితసీవేగి శ్రీవాయులూరిశౌరిఁ, దోడితేవమ్మ పోవమ్మ తోయజాక్షీ- బళిర వినవయ్య యీబాలప్రౌఢతనము- భరతమైనట్టి మాటలవత్య మెఱిఁగి, తగవుదీర్చినవాఁడె పో ధర్మరాజు- రార యేలురా కోదండరామచంద్ర- విపులకరుణాంతరంగ శ్రీవిజయరంగ, చొక్కనాథధరాపాల సుగుణలోల. ఇట్టిమకుటములతోఁ గొన్ని పద్యములున్నవి.

ఇందు మొదట బాలసుబ్రహ్మణ్యశతకములోని పది నాల్గుపద్యము లున్నవి. ఆపత్రము శిథిలమైనది. కావున వానిని మాత్రమిందుఁ బూర్తిగఁ జూపుటయైనది.

సీ. శ్రీకంఠవరపుత్ర శృంగారతరగాత్ర సన్మునిస్తుతిపాత్ర జలజనేత్ర
వల్లీమనోహార వాహీకృతమయూర యఖిలలోకాధార యరివిదార
దేవసేనాలోల దివిజసన్నుతశీల కుధరజాబాల సద్గుణవిశాల
భానుకోటిప్రతాప బ్రహ్మణ్యవరరూప యసురసేనాటోప యహికలాప
నీదుపేరిట శతకంబు నేర్చినటులు, విన్నవించెద వినవయ్య వేడ్కమీఱ
శూరసంహార కిరిగిరి సుఖవిహార, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ. ౧

సంతసంబున నిన్ను సంస్మరించుచు భూమి సంచరించెడువాఁడె సజ్జనుండు
నీపదాంభోజముల్ నిర్లజ్జుఁడై సదా భజనచేసెడువాఁడె భాగవతుఁడు
నిర్మలచిత్తుఁడై నిన్ను సేవించుచు ధరనుండువాఁడె పో ధన్యుఁడరయ
సకలచరాచర సంవాసుఁడౌ నిన్నుఁ బూజచేసెడివాఁడె పుణ్యతముఁడు
నీదు లలితంపు నీనామగానరసము, విని సుఖించెడువాఁడె వివేకధనుఁడు. శూ-

మంచుకోర్వనివాఁడు మార్తాండుఁ గనిగట్లు   త్రిగాంచినట్లు
తృష్ణాబాధితుఁడు దివ్యసుధగన్న యట్టులు కడుదరిద్రుఁడు నిధివడసినట్లు
జడమత్యగతునకు సుముఖ మబ్బినయట్లు ధరఁ దపస్వికి సిద్ధిదొరకినట్లు
తిమిరంబులో మంచి దివ్వెఁ జూచినయట్లు శిశువు తల్లిని జూచి చెలఁగినట్లు
నిన్ను గనుఁగొంటిశుభములు నిండగంటి, భవనవారిద్ర్యభూతంబు పాఱఁగంటి.

పట్టింట(లోనున్న) సవ్యనిక్షేపంబు గానక యాచించువానికరణి
యమృత మపేక్షించి యామదకాంక్షియై వనమూలికల కేఁగువానిపోల్కిఁ
గల్పకంబును బాసి కాంతారములలోనఁ దుమ్మచెట్లను బోయి నమ్మురీతి
భాగీరథినివీడి పల్వలోదకమాల వెతకుగ్రుంకెడు వట్టి వెఱ్ఱిమాక్షి

నిన్ను సేమించియారాధకుఁడై యన్యసుకులఁ, గొలువఁబోపుటవ్యర్థంబుకువలయమున
దానధర్మములేని ధనరాసు లవియేల భోగింపఁగాలేని పొలఁతి యేల
అప్తులు గాకున్న యన్నదమ్ములు సేల దయతోఁడఁబ్రోవని దైవ మేల
శరణన్నఁ గావని నరపతి బ్రతుకేల సత్యంబు దూలిన సఖ్యమేల
వేదహీనుండైన విప్రుజన్మ మేల తనయులఁ బ్రోవని తల్లియేల
బుధులు పరికించిరిన్నియు వృథయటంచు, నిన్నుఁగొల్చినవారెల్ల ధన్యులండ్రు.

కవి యెవ్వరో తెలియదు. కొన్ని సంస్కృతశ్లోకములుగలవు. ప్రాఁతతప్పులు కొందుగానున్నవి.

శ్లో. లంకానాథకుహేళికావరిభవః ప్రద్యోతనో జానకీ
వక్షోజద్వయహేళికేళిరసిక స్తావాం రమాకాంతర్పితా (?)
సర్వైశ్వర్య సర్వదారవిందయుగళీ భాజాం నిలింపద్రుమః
శ్రీరామ శ్శివతాతి రస్తు భగవా నాహ్నాయ చూడాస్పదః.

(51) దండకములు- చిల్లరపద్యములు- గ్రం. స. 208

(1) నామగిరి దండకము- నామగిరినరసింహస్వామి దేవియైనమహాలక్ష్మిపై దండకము- కవిపేరు తెలియదు. మచ్చునకు-

శ్లో. తారాధీశసహోదరీ భవమహాదారిద్ర్యసంహారిణీ
కారుణ్యాంబుధి సర్వలోకజననీ కల్యాణి కాంతామణీ
చారుశ్రీకరశోభనాంగి వరపంచాస్య క్షితీశ-
క్షీరాంభోధికుమారి నామగిరిలక్ష్మీ భక్తసంరక్షిణీ.

దండకము—శ్రీమన్మహానిత్యకల్యాణి నీలాంబుభృద్వేణి నీరేజపాణీ బుధశ్రేణి సంరక్షిణీ సైకతశ్రోణి కంజాతసంజాత మాతా జగద్రావతవిఖ్యాత శర్వద్గుణోపేత......గర్వకుర్వాణుఁడై నిత్యసర్వాపరాధిం గృపంజూడు మామంత మావంతలుం దీర్చి నాయొక్కవిజ్ఞాపనాలాపము ల్వింపు లాలించి పాలించి చేకొంగదే.........శర్వాణియు న్వాణియుం జామర ల్పట్ట నింద్రాణి కాళాంజి పట్టన్ సువర్ణాంగనల్ ఊడిగంబుల్ ప్రమోదంబులో నల్ప...... ఓయమ్మ యమ్మారిగా వారికిప్పింపవే బాళిఁగాళీపురీ వేంకటాధీశ్వరుం డైన శ్రీమన్నృకంఠీరవస్వామి గారాపుపూఁబోఁడి శ్రీనామగిర్యంబ లక్ష్మీజగన్మాత......నమస్తేనమః.

దండకము చివలకుఁజక్కగానున్నది.

(2) ఆర్యపురీనాథదండకము—కవిపేరు దీనికినిలేదు. మచ్చుచూడుడు.

శ్రీమానినీమానసాంభోజసారంగ సారంగశంకరుణా నిత్యకల్యాణ కల్యాణగోత్రేశధీరా సుధీశ ప్రజాధార విశ్వంభరాకాంత ధారాధరాకార...... ధూళీకృతాక్రూర మారీచదోషాటదోషాటవిభ్రాతకంజాతకంజాతనేత్రా అనర్ఘంబుసుగ్రీవ సుగ్రీవమిత్రానుచారిత్ర...ప్రార్థించి నేమ్రొక్కెదన్ మెక్కున న్మక్కున న్నిక్కున బొబ్బ నావిన్నపం బొక్కటాలింపవే మంచి నీపాదపాథోరుహధ్యాన మెక్కాలం మేమానకన్- నమ్మితి నమ్మితి న్నిన్ను......నామాతయున్ ధాతయున్ భ్రాతయు న్నీవె నీవాడ...కృపం బ్రోవుమార్యాస్తుతార్యాపురీనాథుడైనట్టి దేవోత్తమా యుత్తమాంగాచలాధీశ్వరా దేవదేవా నమస్తే.

ఆర్యాపురములో నుత్తమాంగాచలము కలదు కాంబోలును, ఆయచలముపై నీస్వామి వెంచేసియుండును. కొన్ని మాటలంబట్టి పైదండకము గదియ నొక్కరే రచియించిరా యను సంశయము కలుగుచున్నది.

(3) కామాక్షీదండకము:—శ్రీమన్మహాదేవి శీతాద్రిజాతా జగన్మాత లోకైక విఖ్యాతదేహాంగనా రాజితాద్రిప్రసాదంబునంకుంచు మందారకాదంబజంబీర పున్నాగబిల్వాదిభూజంబులుం గల్గు నారామమధ్యంబున న్వజ్రవైడూర్యరత్నావళీ నిర్మితం బైనసన్మంటపంబందు మాణిక్యసింహాసనాసీనుడై యున్న ముక్కంటికి న్వామభాగంబునన్ భద్రపద్మాసనాసీనవై భక్తులం బ్రోచు.........తల్లీ నినుం జూచి సాష్టాంగదండప్రణామంబులం జేసెదన్ నన్నురక్షించు.............సర్వలోకేశ్వరుండైన యేకాంబరాధీశ్వరుంగూడి యున్నట్టి కాంచీపురీనాయకీ......నన్ను రక్షింపవే చాల నాపాలిదోషాంధకారంబునుం బాపు పోచూరి శ్రీకేశవస్వామికిం జెల్లెలైనట్టి యోకంచి కామాక్షి దేవీ నమస్తే.

ఈకవి పోచూరినివాసియేమో- పేరు తెల్పుకొనలేదు.

(4) సూర్యదండకము:—శ్రీమన్మహాకశ్యపబ్రహ్మపుత్రా పవిత్రా జగన్మిత్ర పూషార్కమిత్రా......సూర్యనారాయణా వేదపారాయణా దేవదేవానమస్తే నమః

ఈదండకము క్రొత్తదిగాదు. పలువురు నిత్యమును బఠించునదియే. దీనికిని గవి పేరు తెలియదు.

(౬) చిల్లరపద్యములు:- కాంతాలలామశతకములోనివియు, నల్పు, తెల్పు, పసుపు సీసపద్యములును గలవు.

రామచంద్రునివంటిరాజు తాఁ గల్గెనా పవననందనువంటి బంటుగలఁడు
ధరణి గృష్ణునివంటి తండ్రి దాఁ గల్గెనా కుసుమబాణునివంటి కొడుకు గలఁడు
విక్రమార్కునివంటి పేరుండు గల్గెనా భట్టివంటి యుపాయపరుఁడు గలఁడు
రమణ భోజునివంటి రసికుండు గల్గెనా కాళిదాసునివంటి కవియుఁ గలఁడు
నాఁటివారికి దక్కువే నేఁటివారు, ఎంతవారికి గలుగుదు రంతవారు
కలఁడు వేయింటికొక్కఁడు కడను లేదు, ఆశ్రితామరయూథ సింహాద్రినాథ.

సీ. ఎలనాఁగ నీదేశ మేదేశ మన్నను జెలువంపు గానొక్క చేరఁజూపెఁ
బద్మాయతాక్షి నీపట్టణం బేదన్న శిలల కటాక్షంబు పేరబలికె
నిందీవరాక్షి నీయిల్లెక్కడన్నను దలవాయి మోచినతరువుక్రింద
నీటిదానవె కోమ లెఱిఁగింపుమన్నను యేటిలో కొన్నల్లు మొదురుబుచ్చె,
నళినాయతాక్షి నీనామ మేదన్నను తరువాతఁ దిరుమని తరుణిబలికె
వెలఁది నీకు విభుఁడు గలఁడే యటన్నను, నీళ్ళనిండ్రపాసి నెలఁతచూపె
నెలఁత నీకు నిద్ర గలదెంత యన్నను, చుక్కఁజూపి సుదతి సున్నచుట్టె.

... ...

క. అంబా పూర్ణసుధాకర, బింబానన త్రిజగదతులబిన నుహానయనా
జంభారివినుత శ్రీబృహ,దంబా జగదంబ శ్యామలాంబ మదంబా.

బృహదంబపైఁ బద్యములు చాలఁగలవు.

భళిరరవితేజ శ్రీకందివరదరాజ-రమ్యగుణయూథ కావేటిరంగనాథ- చందమామ- వేలతరితీపుఁజేసేవు మొక్కెలాఁడి- ఇట్లంత్యనియమములు గల పద్యములు కొన్నిగలవు నాదబ్రహ్మానందయోగి- పదములు గలవు.

ముక్తిమిచ్ఛసి చేత్తాత విషయాన్ విషవత్త్యజ
క్షమార్జవదయాశౌచసత్యం పీయూషవద్భజ

ఇట్లు శ్లోకము లనేకములుగలవు.

ఉ. బూరుగమానియున్నతముఁ బువ్వులఁ బిందెలుఁ జూచి యాశతోఁ
గీరము లాకునెల్లు తముకింపఁగఁ గాచి ఫలాభిలాషియై
చేరి రసంబుగ్రోలఁ గొనఁ జించినదూదియు లేఁగినట్లపో
కూరిమిలేనిరాజులను గొల్చినఁ బెమ్మయసింగధీమణీ.
